

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



వాలంటీర్ల ఆలోచనల్లో మార్పు: ఎన్నికల ముంగిట జగన్‌కు సంకటం

7

## జగన్ నుదుటిరాతకు..
# గులకరాయే గుదిబండ!?

- డ్రామాను ముందే బయటపెట్టిన వైసీపీ నేత
- స్క్రిప్ట్ ప్రకారమే రక్తికట్టించిన వైనం
- చిన్న గాయానికి ఫొటో షూట్ పటాటోపం!
- కీలక 'పాత్ర' పోషించిన పోలీస్ వ్యవస్థ?
- సానుభూతి ప్రచారానికి వైసీపీ హడావుడి
- డ్రామాను కామెడీ సీన్‌లా చూస్తున రాష్ట్ర ప్రజలు



ఆకతాయి విసిరిన గులకరాయి కారణంగా -సీఎం జగన్ నుదుటిన చిన్న గాయమైంది. వైద్యులు -ఫస్ట్ ఎయిడ్ చేసి చిన్న ప్లాస్టరేశారు. ఇదీ -ఓపెనింగ్ సీన్. ఇక్కడినుంచి 'సానుభూతి' స్క్రిప్ట్ మొదలైంది. సీఎంను సర్కారీ దవాఖానాకు తరలించారు. ఆపరేషన్ థియేటర్లో అటు వైద్యుడు స్టిచెస్ వేస్తుంటే, ఇటు ఫొటోషూట్ మొదలైంది. అనుగుణంగా సానుభూతి ప్రచార పటాటోపం ఆరంభమైంది. ఇంకేముంది? సీఎం జగన్‌ను మట్టుబెట్టేందుకు కుట్ర జరిగిందన్న బిల్డప్ క్రియేట్ చేశారు. 'డ్రామా' పతాక సన్నివేశానికి ఇదే ముక్తాయింపు!

- పూర్తి కథనం 2లో..

# నా దగ్గరా మీ డ్రామాలు!?



- ఆవులిస్తే పేగులు లెక్కపెడతా జగన్
- నాకే రాజకీయాలు నేర్పుతావా..
- తప్పు నువ్వు చేసి.. నెపం నాపైనా?
- రాళ్లు చెప్పులు వేయిస్తే బెదిరిపోతానా?
- అలాంటి చీప్ మెంటాలిటీ కాదు నాది
- క్లెమోర్ మైన్స్‌కే భయపడనివాడిని..
- నీ చిల్లర వేషాలకు వెనక్కి తగ్గుతానా?
- నేరాలు చేయను.. చేసే వాణ్ని తొక్కేస్తా
- జె.గ్యాంగులను వదిలే ప్రసక్తే లేదు..
- గాజువాకలో చంద్రబాబు అల్టిమేటమ్

3



## మా 10 ప్రశ్నలకు జవాబిచ్చే ధైర్యం.. వైసీపీకుందా?

తాడేపల్లి నుండే డ్రామా స్క్రిప్ట్: పట్టాభి

- వివరాలు 8 పేజీలో..



## షర్మిల, సునీత, భాస్కర్‌రెడ్డికి ప్రాణహాని

- ఆనం

- వివరాలు 9 పేజీలో..



## పేదల ద్రోహి జలగన్న...

దోపిడీ దుడ్డు వందల కోట్లు ఎరవేస్తున్నా
విజయవాడ బస్సు యాత్ర తుస్సుమన్నది

పెంచిన్న శవరాజకీయంలో
తాను తీసిన గోతిలో తానే పడ్డాడు

పదిచ్చి.. రేట్లు పెంచి వంద కొట్టేస్తున్న వైనాన్ని
జనం తమ అనుభవంలో తెలుసుకుంటున్నారు

బాబు, పవన్ సభలు కిక్కిరుస్తున్నాయి
అడ్డదారులన్నీ క్లోజవుతుంటే కోడికత్తి-2 తెరతీశారు

గులకరాయితో హత్యాప్రయత్నమంటూ
గోబెల్స్ ప్రచారానికి ఒడిగట్టారు.

- గురజాల

## ఆర్థికభారం లేకుండా వైద్యసేవలు అందించడమే టీడీపీ లక్ష్యం

- దశలవారీగా యూనివర్సల్ హెల్త్ కేర్ విధానం అమల్లోకి తెస్తాం
- ఖాళీగా ఉన్న డాక్టర్లు, వైద్యసిబ్బంది పోస్టులను భర్తీచేస్తాం
- డాక్టర్లతో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ ముఖాముఖి

6





## జగన్‌కూ.. శ్రీలంక అధ్యక్షుడికి పట్టిన గతే

- పవన్ కళ్యాణ్

10

## జగన్‌పై రాయి దాడి కేసు సీబీఐకి అప్పగించాలి

ఎన్నికల సంఘాన్ని కోరిన ఎన్డీయే కూటమి నేతలు



7

చైతన్యరథం

## అంబేద్కర్‌కు చంద్రబాబు నివాళి



హైదరాబాద్, చైతన్యరథం: డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు ఆయనకు నివాళులు అర్పించారు. ఆదివారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. "దేశ ప్రజలందరికీ స్వేచ్ఛా, సమానత్వం, సౌభ్రాతృత్వంతోపాటు సాంఘిక, ఆర్థిక, రాజకీయ సమన్యాయం చేకూర్చేందుకు కృషి చేసిన రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ మహాశయుడు. ఆయన ఆదర్శాలను, ఆశయాలను ఆచరణలోకి తీసుకురావడమే ఆ మహనీయునికి మనం అందించే అసలైన నివాళి" అని ఎక్స్ వేదికగా చంద్రబాబు పేర్కొన్నారు.

## లోకేష్, బాలకృష్ణ నివాళులు

అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయనకు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, టీడీపీ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నివాళులు అర్పించారు. ఉండవల్లి లోని తన నివాసంలో లోకేష్, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ప్రపంచంలోనే అతి పెద్ద లౌకిక, గణతంత్ర, ప్రజాస్వామిక దేశంగా మన దేశాన్ని తీర్చిదిద్దడంలో అంబేద్కర్ కృషి ఎనలేనిదని లోకేష్ అన్నారు. అంబేద్కర్ మహాశయుని ఆశయసాధనకు అందరం కృషి చేద్దామని లోకేష్ పిలుపునిచ్చారు. శింగనమల నియోజకవర్గం గార్లదిన్నె మండలం కల్లూరు గ్రామ సమీపంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎమ్మెస్ రాజుతో కలిసి బాలకృష్ణ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.





# జగన్ నుదుటిరాతకు..
# గులకరాయే గుదిబండ!?

అమరావతి (చైతన్య రథం): ఎదుటివాడికి గోతులు తవ్వేవాడు -ఏదోకరోజు వాడు తీసిన గోతిలో వాడు పడతాడు. ఇది -గోతి'తార్కిక సూత్రం. ఎదుటివాడిపై కుట్రలు పన్నేవాడు -ఏదోకరోజు వాడి కుట్రకు వాడే బలైపోతాడు. ఇది -చరిత్ర చెప్పే సత్యం. ఈ రెండూ ఏకకాలంలో అన్వయించుకుంటే.. జగన్ నుదుటికి తగిలిన గులకరాయి కథ. చిన్న గులకరాయి -ఎన్నికల గతిని మారుస్తుందని ఎవ్వరూ ఊహించరు. అదే చిన్న గులకరాయి -జగన్ 'నుదుటి'రాతను మార్చేస్తుందనీ అనుకోరు. కాని -జరిగేదీ, జరగబోయేదీ అదే. వర్తమాన రాజకీయానికి మలుపు, భవిష్యత్ రాజకీయానికి మేల్కొలుపు -ఈ 'గులకరాయే' కావొచ్చు. మహోజ్వలంగా సాగుతోన్న మహా 'కూటమి' ప్రభంజనాన్ని ఎదుర్కోడానికి -పాలకపక్ష జగన్ 'గులకరాయి డ్రామా' ప్రయోగించి బోర్లాపడ్డట్టే కనిపిస్తోంది. వంద గొడ్డు తిన్న రాబంధు కూడా ఒక్క గాలివానకు కూలిపోయిందన్నట్టు..., ఐదేళ్లు రాష్ట్రాన్ని పీడించుకుతిన్న పాలకుడు -కూటమి తుపానుకు కుప్పకూలే పరిస్థితి వచ్చింది. కూటమిని, ముఖ్యంగా విపక్ష నేత చంద్రబాబును ఇరికించాలన్న ప్రయత్నంతో 'గులకరాయి డ్రామా'కు తెరలేపిన జగన్ -చివరకు తానే సెల్ఫ్‌గోల్ చేసుకున్నట్టే కనిపిస్తోంది. ఏ 'గులకరాయి'ని విపక్షం మీదకు ప్రయోగించాలనుకున్నాడో.. అదే ఇప్పుడు జగన్ 'నుదిటి'రాతకు గుదిబండగా మారిందనడంలో సందేహం లేదు.


Sridhar Reddy Avuthu @Sr... · 4d
Big breaking News !!
నాలుగు రోజుల్లో రాష్ట్రంలో సంచలనమైన సంఘటనలు జరిగే అవకాశం??
ఎన్నికల మూడ్ నే మార్చేసే సంఘటనలు??
27 65 166 4.1K

- డ్రామాను ముందే బయటపెట్టిన వైసీపీ నేత
- స్క్రిప్ట్ ప్రకారమే రక్తికట్టించిన వైనం
- చిన్న గాయానికి ఫొటో షూట్ పటాటోపం!
- కీలక 'పాత్ర' పోషించిన పోలీస్ వ్యవస్థ?
- సానుభూతి ప్రచారానికి వైసీపీ హడావుడి
- డ్రామాను కామెడీ సీన్‌లా చూస్తున్న రాష్ట్ర ప్రజలు

### ఏంటీ గులకరాయి కథ?

మేమంతా సిద్ధం బస్సు యాత్రలో ఉన్న సీఎం జగన్‌పై ఆగంతక దాడి జరిగింది. శనివారం రాత్రి 8.10 గంటలకు సీఎం వైఎస్ జగన్ విజయవాడ సింగ్‌నగర్ డాబా కొట్ల సెంటరుకు చేరుకున్న సమయంలో -ఆగంతకుడు గులకరాయి విసిరినట్టు నిర్ధారించారు. ప్రాథమిక చికిత్స తర్వాత సీఎం జగన్ యాత్ర కొనసాగించడం నిన్నటి పరిణామం.

'తీవ్రమైన గాయం కాదు. జగన్ నుదుటికి రెండు కుట్లు పడాయి. రెండు, మూడు రోజుల్లో కోలుకుంటా'రన్నది వైద్యుల నివేదిక. ఇక పోలీసులూ దర్యాప్తు ముమ్మరం చేశారు. వివేకానంద స్కూల్, గంగానమ్మ గుడిమధ్యలో 30 అడుగుల దూరం నుంచి దాడి జరిగినట్టు ప్రాథమికంగా నిర్ధారించారు. జగన్, వెల్లంపల్లి ఇద్దరికీ తగిలిన రాయి ఒకటేనా లేక వేర్వేరా? అన్న కోణాన్నీ పరిశీలిస్తున్నారు. ఘటనా స్థలంలో సీన్ రీ కన్‌స్ట్రక్షన్ చేసిన పోలీసలు, సీసీ ఫుటేజ్ పరిశీలిస్తున్నారు. అదే సమయంలో ఈసీకి బెజవాడ సీపీ కాంతిరాణా నివేదిక ఇచ్చారనీ తెలుస్తోంది. దర్యాప్తునకు 20మందితో 6 ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసినట్టు నివేదికలో పొందుపర్చారని సమాచారం. ఘటనపై -హత్యాయత్నం కింద ఐపీసీ సెక్షన్ 307 ప్రకారం నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తులో నిమగ్నమయ్యారు. కేసరపల్లి సీఎం క్యాంప్ సైట్‌కు వెళ్లిన ఇంటెలిజెన్స్ డీజీ ఘటనా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇదీ ఆదివారంనాటి పరిణామాలు.

### కోడికత్తికి మించిన డ్రామా?

గత ఎన్నికలకు ముందు కోడికత్తి డ్రామాతో గద్దెనెక్కిన జగన్ -ఈసారి గులకరాయిని ప్రయోగించాడంటూ విపక్షాలు, అంతకుమించి ప్రజాపక్షాలు విరుచుకుపడుతున్నాయి. జగన్ నుదుటికి తగిలిన గాయం, వైసీపీ చేస్తోన్న రచ్చను రాష్ట్ర ప్రజలు పట్టించుకున్న పాపాన పోవట్లేదు. గత 'కోడి కత్తి డ్రామా', కేసు సాగదీస్తున్న తీరు, దాని పర్యావసానాలు పూర్తిగా అర్థం చేసుకున్న రాష్ట్ర ప్రజలు.. జగన్ మరో కామెడీ పీస్‌కు తెరలేపాడనే చర్చించుకుంటున్నారు. విపక్షాలు ఇప్పటికే జగన్ డ్రామాను తిప్పికొట్టడమే కాదు, జగన్ మెడకే గులకరాయిని గుదిబండ చేశాయి. విపక్షాలు సంధిస్తున్న సవాలక్ష అనుమాన ప్రశ్నలకు సమాధానాలు లేక.. సెల్ఫ్‌గోల్ కొట్టుకున్నామన్న విషయం అర్థమై.. డ్రామాను మెలితిప్పే ప్రయత్నాల్లో వైసీపీ నిమగ్నమైంది.

### వైసీపీ కుట్రకు ఇదీ ఆధారం!

నాలుగు రోజుల క్రితం అంటే ఏప్రిల్ 10న సీఎం జగన్‌రెడ్డికి అత్యంత సన్నిహితుడు, వైసీపీ నాయకుడు, హైకోర్టు న్యాయమూర్తులనే బెదిరించిన కేసులను ఎదుర్కొంటున్న అవుతు శ్రీధర్‌రెడ్డి తన ఫేస్‌బుక్‌లో ఓ పోస్టు పెట్టాడు. "నాలుగు రోజుల్లో రాష్ట్రంలో సంచలనమైన ఘటనలు జరిగే అవకాశం?? ఎన్నికల మూడ్ మార్చేసే సంఘటనలు". ఇదీ పోస్టు సారాంశం. సరిగ్గా నాల్గవరోజున శనివారం విజయవాడలో గులకరాయి దాడి జరగడం.. డ్రామాకు ముందే స్క్రీన్‌ప్లే రాసుకున్నారన్న విషయాన్ని తేటతెల్లం చేస్తోంది. పైగా -ఎన్నికల తరుణంలో అత్యంత అలెర్ట్‌గా ఉండాల్సిన డీజీపీ, అడిషనల్ డీజీ ఇంటెలిజెన్స్ నిఘా పెట్టలేకపోవడం.. డ్రామాలో పోలీస్ పాత్రనూ శంకించాల్సి వస్తుంది. విజయవాడ సీపీ అతనిపై కేసు పెట్టి విచారించాల్సిన సంఘటన ఇది. అలాంటిదేమీ జరక్కపోవడం -కాన్‌స్పిరసీ కోణంలో పోలీస్ పాత్రను అనుమానించకుండా ఉండలేం. సీఎం యాత్ర సాగే సందర్భంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఎందుకు కలిగింది? గులకరాయి ఏ దిక్కునుంచి తగిలిందో పసిగట్టినపుడు వైసీపీ కార్యకర్తలు, పోలీసులు తక్షణం ఆ దిక్కుకు ఎందుకు వెళ్లలేదు? సీఎం జగన్‌రెడ్డికి రక్షణగా బుల్లెట్ ప్రూఫ్ షీట్స్ ఎందుకు అడ్డు పెట్టలేదు? అసలు చీకట్లో సీఎం యాత్రను పోలీసులు ఎలా అనుమతించారు? ఘటన జరిగిన కొద్ది నిమిషాల్లోనే చంద్రబాబును దూషిస్తూ ప్లకార్డులతో వైసీపీ నేతలు రోడ్లపైకి ఎలా రాగలిగారు? వీవీఐపీ వాహనం చుట్టూ ఉండే రోప్ పార్టీ ఎందుకు లేదు? రాయి తగిలాక కూడా బస్సువద్ద జనాన్ని పోలీసులు ఎందుకు క్లియర్ చేయలేదు? బస్సులోనే రెండుసార్లు చికిత్స చేసిన వైద్యులు, అంతా అయిపోయాక ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లాలని కోరడం వెనుక కారణం? ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స తర్వాత మళ్లీ కేసరపల్లి క్యాంప్‌కు జగన్ ఎందుకొచ్చినట్టు? స్వల్ప గాయమేనని ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు చెప్పిన తరువాతా, జగన్ నాటకీయ పరిణామాలకు తెరలేపడం? దాడి జరిగిన బెదురుగానీ, ఆగ్రహంకానీ జగన్‌లో కనిపించక పోవడం.. ఇత్యాది ప్రశ్నలన్నీ 'పక్కా డ్రామా' అనడానికి ఊతమిచ్చేవే.

ఇటీవల ఎర్రగొండపాలెంలో ఎన్నికల యాత్ర నిర్వహిస్తున్న విపక్ష నేత చంద్రబాబుపై వైసీపీ మూకలు రాళ్లదాడికి దిగడం తెలిసిందే. అప్పటికప్పుడు రక్షణ దళాలు తక్షణం బుల్లెట్ ప్రూఫ్ షీట్లు అడ్డుపెట్టి చంద్రబాబుకు గాయాలు కాకుండా అడ్డుకోగలిగారు.

అలా ఇక్కడ ఇప్పుడు ఎందుకు చేయలేదన్నదే మిలియన్ డాలర్ల ప్రశ్న. ఎందుకూ అంటే -ఇక్కడ పక్కాగా స్కెచ్ ప్రకారం రాయి దాడి జరగాలి, జగన్‌కు గాయం కావాలి... రక్తం కారాలి.. డ్రామా రక్తికట్టాలి.. జగన్‌పట్ల సానుభూతి పండాలి... విపక్ష నేతపై ప్రజలు ఆగ్రహించాలి.. జగన్‌కు ఎన్నికల మైలేజ్ రావాలి.. అద్భుతమైన నట కౌశలాన్ని ప్రదర్శించిన జగన్ నెగ్గాలి. ఇంతుంది -వైసీపీ స్కెచ్. ఇదీ వాస్తవానికి ఎన్నికలను గతి తిప్పే గులకరాయి కథ. పోగాలం దాపురించినపుడు -బుద్ధి వక్రీకరించి పెడమార్గం పడతాడు ఎవడైనా అని పెద్దలంటారు. ఇపుడు జగన్ అదే స్థితిలో ఉన్నాడు. గులకరాయి దెబ్బా తప్పలేదు. రేపు ఎన్నికలలో జనంకొట్టే ఓటు దెబ్బా తప్పదు. రాజకీయ 'మలుపు', భవిష్యత్‌కు 'మేల్కొలుపు' అంటే ఇదే!!





# నా దగ్గరా మీ డ్రామాలు!?

- అవులిస్తే పేగులు లెక్కపెడతా జగన్
- నాకే రాజకీయాలు నేర్పుతావా..
- తప్పు నువ్వు చేసి.. నెపం నాపైనా?
- రాళ్లు చెప్పులు వేయిస్తే బెదిరిపోతానా?
- అలాంటి చీప్ మెంటాలిటీ కాదు నాది
- క్లెమోర్ మైన్స్‌కే భయపడనివాడిని..
- నీ చిల్లర వేషాలకు వెనక్కి తగ్గుతానా?
- నేరాలు చేయను.. చేసే వాణ్ని తొక్కేస్తా
- జె.గ్యాంగులను వదిలే ప్రసక్తే లేదు..
- గాజువాక ప్రజాగళంలో చంద్రబాబు అల్టిమేటమ్

గాజువాక (చైతన్య రథం): జగన్‌రెడ్డీ, నా దగ్గరా నీ చిల్లర వేషాలు, సానుభూతి డ్రామాలు. నువ్వు అవులిస్తే పేగులు లెక్కపెట్టగల రాజకీయ అనుభవం నాది. నాకే రాజకీయాలు నేర్పుతావా? నువ్వు తప్పుచేసి నాపై నెపం మోపుతావా? నీపైకి గులకరాళ్లు విసిరే చీప్ మెంటాలిటీ కాదు నాది. అలాంటి పిచ్చి వేషాలు, తిక్క వేషాలు సహించను కనుకే, నీపైకి రాయి విసిరితే స్పందించి ఖండించాను. ప్రతిగా నాపైకి రాళ్లు వేయిస్తున్నావ్. క్లెమోర్ మైన్స్‌కే భయపడలేదు. నువ్వెంత, నీ గ్యాంగులెంత? నేను నేరాలు చేసే మనిషిని కాను. అలాగని నేరాలకు పాల్పడేవాళ్లను ఉపేక్షించను. తుంగలో తొక్కేస్తా' అంటూ చంద్రబాబు తీవ్ర స్వరంతో వైసీపీకి అల్టిమేటమ్ ఇచ్చారు. విశాఖ జిల్లా గాజువాకలో ఆదివారం టీడీపీ అధినేత చంద్రబాబు చేపట్టిన ప్రజాగళం సభలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. చంద్రబాబు ప్రసంగిస్తున్న సమయంలో ప్రజాగళం వాహనం వెనుకనుంచి ఆగంతకుడు రాయి విసిరి పరారయ్యాడు. అప్రమత్తమైన పోలీసులు రాయి విసిరిన వ్యక్తి కోసం గాలింపు చేపట్టారు. ఆ ఘటనతో చంద్రబాబు ఒక్కసారిగా ఆగ్రహోదగ్రుడయ్యారు. శనివారం విజయవాడ బస్సుయాత్రలో జగన్‌పైకి ఆకతాయి గులకరాయి విసిరిన ఉదంతాన్ని ప్రస్తావిస్తూ 'సీఎం కార్యక్రమంలో కరెంటు పోయింది. కరెంటు పోవడానికి నేను కారణమంటున్నారు. అసలు ప్రభుత్వం ఎవరిది? కరెంటు ఎవరి చేతుల్లో ఉంటుంది? సీఎంగా ఈ మాటలు మాట్లాడించడానికి సిగ్గుగా లేదూ? కరెంటు పోవడానికి ఎవరిది బాధ్యత?' అని చంద్రబాబు తీవ్ర ఆగ్రహంతో ప్రశ్నించారు. 'గతంలో ఓసారి కోడికత్తి డ్రామా ఆడాడు. గొడ్డలి వేటుతో బాబాయ్‌ను చంపి ఆ నేరాన్ని నాపై మోపడానికి ప్రయత్నం చేశాడు. వివేకా హత్య గురించి చెల్లెలు అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పడు. పైగా, వివేకాను చంపిన వాడికి ఎంపీ పదవిచ్చాడు. వైసీపీకి రాష్ట్ర ప్రజలు ఓటు వేసే పరిస్థితి లేదు. వైసీపీ పూర్తిగా రక్తపు మరకలతో తడిచిపోయి ఉందని చెల్లెలే వ్యాఖ్యానిస్తుంది. నేరాలన్నీ అతను చేసి ఇన్ని రోజులూ నాపై దాడులు చేశారు. గతంలో పవన్ కళ్యాణ్‌పైనా ఇదే తరహా దాడులు చేశారు. ఇప్పుడిక్కడి గంజాయి, బ్లేడ్ బ్యాచ్‌లు వచ్చి రాళ్లు రువ్వుతున్నారు. వాళ్లను ప్రజలు వదిలిపెట్టరు. చిల్లర వేషాలు వేస్తే ప్రజలు బట్టలు విప్పి తరిమి తరిమి కొడతారు. పోలీసులు గంజాయి, బ్లేడ్ బ్యాచ్ విషయంలో ఏం చేస్తున్నారో అర్థం కావడం లేదు. జగన్‌రెడ్డి తన జె.గ్యాంగులను అదుపు చేసుకోవాలని హెచ్చరిస్తున్నా' అని చంద్రబాబు విరుచుకుపడ్డారు. నేడు తెనాలిలో పవన్ కళ్యాణ్ మీటింగ్ పెడితే వారాహిపైకి జె.గ్యాంగ్ రాళ్లు రువ్వారని, గతంలో తాను విశాఖ వస్తే వైసీపీ గూండాలు అడ్డుకున్నారని గుర్తు చేశారు. ప్రేక్షకపాత్ర వహించిన పోలీసులు తనను విశాఖనుంచి వెనక్కి పంపేశారని గుర్తు చేశారు. అమరావతిలోనూ తనపట్ల వైసీపీ గూండాలు రాజ్యాంగేతర శక్తుల్లా ప్రవర్తిస్తే.. జె.గ్యాంగ్ చర్యలను టీడీపీ సిగ్గులేకుండా సమర్థించారన్నారు. తన ఇంటిమీదకే వైసీపీ ఎమ్మెల్యే కర్రలతో దాడిచేసిన సందర్భంలోనూ, ఆ చర్యను సమర్థించిన పోలీసులు, ఎమ్మెల్యేను వెనకేసుకొచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉన్మాది జగన్‌రెడ్డిని చూసుకుని పోలీసులు రెచ్చిపోతున్నారు, ఈ రాష్ట్రం, ఈ విశాఖ మీ తాత జాగీరా జగన్‌రెడ్డీ అని చంద్రబాబు నిలదీశారు. నిన్న సీఎంపై జరిగిన సంఘటనను నేను ఖండించాను. ప్రధానీ ఖండించారు. ఘటనపై అందరం స్పందించాలని చూశాము. కానీ, అది జరిగిన అరగంటలోనే నాకు వ్యతిరేకంగా ప్లకార్డులతో నాపై వ్యక్తిత్వ హననానికి పాల్పడ్డారని ఆగ్రహించారు. నీకేదో జరిగితే నాపై పడి ఏడ్వడమేంటి? నీకు చేతగాకపోతే సీఎం పదవినుంచి దిగిపో. గంటలో రాష్ట్రాన్ని చక్కదిద్ది చూపిస్తా. అదీ నా ట్రాక్ రికార్డు' అంటూ జగన్‌పై తీవ్ర స్వరంతో చంద్రబాబు ధ్వజమెత్తారు. ఓటమి భయంతో కూటమి కార్యక్రమాలను అడ్డుకుంటున్న చెత్త మెంటాలిటీ జగన్‌ది అంటూ ప్రధాని కార్యక్రమంలో మైకులు కట్ చేసిన అంశాన్ని ప్రస్తావించారు. ప్రధాని మాటలు ప్రజలకు చేరకుండా చేయడానికే ఆ పిచ్చిపనికి పాల్పడ్డారని ఆరోపిస్తూ, ప్రధాని సభలోనే పోలీసుల బాధ్యతా రాహిత్యాన్ని ప్రజలు కళ్లారా చూశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దీనికి సమాధానం చెప్పాలని చంద్రబాబు డిమాండ్ చేశారు.

సీఎం జగన్ కార్యక్రమంలో విద్యుత్ వైఫల్యానికి కారణమైన అధికారులపై చర్యలు ఎందుకు తీసుకోలేదు.

గులకరాయి వేసిన ఆకతాయిలపై పోలీసులు ఏం చర్యలు తీసుకోగలిగారు? దీనిపై సీఎస్, డీజీపీ, ఇంటెలిజెన్స్‌కు బాధ్యత లేదా? మీ చేతకాని తనాన్ని కప్పిపుచ్చుకుని, నాపై రాళ్లు రువ్వించి రాక్షసానందం పొందుతున్నారా? అంటూ చంద్రబాబు ప్రభుత్వ వైఖరిని ఎకిపారేశారు. ఒక ఎంపీని అక్రమంగా అరెస్టు చేయించి.. ఇష్టమొచ్చినట్లు కొట్టించి.. వీడియో తీయించి.. దాన్ని చూస్తూ రాక్షసానందం పొందిన సీఎం ఈ రాష్ట్రానికి అవసరమా? అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రిపై గులకరాయి వేయడాన్ని సమర్థించనంటూనే.. గులకరాయికే కొంపలు కూలినంత హడావుడి చేస్తారా? అని ఎద్దేవా చేశారు. 'ముఖ్యమంత్రిపై రాష్ట్ర ప్రజలకున్న కోపాన్ని నేను అర్థం చేసుకోగలను. ఆ కోపాన్ని ప్రదర్శించే విధానం రాళ్లు రువ్వడం కాదు. పోలింగ్ సమయంలో ఈవీఎంల దగ్గర చూపించండి. మీకు జరిగిన అన్యాయాన్ని అక్కడ గుర్తు చేసుకోండి.వైసీపీని ఓడించి, ఫ్యాను రెక్కల్ని ముక్కలు చేయండి. రాష్ట్రానికి పట్టిన పీడను వదిలించండి' అని చంద్రబాబు ప్రజలకు పిలుపునిచ్చారు. వైసీపీని ఓడించడానికే మూడు పార్టీలు పొత్తుగట్టలేదని, రాష్ట్రంలోని ఐదుకోట్ల మందికి రాక్షస చెరనుంచి విముక్తి కలిగించేందుకే కలిసి వస్తున్నామని చంద్రబాబు వివరించారు. ప్రజలపై, ప్రతిపక్షాలపై దాడులు జరుగుతుంటే నిర్లక్ష్యంగా వ్యవహరించే పోలీస్ వ్యవస్థను, నియంత పాలనా విధానాన్ని అవలంభిస్తున్న వైసీపీని ఉపేక్షించవద్దని చంద్రబాబు రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు.

# విశాఖ మన అడ్డా!

ఎంపీ, ఏడు అసెంబ్లీల్లో గెలుపు మనదే ◆ విశాఖను అద్భుతంగా తీర్చిదిద్దే బాధ్యత నాదీ ◆ గాజువాక ప్రజాగళంలో చంద్రబాబు హామీ



గాజువాక (చైతన్య రథం): గాజువాక ప్రజల ఉత్సాహం చూస్తుంటే -కూటమి గెలుపు లాంఛనమేనని అర్థమవుతుందని తెదేపా అధినేత చంద్రబాబు ఆనందం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా శ్రీనివాస్, ఎంపీ అభ్యర్థి శ్రీభరత్‌ను ఆశీర్వదించి చట్ట సభలకు పంపాలని చంద్రబాబు కోరారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన దగ్గర్నుంచీ పల్లాను ఇబ్బంది పెట్టాలని చూశారని, ఆయన కట్టిన కాంప్లెక్స్‌ను కూల్చేసినా ఎక్కడా తగ్గకుండా ప్రజల కోసం పోరాడుతున్న వ్యక్తిని గెలిపించుకునే బాధ్యత మనదేన న్నారు. అలాగే, శ్రీభరత్‌కు చెందిన కేఎల్‌యూ భవనాన్ని సైతం, దాని గొప్పతనం తెలీని మూర్ఖుడు జగన్ కూల్చేశాడని చంద్రబాబు ధ్వజమెత్తారు. గాజువాకలో ఆదివారం నిర్వహించిన ప్రజాగళం సభలో తెదేపా అధినేత చంద్రబాబు మాట్లాడుతూ.. ఏపీలో ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు సంకల్పించిన గొప్ప వ్యక్తి పవన్ కల్యాణ్ అని ప్రశంసిస్తూ.. కూటమి అభ్యర్థులను గెలిపించేందుకు విశేషంగా కృషి చేస్తున్న గాజువాక ప్రాంత జనసేన, బీజేపీ శ్రేణులకు ధన్యవాదాలు తెలిపారు. ప్రపంచ పటంలో భారత్‌కు గుర్తింపు తెచ్చిన వ్యక్తి నరేంద్రమోదీ అంటూ, 2047 నాటికి ప్రపంచలోనే దేశాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు ఆయన చేస్తున్న కృషిలో మనం భాగస్తులం కావాలన్నారు. మూడు పార్టీల జెండాలు వేరైనా.. అజెండా ఒక్కటేనని, మా లక్ష్యం సంక్షేమం, అభివృద్ధి, ప్రజాస్వామ్య పరిరక్షణ అన్నారు. విశాఖపట్నంలో ఒక పార్లమెంటు, 7 అసెంబ్లీ స్థానాలను కూటమి అభ్యర్థులే గెలుస్తారని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. విశాఖను టూరిజం, ఐటీ హబ్ చేయాలనుకుంటే జగన్ గంజాయి క్యాపిటల్‌గా మార్చేశాడని ధ్వజమెత్తారు. రాధిక అనే మహిళా భూసమస్య పరిష్కారానికి వెళ్తే, వైసీపీ గూండాలు ఆ భూమిని లాక్కోడానికే ప్రయత్నించి.. ఆమెను మంటల్లోకి నెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'వైసీపీ గూండాల్లారా ఖబడ్దార్. బెదిరిస్తే ప్రజలు భయపడరు. ప్రజలు తిరుగుబాటుకు సిద్ధమయ్యారు. వైసీపీని తరిమి కొట్టడానికి సిద్ధంగా ఉన్నారని బాబు హెచ్చరించారు. సంక్షేమం సాకుతో రాష్ట్రానికి 13లక్షల కోట్ల అప్పు మిగిల్చాడు జగన్. తాడేపల్లి ప్యాలెస్ దాటి బయటకు వస్తే -చెట్లు నరికేసి, ప్రయివేట్ స్థలాలు పాడుచేసి విధ్వంసానికి పాల్పడుతున్నాడు. స్కూళ్లు, కాలేజీలకు సెలవులు ప్రకటించి.. ప్రజా జీవనాన్నే స్థంభింప చేస్తున్నాడు. తన సభలకు రాకపోతే పథకాలు ఇచ్చేది లేదని బెదిరిస్తున్నాడు. యువతకు ఉద్యోగాలు లేవు. ఉద్యోగులకు జీతాలు లేవు. వ్యవస్థలన్నీ కునారిల్లి పోయాయి. వైసీపీ పాలనలో ఆదాయం తగ్గింది. నిత్యావసర వస్తువుల ధరలు, పెట్రోలు, డీజిల్, పప్పులు, బియ్యం, నూనెల ధరలు పెరిగాయి. అడ్డగోలుగా దోపిడీ సాగుతోంది. ఇన్ని దారుణాలకు కారణమైన పాలకుడిని ప్రజలు క్షమించరని చంద్రబాబు హెచ్చరించారు. ప్రజలు గెలవాలి. రాష్ట్రం నిలబడాలి. పిల్లల భవిష్యత్తును బంగారం చేసుకోవాలంటే కూటమిని గెలిపించుకోవాలన్నారు. రాష్ట్ర ప్రజలకు ఓటే వజ్రా యుధమంటూ, దాంతోనే మే 13న జగనాసుర వధ జరగాలన్నారు.

## బీసీల అభ్యున్నతికి నాది పూచీ

వైసీపీ పాలనలో వెనుకబడిన వర్గాలేవీ బాగుపడలేదని చంద్రబాబు ధ్వజమెత్తారు. ఐదుగు బలహీన వర్గాల పార్టీ తెలుగుదేశమని అంటూ, బీసీ డిక్లరేషన్ ఇచ్చామని, జయహెూ బీసీ అనేది టీడీపీ విధానమన్నారు. బీసీల అభ్యున్నతికి ఏటా 30 వేల కోట్ల చొప్పున ఐదేళ్లలో 1.5 లక్షల కోట్లతో కార్యక్రమాలు చేపట్టి అభివృద్ధి పథంలో నడిపిస్తానని హామీ ఇచ్చారు. 50ఏళ్లకే పెన్షన్, ఐదేళ్లలో 5వేల కోట్లతో ఆదరణ పునరుద్ధరణ, స్థానిక సంస్థల్లో 34శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే ఇసుక, మద్యంపైనా సరైన విధానాన్ని పాటించి మేలు చేస్తామన్నారు. ప్రజల కోసం నిలబడినందుకు జగన్ నన్ను జైలుకు పంపాడు. జగన్ వేధింపులకు భయపడి 40ఏళ్లు నన్ను ఆశీర్వదించిన ప్రజలను వదిలి దాక్కోవాలా? ఇది జరగని పని. అందుకే రాష్ట్రం కోసం నిలబడలా. ఏపీని గాడిలో పెట్టి, ప్రతి తెలుగువాడూ కాలర్ ఎగరేసుకుని తిరిగేలా చేస్తానని చంద్రబాబు ప్రకటించారు.

## 'సూపర్' పథకాలతో ప్రజలకు వెలుగు

సంపద సృష్టించి, ఆదాయాన్ని పెంచి సంక్షేమానికి పెద్దపీట వేసే ఆకాంక్ష కూటమిదని చంద్రబాబు వివరించారు. యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని, స్కిల్ డెవలప్‌మెంట్‌తో ఆదాయ మార్గాలు చూపిస్తానని, యువత మెరుగైన జీవితానికి నాదీ పూచీ అని బాబు అన్నారు. తాజాగా కేంద్రం ప్రకటించిన మేనిఫెస్టో పథకాలతో మనం నిర్దేశించుకున్న పథకాలను మేళవించి అభివృద్ధి మార్గంలో నడిపిస్తానని బాబు హామీ ఇచ్చారు. ఆడబిడ్డ నిధి, తల్లికి వందనం, దీపం పథకం తదితర 'సూపర్' పథకాలతో కేంద్రం తాజాగా ప్రకటించిన పథకాలను కలిపి అద్భుతమైన సంక్షేమాన్ని సాధిద్దామని చంద్రబాబు హామీ ఇచ్చారు. విశాఖను అన్నివిధాలా అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటానని చంద్రబాబు అన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకోవడానికి నేను సహకరిస్తానని ముఖ్యమంత్రికి చెప్పినా ముందుకు రాలేదని, వాజపేయి ప్రధానిగా ఉన్నపుడు విశాఖ ఉక్కు ప్రయివేటీకరణ కాకుండా ఆపింది తాను కాదా? అని చంద్రబాబు ప్రశ్నించారు. గాజువాకలో పల్లాను, విశాఖ ఎంపీగా శ్రీభరత్‌ను గెలిపించండి. విశాఖను ప్రైవేటీకరణ కాకుండా కేంద్రాన్ని ఒప్పించే ప్రయత్నం చేస్తాం అన్నారు. పేదలకు పింఛన్ 4వేల చొప్పున ఏప్రిల్‌నుంచే అమలు చేస్తానని, పదివేల వేతనంతో వాలంటీర్ వ్యవస్థను కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. టీడీపీ, జనసేన, బీజేపీలకు ధీటుగా ఎమ్మార్పీఎస్ కూడా వైసీపీకి వ్యతిరేకంగా పోరాటం చేస్తోందని, రానున్న కాలంలో ఎస్సీల్లో ఏబీసీడీ క్యాటగిరీలను జిల్లాలవారీగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. గాజువాకను ఊడ్చేసిన తిప్పల నాగిరెడ్డి ఎక్కడికోపోతే, అనకాపల్లిని ఊడ్చేసిన కోడిగుడ్డు అమరనాథ్ ఇక్కడకు వస్తున్నాడని, ఇదీ వైసీపీ వ్యవహారమని చంద్రబాబు ఎద్దేవా చేశారు. అధికారంలోకి వచ్చాక అనగంపూడి టోల్‌గేట్ ఎత్తేస్తానని, దిబ్బపాలెం-గంగవరం మత్స్యకారుల కోసం యారాడలో జెట్టీలు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. పోర్టు సమీప ప్రాంతాల కాలుష్య సమస్యను పరిష్కరించి, ఉడా కాలనీలో క్రీడా కాంప్లెక్స్ అభివృద్ధి చేస్తానన్నారు. పార్టీ కోసం పనిచేసేవారిని విస్మరించేది లేదని, నామినేటెడ్ పదవులతో గౌరవిస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు. భావితరాల భవిష్యత్తును తీర్చిదిద్దాలని ప్రజలు కోరుతున్నారు. అందుకే మీకోసం నేను నిలబడి పోరాడుతున్నానని చంద్రబాబు స్పష్టం చేశారు.





# చట్టం గొప్పదే..
# పాలకుడే దుర్మార్గుడు!

- అంబేద్కర్ అనాడే ఊహించాడేమో..
- జగన్‌లాంటి వాళ్ల గురించి హెచ్చరించాడు
- అంబేద్కర్ జయంతి రోజున నివాళిగా చెప్తున్నా
- ఆయన స్ఫూర్తిని రాష్ట్రంలో అమలుచేస్తా
- మీ భవిష్యత్‌కు బంగారు బాటలు వేస్తా
- నేను పెట్టుబడులు తెస్తే.. జగన్ డ్రగ్స్ తెచ్చాడు
- నేను ఐటీ కేపిటల్, ఆర్థిక రాజధాని ఆలోచిస్తే..
- అతను భూదందా, సెటిల్మెంట్లు చేసుకున్నాడు
- విధ్వంసక వైసీపీకి సమాధి కడితేనే అభివృద్ధి
- ప్రజాగళం వేదికనుంచి చంద్రబాబు పిలుపు
- జనసంద్రమైన పాయకరావుపేట



పాయకరావుపేట (చైతన్యరథం): 'పాయకరావుపేట దద్దరిల్లింది. అటు సముద్రం.. ఇటు జనసముద్రం. పాయకరావుపేటను చూస్తే తాడేపల్లి పిల్లి గుండె పగిలి పోవడం తథ్యం. ఒకవైపు ప్రాణ సమానమైన తెలుగు దేశం కుటుంబీకులు. మరోవైపు జనసేన, బీజేపీ కార్య కర్తలు. ముగ్గురూ కలిశాక ప్రత్యర్థులు మనముందు నిలబడే ధైర్యం చేస్తారా? గెలిచే అవకాశముందా? అం దుకే కొత్త కొత్త డ్రామాలకు తెరలేపు తున్నారు' అని చంద్రబాబు ఉత్సాహంగా ప్రకటించారు. జనసంద్రం గా మారిన పాయకరావు పేట సభలో పరోక్షంగా సీఎం జగన్ గులకరాయి డ్రామాను పరోక్షంగా ప్రస్తావించి సభికులను ఉత్సాహపర్చారు.

'భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి రోజున ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గానికి రావడం అదృష్టంగా భావిస్తున్నా. నియోజకవర్గ అభివృద్ధి బాధ్య త నాది. కేంద్రం నుండి నిధులు తెచ్చే బాధ్యత సీఎం రమేష్‌ది. అంబేద్కర్‌కు వేదిక నుంచి నివాళి అర్పిస్తూ చెప్తున్నా.కూటమిని గెలిపించండి. మీబంగారు భవిష్యత్ కు బాటలువేస్తా. ఆయన స్ఫూర్తిని రాష్ట్రంలో పాదుకొ లుపుతానని చంద్రబాబు ప్రకటించారు. రాజ్యాంగం ఎంతగొప్పదైనా..అమలుచేసేవారు మంచివారు కాకుం టే ప్రజలకు మెరుగైన ఫలితాలు అందవని అంబేద్కర్ ఆనాడే జగన్‌లాంటి వాళ్లను దృష్టిలో పెట్టుకుని చెప్పార న్నారు. తెలుగుదేశంపార్టీ అంబేద్కర్ ఆశయాల్లోంచి పుట్టుకొచ్చిందని, సామాజిక న్యాయాన్ని పాటించిన ఏకైకపార్టీ తెలుగుదేశమేనన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో జస్టిస్ పున్నయ్య కమిషన్‌వేసి 40ప్రతిపాదనలను అమ లుచేసి చూపించామన్నారు.పది రిజర్వుడు నియోజక వర్గాల్లో ప్రజాగళం సభకు ఇదే స్పందన కని పించిం దని, రేపుజరిగే ఎన్నికల్లో వైసీపీని పాతాళంలోకి తొక్కి పెట్టేందుకు సిద్ధమైపోయారనిచంద్రబాబు అన్నారు.

'దళిత ద్రోహి జగన్‌రెడ్డి 27 దళిత పథకాలు రద్దు చేశాడు. ఇక్కడే డాక్టర్ సుధాకర్‌ను పిచ్చోడిగా ముద్ర వేసి చంపేశారు. ఆయన ఆత్మశాంతించాలంటే వైసీపీ ని ఓడించాలి' అని చంద్రబాబు పిలుపునిచ్చారు. జగన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో ఆదాయం పెరగలేదుగానీ ఖర్చులు, ధరలు పెరిగాయన్నారు. చెత్తపై కూడా పన్నే సిన చెత్త ముఖ్యమంత్రి జగన్ రెడ్డి అని దుయ్యబట్టారు. జాబ్ క్యాలెండర్, డీఎస్సీపై హామీలిచ్చి మాట తప్పార న్నారు. జాబు రావాలంటే.. బాబు రావాలి. కూటమి అధికారంలోకి రావాలి. ప్రజల్ని అభిమానించే పవన్ కల్యాణ్‌ని, బీజేపీ నాయకుల్ని గెలిపించాలన్నారు. యువతకు ఉద్యోగాలిచ్చే బాధ్యత తాను తీసుకుంటాన న్నారు. దళితుల శక్తిని గుర్తించిన పార్టీ తెలుగుదేశం పార్టీ, అనితను పొలిట్‌బ్యూరో సభ్యురాలిగా చేయడమే కాకుండా, రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలిగా నియమించామని గుర్తు చేశార.

### ఉత్తరాంధ్రను జగన్ ఊడ్చేశాడు..

'ఉత్తరాంధ్ర మొత్తాన్ని జగన్‌రెడ్డి ఊడ్చేశాడు. కొండల్ని అనకొండల్లా మింగేశాడు. ప్రశాంతమైన ప్రాంతాన్ని హింస, అశాంతికి నిలయంగా మార్చాడు. ఐదేళ్లలో రూ.40 వేల కోట్ల విలువైన 70 వేల ఎకరాల భూముల్ని మింగేశాడు. పేదలకు ఇళ్లు కట్టలేదుగానీ, రుషికొండపై రూ.500 కోట్లతో ప్యాలెస్ కట్టుకున్నాడు. సెంటు పట్టాల పేరుతో దగా చేశాడని చంద్రబాబు దుయ్యబట్టారు. 'నేను హామీ ఇస్తున్నా.. పేదలందరికీ పక్కా ఇళ్లు కట్టించే బాధ్యత తీసుకుంటాను. టిడ్కో ఇళ్లను పేదలకు అందిస్తాను. ఇళ్ల స్థలాల్లో ఇళ్లు కట్టించే బాధ్యత తీసుకుంటాను. ఇంటి స్థలం దక్కని వారికి రెండు సెంట్లు ఇచ్చి, ఇళ్లు కట్టించే బాధ్యత నాది' అని బాబు ప్రకటించారు. కేంద్రంలోని ప్రభుత్వం ప్రకటించిన తాజా మేనిఫెస్టోలో 5 ఏళ్లలో 3 కోట్ల ఇళ్లు కట్టిస్తానన్నారు. అందులోని 30-40 లక్షల ఇళ్లు ఏపీకి వచ్చేలా బాధ్యత తీసుకుంటానన్నారు. ఇళ్ల నిర్మాణానికి కేంద్రం రూ.1.5 లక్షలు, నరేగాకింద ఇచ్చే రూ.30 వేలు మాత్రమే పేదలకు ఇస్తున్నాడు. కానీ, గతంలో నేను ఎస్సీలకు లక్షన్నర వరకు అదనంగా ఇచ్చానని గుర్తు చేశారు.

### మనం పరిశ్రమలు తెస్తే.. జగన్ గంజాయి తెచ్చాడు

ఏ ప్రభుత్వమైనా రాష్ట్రానికి కంపెనీలు తెస్తుంది. కానీ జగన్ రెడ్డి.. లూలూ, అదానీ డేటా సెంటర్, మిలీనియం టవర్స్ నుండి కంపెనీలను తరిమేశాడు. నేను వస్తే పరిశ్రమలొస్తాయి. జగన్ రెడ్డి వస్తే గంజాయి వస్తుంది. డ్రగ్స్ వస్తాయి. విశాఖ నగరాన్ని ఐటీ కేపిటల్‌గా, ఆర్థిక రాజధానిగా చేయాలని తలిచాను. కానీ జగన్‌రెడ్డి గంజాయికి రాజధాని చేశాడు. మనం విదేశాల నుండి పెట్టుబడులు, పరిశ్రమలు తెస్తే.. జగన్‌రెడ్డి డ్రగ్స్ తెచ్చాడు. ఈ మధ్య కాలంలో ఏకంగా 25 వేల కిలోల డ్రగ్స్ తీసుకొచ్చాడు. భూ వివాదాలకు నిలయంగా విశాఖను మార్చేశాడు. ఈ ప్రభుత్వంలో బాగుపడింది జగన్‌రెడ్డి, విజయసాయి రెడ్డి, వై.వి.సుబ్బారెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, పెద్దిరెడ్డే. ఎక్కడి నుండో వచ్చి ఇక్కడ పెత్తనం చెలాయిస్తున్నారు. అందుకే ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసి ఇక్కడే నాయకత్వాన్ని పెంచే బాధ్యత నేను తీసుకుంటానని చంద్రబాబు ప్రకటించారు.

పేదల గురించి మాట్లాడుతున్న జగన్‌రెడ్డిని అడుగుతున్నా? 9సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచడం పేదల్ని ఉద్ధరించడమా? కల్తీ, నాసిరకం మద్యాన్ని అధిక ధరలకు నెత్తిన రుద్దడం ఉద్ధరించడమా? రూ.5తో కడుపు నింపే అన్న క్యాంటీన్లు రద్దు చేయడం ఉద్ధరించడమా? అని నిలదీశారు. వరాహ నది పక్కనే ఉన్నా.. ఎవరికైనా ఇసుక దొరుకుతోందా? మేం అధికారంలోకి రాగానే ఉచిత ఇసుక ఇచ్చే బాధ్యత తనదని బాబు ప్రకటించారు. ఇసుక మాఫియా, లిక్కర్ మాఫియా, మైన్స్ మాఫియా, ల్యాండ్ మాఫియా, సెటిల్మెంట్లు, స్కీముస్కీమునా స్కాములతో దోపిడీ తప్ప చేసిందేమీ లేదు. కుంభకోణాలు పోయి.. కష్టపడే ప్రభుత్వం రావాలంటే ఎన్డీఏను గెలిపించాలి. కుంభకోణాలకు పాల్పడేవారిని ఉక్కుపాదంతో అణిచేయాలని బాబు దిశానిర్దేశం చేశారు.





### 'సూపర్' పథకాలతో వైసీపీ గుబేలు

తెలుగుదేశం సూపర్ సిక్స్ ప్రకటిస్తే, మిత్రుడు పవన్ కల్యాణ్ మరో నాలుగు పథకాలు కలిపారన్నారు. వీటితోపాటు కేంద్ర పథకాలను కలుపుకుంటే ఆకాశమే హద్దుగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవచ్చని అన్నారు. మనం మహాశక్తి అంటే.. కేంద్రం నారీశక్తిగా ప్రకటించిందని గుర్తు వివరించారు. ప్రతి ఆడబిడ్డకూ నెలకు రూ.1500 ఇస్తా. తల్లికి వందనం పథకంతో బడికి వెళ్లే ప్రతి బిడ్డకూ రూ.15000 ఇస్తాం. ప్రతి ఆడబిడ్డకూ ఆర్టీసీ లో ఉచిత ప్రయాణం కల్పిస్తా. ఏటా మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తా.సంపద సృష్టించి.. సంక్షేమాన్ని అమలుచేసి.. ఆడబిడ్డ ని ఆర్థికశక్తిగా తయారు చేస్తానని,దేశానికి ప్రపంచానికి ఆదర్శంగా తెలుగు ఆడ బిడ్డని నిలుపుతానన్నారు.

కేంద్రం యువశక్తి అని ప్రకటించింది. మనం యువగళం అన్నాం. రెండింటినీ కలిపి ప్రతి యువకుడికీ నెలకు రూ.3000 నిరుద్యోగ భృతి ఇస్తా. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాను. ప్రతి ఆటో డ్రైవర్‌కు న్యాయం చేసేలా ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తాను. వృద్ధులకు ప్రతినెలా రూ.4000 పెన్షన్ ఇస్తా. దివ్యాంగులకు రూ.6000 ఇస్తా. అది కూడా ఏప్రిల్ నెల నుండే పెంచిన మొత్తాన్ని జూన్లో అందిస్తాను. వాలంటీర్లకు రూ.10వేల గౌరవ వేతనం అందించే బాధ్యత నాది అన్నారు.

### పెట్రో కెమికల్ కారిడార్ పూర్తి చేస్తా

గతంలో నక్కపల్లిలో ఏపీఐఐసీ ఏర్పాటు చేశాను. అక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేస్తా. పెట్రో కెమికల్ కారిడార్ పూర్తి చేస్తా. ఇక్కడి యువత ఇక్కడే ఉద్యోగాలు చేసుకునేలా అవకాశాలు కల్పిస్తానని నియోజకవర్గ ప్రజల కు హామీ ఇచ్చారు.గ్రీన్ హైడ్రోజన్ తయారీకి హబ్‌గా మారుస్తానన్నారు. అప్పట్లోనే రూ.150 కోట్లతో వాటర్ ప్రాజెక్టు ఇచ్చాను. కానీ, మిగిలిన పనులు చేయకుండా జగన్ రెడ్డి దగా చేశాడు. దాన్ని పూర్తి చేసి తాగు నీరిచ్చే బాధ్యత తీసుకుంటానన్నారు. మత్స్య కారులకు మినీ హార్బర్, రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేసి సమస్యలన్నీ పరిష్కరిస్తానన్నా రు. పాయకరావుపేటలో అంబేద్కర్ ఉద్యాన వనాన్ని పూర్తి చేస్తానని, వెంకటేశ్వరస్వామి దేవాలయాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా మారు స్తానని. ఏటికొప్పాక, తాండవ షుగర్ ఫ్యాక్టరీ లు తిరిగి తెరిపించే బాధ్యత తీసుకుంటానని, తమలపాకుల పరిశ్రమను అభివృద్ధి చేస్తానని హామీలిచ్చారు. మన పార్లమెంటు అభ్యర్థిగా సీఎం రమేష్‌ని నిలబెడుతున్నాం. వెనుకబడిన ప్రాంతం అభివృద్ధి చెందాలంటే వంగలపూడి అనితను గెలిపించుకుందాం. కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకుని, రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందామని చంద్రబాబు పిలుపునిచ్చారు.

# ఆర్ధికభారం లేకుండా వైద్యసేవలు అందించడమే టీడీపీ లక్ష్యం

- దశలవారీగా యూనివర్సల్ హెల్త్ కేర్ విధానం అమల్లోకి తెస్తాం
- ఖాళీగా ఉన్న డాక్టర్లు, వైద్యసిబ్బంది పోస్టులను భర్తీచేస్తాం
- డాక్టర్లతో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ ముఖాముఖి



అమరావతి: రాష్ట్రంలో ప్రతి పౌరుడికి ఆర్థిక భారం పడకుండా మెరుగైన వైద్యసౌకర్యం కల్పించాలన్నది తెలుగుదేశంపార్టీ విధానమని, ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దశలవారీగా యూనివర్సల్ హెల్త్ కేర్ విధానాన్ని అమల్లోకి తెస్తామని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ పేర్కొన్నారు. ఇందుకోసం ఇతర దేశాలు, పొరుగురాష్ట్రాల్లో హెల్త్ కేర్ విధానాలను అధ్యయనం చేసిన మెరుగైన వైద్యసేవలను ప్రజలకు అందుబాటులోకి తెస్తామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా వైద్యులు ఎదుర్కొంటున్న సమస్యలపై వారితో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా యువనేత లోకేష్ ఆదివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ... డాక్టర్లు అహర్నిశలు ప్రజలకు సేవలందిస్తున్నారు. కరోనా సమయంలో డాక్టర్లు ప్రాణాలకు తెగించి ప్రజలకు అద్భుతమైన సేవలందించారు, ఎపికి కరోనాతోపాటు జగనోరా వైరస్ వచ్చింది. జగన్ విధ్వంసక విధానాలు కళ్లారా చూశాం. ఈ ప్రభుత్వం వల్ల అన్నివర్గాలు తీవ్రంగా నష్టపోయాయి. ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీ పేరును హఠాత్తుగా మార్పుచేశారు. రాజశేఖర్‌రెడ్డికి కూడా ఎన్టీఆర్ అంటే గౌరవం. జగన్ మాత్రం కక్షపూరితంగా వ్యవహరించి పేరు మార్చేశారు. హెల్త్ యూనివర్సిటీ నిధులను పక్కదారి పట్టించారు. జగన్ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ కింద 1400కోట్ల బకాయిలు పెట్టింది. వాలంటీర్లతో మెసేజ్‌లు పెట్టి మరీ ఆసుపత్రుల యాజమాన్యాలను ఇబ్బంది పెట్టడం దారుణం. కరోనా సమయంలో మాస్క్ అడిగినందుకు డాక్టర్ సుధాకర్‌ను వేధించి చంపారు. ఎయిమ్స్‌లో కనీసం తాగునీటి పైప్ లైన్ వేయలేని అసమర్ధ ప్రభుత్వమిది.

### కేరళ తరహాలో నర్సింగ్ విద్యను ప్రోత్సహిస్తాం!

ప్రజలకు ఆరోగ్యంపై చైతన్యం తీసుకువస్తాం. కేరళ తరహాలో నర్సింగ్ విద్యను ప్రోత్సహిస్తాం. మహిళల ఉన్నత విద్యాభ్యాసం, స్కిల్ అప్ గ్రేడేషన్‌కి కలలకు రెక్కల పేరుతో వడ్డీలేని రుణాలు అందించాలని నిర్ణయించాం. ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీరు అందిస్తాం. ఎన్నివేల కోట్లయినా ఫర్వాలేదు. రాష్ట్ర వ్యాప్తంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజి నిర్మాణం చేపడతాం. ఆసుపత్రుల నిర్వహణ భారం పెరిగిపోయింది. అధికారంలోకి వచ్చాక అయిదేళ్లు కరెంటు ఛార్జీలు పెంచం, రెన్యువబుల్ ఎనర్జీని ప్రోత్సహించి కరెంటు ఛార్జీలు తగ్గించడానికి చర్యలు తీసుకుంటాం. గత ప్రభుత్వ హయాంలో విశాఖకు మెడికల్ డివైజ్ మ్యానుఫ్యాక్చరింగ్ పరిశ్రమలను తీసుకొచ్చాం. కల్తీమద్యం అత్యంత ప్రమాదకరమైంది. లివర్ సిరోసిస్ బారిన పడుతున్నారు. గంజాయి విపరీతంగా పెరిగిపోయింది. సిఎం ఇంటిచుట్టూ గంజాయి విచ్చలవిడిగా లభిస్తోంది. గంజాయివల్ల ఒకతరం నాశనమవుతోంది. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మొదటి వందరోజుల్లో అరికడతాం. ప్రపంచవ్యాప్తంగా తెలుగుప్రజలు నెం.1గా ఉండాలన్నదే టీడీపీ లక్ష్యం. ఆ దిశగా మా కృషి నిరంతరం కొనసాగుతూనే ఉంటుంది. ఈ ఎన్నికల్లో ప్రతి ఓటు కీలకమైంది. ప్రజలను చైతన్యవంతం చేయడంలో డాక్టర్లది కీలకపాత్ర వహించాలి. మా ప్రథమ ప్రాధాన్యత ఉద్యోగాల కల్పన. 20లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యానికి చేరకుంటే ఏపీ ఎకానమీ రెండు స్నర రెట్లు పెరుగుతుంది. రాష్ట్రాన్ని ట్రిలియన్ డాలర్ ఎకానమీ తీర్చిదిద్దాలన్నది మా సంకల్పం. ఈ లక్ష్యానికి చేరుకోగలిగితే కోటి ఉద్యోగాలు లభిస్తాయి, తద్వారా ప్రజలకు మెరుగైన విద్య, వైద్యసౌకర్యాలు కల్పించడానికి అవకాశమేర్పడుతుందని లోకేష్ తెలిపారు.

### హెల్త్ బడ్జెట్ పెంచేందుకు చర్యలు తీసుకోండి

ఐఎంఎ ఎలక్ట్ ప్రెసిడెంట్ డాక్టర్ నందకిషోర్ మాట్లాడుతూ... యూనివర్సల్ హెల్త్ కవరేజి సౌకర్యం కల్పించాలన్నారు. హెల్త్ బడ్జెట్‌ను పెంచాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీ పేరు మార్చడం విచారకరం. రూ.300 కోట్ల వర్సిటీ నిధులు దారిమళ్లించారు. రాష్ట్రంలో వ్యవస్థలన్నీ భ్రష్టుపట్టిపోయాయి, ప్రభుత్వాలమీద నమ్మకం పోయే పరిస్థితి నెలకొందని అన్నారు. టీడీపీ డాక్టర్ సెల్ అధ్యక్షుడు డాక్టర్ శివప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో అయిదేళ్లుగా ప్రజాస్వామ్యం ఖూనీఅవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. తెలుగుదేశంపార్టీ విద్య, వైద్యం, ఉపాధి రంగాలకు ప్రాధాన్యతనిస్తోందని చెప్పారు. రాష్ట్రం ఏవిధంగా నష్టపోయిందో డాక్టర్లు ప్రజలను చైతన్యవంతం చేయాలని డాక్టర్ శ్రీదేవి విజ్ఞప్తిచేశారు. ఇండియన్ డెంటల్ అసోసియేషన్ రాష్ట్రశాఖ కార్యదర్శి డాక్టర్ అజయ్ బెనర్జీ మాట్లాడుతూ యువ డాక్టర్లకు భరోసా కల్పించాలని కోరారు. ఈ జూమ్ సమావేశంలో డాక్టర్ రాకేష్, డాక్టర్ సురేష్, డాక్టర్ రవిరామ్, డాక్టర్ నూతక్కి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

### యువనేత దృష్టికి డాక్టర్ల సమస్యలు

ఈ సందర్భంగా పలువురు వైద్యులు వారు ఎదుర్కొంటున్న సమస్యలను లోకేష్ దృష్టికి తెచ్చారు. డాక్టర్ కొండమూరి సత్యనారాయణ(కాకినాద) మాట్లాడుతూ 80శాతానికి పైగా ప్రజలకు సేవలందిస్తున్న చిన్న, మధ్యతరహా ఆసుపత్రుల లైసెన్సింగ్ విధానాన్ని సరళీకరించాలని కోరారు. ప్రతి ఆసుపత్రి నుంచి 10వేల నుంచి 50వేల వరకు చెత్తపన్ను పేరుతో భారం మోపుతున్నారన్నారు. డాక్టర్ సిరాజ్ (నెల్లూరు) మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలల్లో పారామెడిక్, నర్సింగ్ సిబ్బంది కొరత అధికంగా ఉంది. ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో ఫ్యాకల్టీ కొరత అధికంగా ఉంది. స్పెషలిస్ట్ డాక్టర్లు, పారామెడికల్ సిబ్బంది నియామకం చేపట్టాలని కోరారు. డాక్టర్ రాజకుమార్ (ఏలూరు) మాట్లాడుతూ... కోవిడ్ పాండమిక్ సెకండ్ వేవ్‌లో వైద్యంపై అవగాహన లేని ఐఎఎస్‌ల జోక్యం కారణంగా అధిక ప్రాణనష్టం జరిగింది. వైద్యశాఖ అడ్మినిస్ట్రేటివ్ పోస్టులకు ఎంబిబిఎస్ విద్యార్హత ఉన్నవారిని నియమించాలని సూచించారు. డాక్టర్ చంద్రహాస్ (విజయవాడ) మాట్లాడుతూ అల్పాదాయ వర్గాలకు అయుష్మాన్ భారత్, ఆరోగ్యశ్రీ ఉన్నాయి. మధ్యతరగతి ప్రజల హెల్త్ కేర్ కోసం ప్రత్యేక ఇన్సూరెన్స్ అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. నారా లోకేష్ స్పందిస్తూ... ఇతర రాష్ట్రాల్లో విధానాలను అధ్యయనం చేసి సులభతరమైన లైసెన్సింగ్ విధానం తెస్తామని చెప్పారు. ఆసుపత్రుల్లో ఖాళీగా ఉన్న స్పెషలిస్టు వైద్యులు, సిబ్బంది పోస్టులను భర్తీ చేస్తామని తెలిపారు. డాక్టర్లకు ఎటువంటి వేధింపులు లేకుండా స్వేచ్ఛగా సేవచేసే అవకాశం కల్పిస్తామని భరోసా ఇచ్చారు.



## పుట్టపర్తిలో వైసీపీకి బిగ్ షాక్...

# టీడీపీలోకి కీలక నేత

**యువనేత లోకేష్ సమక్షంలో రెస్కో మాజీ చైర్మన్ చేరిక**







హైదరాబాద్: పుట్టపర్తి అసెంబ్లీ నియోజకవర్గంలో వైసిపికి భారీ షాక్ తగిలింది. వైసిపికి చెందిన కీలకనేత, రెస్కో మాజీ చైర్మన్ శెట్టివారి రాజశేఖర్ మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, టీడీపీ అభ్యర్థి పల్లె సింధూర నేతృత్వాన టీడీపీలో చేరారు. హైదరాబాద్‌లోని నివాసంలో యువనేత నారా లోకేష్ సమక్షంలో రాజశేఖర్‌తో పాటు 100మంది ముఖ్యనేతలు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వారందరికీ లోకేష్ పసుపు కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పుట్టపర్తిలో కాపు సామాజికవర్గ బలమైన నేతగా ఉన్న రాజశేఖర్ 1999లో ఇండిపెండెంట్‌గా పోటీచేయగా 13,800 ఓట్లు వచ్చాయి. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... రాష్ట్ర భవిష్యత్తు కోసం చంద్రబాబునాయుడు నేతృత్వంలో కలిసి పనిచేసేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి వివిధ పార్టీల ముఖ్యనేతలు పెద్దఎత్తున తరలివస్తున్నారని తెలిపారు. పుట్టపర్తిలో టీడీపీ జెండా ఎగురవేసేందుకు అందరూ కలసికట్టుగా పనిచేయాలని, ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వారి సేవలను వినియోగించుకుంటామని చెప్పారు. రాజశేఖర్ మాట్లాడుతూ... ధ్వంసమైన రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టాలంటే విజనరీ లీడర్ చంద్రబాబుతోనే సాధ్యమని, ఆయన నేతృత్వంలో తామంతా కలసి పనిచేస్తామని తెలిపారు.



## లోకేష్ సమక్షంలో

# బెజవాడ నేతలు చేరిక!



ఉండవల్లి, చైతన్యరథం: జగన్ అరాచక పాలనలో ధ్వంసమైన రాష్ట్ర పునర్నిర్మాణం కోసం అందరూ కలసిరావాలన్న టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు పిలుపుతో వివిధవర్గాల నుంచి పెద్దఎత్తున స్పందన లభిస్తోంది. విజయవాడ నగరానికి చెందిన ప్రముఖులు చెన్నుపాటి శ్రీనివాస్, పరమేష్ (పెనమలూరు)లు టీడీపీ ఎంపి అభ్యర్థి కేశినేని చిన్ని నేతృత్వంలో ఆదివారం మధ్యాహ్నం టీడీపీలో చేరారు. ఉండవల్లి నివాసంలో వారిద్దరికీ యువనేత లోకేష్ పసుపు కండువాకప్పి సాదరంగా ఆహ్వానించారు. రాష్ట్ర భవిష్యత్ కోసం కలసివచ్చే నాయకులందరికీ టీడీపీ ద్వారాలు తెరిచే ఉంటాయని లోకేష్ పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో విజయవాడ నగరంలో పార్టీ విజయం కోసం పనిచేయాలని, ఎన్నికల తర్వాత తగిన గుర్తింపునిస్తామని చెప్పారు.



## వాలంటీర్ల ఆలోచనల్లో మార్పు-

# ఎన్నికల ముంగిట జగన్‌కు సంకటం

- జగన్‌రెడ్డి కుట్ర తెలుసుకున్న వాలంటీర్లు
- వైసీపీ నేతలకు వినిపిస్తున్న ధిక్కార స్వరం
- రాజీనామాల ఒత్తిళ్లకు ప్రతిఘటన
- చంద్రబాబు సూచనలు-జీతం పెంపు భరోసాతో వైఖరిలో మార్పు

### వైసీపీ రాజకీయ సేవలో వాలంటీర్లు

### వైసీపీ రాజకీయ లబ్ధి కోసం పావులుగా వాలంటీర్లు

### చంద్రబాబు భరోసాతో తీరు మారుతున్న వాలంటీర్లు

# జగన్‌పై రాయి దాడి డ్రామా కేసు సీబీఐకి అప్పగించాలి

## ఎన్నికల సంఘాన్ని కోరిన ఎన్డీయే కూటమి నేతలు



# వెల్లంపల్లి తన కన్నును జాగ్రత్తగా చూసుకోవాలి!

- కోడికత్తి శ్రీనులా మరో అమాయకుడ్ని బలి చేయబోతున్నారు
- ఓడిపోతానని తెలిసే సీఎం జగన్‌రెడ్డి రాయి డ్రామాలు
- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య



అమరావతి, చైతన్యరథం: రాష్ట్ర ప్రజలు తనని గద్దె దించుతున్నారనే విషయాన్ని జగన్ తెలుసుకున్నాడని, ఎన్ని జిమ్మిక్కులు, మాయలు, మోసాలు చేసైనా, ప్రజల్ని భ్రమలో పెట్టైనా అధికారాన్ని నిలబెట్టుకోవాలని తాపత్రాయపడుతున్నాడని, అందులో భాగమే ముఖ్య మంత్రిపై రాయి దాడి అని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య పేర్కొన్నారు. ఐదు సంవత్సరాల క్రితం కోడికత్తి డ్రామా ఆడి లబ్ది పొందిన జగన్ నేడు ఈ రాయి డ్రామా ఆడుతున్నాడని, వేలాదిమంది పోలీసులుండగా ముఖ్యమంత్రిని హత్య చేయడానికి ప్రయత్నించే సాహసం ఎవరైనా చేస్తారా.. అదీ ఒక చిన్న రాయితో అని ప్రశ్నించారు. ఎక్కడైనా రాయి తగిలి జారి కింద పడుతుందిగానీ, పక్కవాడికి కూడా తగలడం విచిత్రంగా ఉందని, వెల్లంపల్లి శ్రీనివాస్ తన కన్ను జాగ్రత్తగా చూసుకోవాలని, లేకుంటే జగన్ ఆడుతున్న ఈ డ్రామాలో నిజంగా కన్ను పోయే ప్రమాదముందని అన్నారు.

### అవుతు శ్రీధర్‌రెడ్డి ట్వీట్‌పై పోలీసుల చర్యలేవీ?

ఆదివారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహిం చిన విలేకరుల సమావేశంలో వర్ల రామయ్య మాట్లాడు తూ "నాలుగు రోజుల్లో రాష్ట్రంలో సంచలనమైన సంఘటనలు జరిగే అవకాశం ఉందని అవుతు శ్రీధర్ రెడ్డి అనే నేరస్థుడు ట్వీట్ చేస్తే పోలీసులు ఎందుకు పట్టించుకోలేదు? అతను చెప్పినట్లే జగన్‌పై "హత్యా యత్నం" అనే సంచలనాత్మకమైన డ్రామా జరిగింది. ఇది నారా రూప రాక్షసుడి పని అని చంద్రబాబుకు అంటగడుతున్నారు. సంఘటన జరిగిన 10 నిమిషాల్లో నారా రూప రాక్షసుడి పని అని ప్లకార్డులతో ధర్నా చేశారు. అంటే ఇది ప్రీ ప్లాన్డ్ అని అర్థమౌతోంది. ఇది వైసీపీ డ్రామా కాదా? రాయి డ్రామా ఆడబోతున్నారని జగన్ చుట్టూ ఉన్న భద్రతా సిబ్బందికి ముందే తెలుసు. అందుకే రాయి వచ్చేటప్పుడు భద్రతా సిబ్బందితో పాటు అందరూ కూర్చున్నారు.

### కోడికత్తి శీనులా మరొక అమాయకుడు బలికాబోతున్నాడా?

ముఖ్యమంత్రిపై హత్యా యత్నం చేసింది వీడే అని ఒక అమాయకుడిని చూపించి.. అతన్ని కోడికత్తి శీనులా జైల్లో మగ్గబెడతారేమో? వెంటనే ఈ కేసును సీబీఐ దర్యాప్తు చేపట్టాలని ఎన్నికల అధికారి మీనా వద్దకు వెళ్లి ఫిర్యాదు చేయనున్నాం. సీబీఐ దర్యాప్తు చేస్తేనే జగన్, వారి బృందం ఆడిన 'రాయితో హత్యా యత్నం'అనే డ్రామా బయటపడుతుంది. ముఖ్యమంత్రి ఒక్కడినే పైన నిలబెట్టి చీకట్లో సెక్యురిటీ ఆఫీసర్లు ఎవరైనా కూర్చుంటారా? ఇదంతా డ్రామా కాదా? షర్మిల కూడా జాగ్రత్తగా ఉండాలిఅని నా అభిప్రాయం. ఆనాడు బాబాయినే వేసేశారు... ఇప్పుడు షర్మిలను కూడా వేసేస్తారేమో. ఎంతకాలం మీరు రాష్ట్ర ప్రజల్ని మభ్య పెడతారు, మోసం చేస్తారు ముఖ్యమంత్రి గారూ!

### జగన్ అధికార దాహానికి కోడికత్తి శీను బలయ్యాడు

జగన్ అధికారదాహానికి కోడికత్తి శీను బలయ్యాడు. ఇప్పుడు రాయి కేసులో మరో అమాయకుడు బలికాబో తున్న విషయం వాస్తవం కాదా? ఇది హత్యా యత్నం కాదు, ముఖ్యమంత్రిని గాయపరచాలన్న ఉద్దేశం ఎవరి కి లేదు, ఇది కేవలం ఆయన ఆడిన డ్రామా మాత్రమే.

### ఎవరైనా చంపాలనుకుంటే చిన్న రాయి విసురుతారా?

ఎవరైనా చంపాలనుకున్నవాడు చిన్న రాయి విసిరి చంపుతాడా? ఇదెక్కడైనా సాధ్యమా? అంత పెద్ద రక్షణ లో ఎన్నికల ప్రచారం చేస్తున్న ముఖ్యమంత్రిపై ఓ చిన్న రాయి వచ్చి పడితే అది హత్యాయత్నం అవుతుందా? నాకు దర్యాప్తుల గురించి, పోలీసు వ్యవస్థ గురించి కాస్తో కూస్తో అవగాహన ఉంది. చిన్న రాయితో చంపే ప్రయత్నం చేశాడని ఎక్కడా వినలేదు. కోడికత్తితోటి కుడి భుజం మీద పొడిచి మనిషిని చంపడం సాధ్యం కాదు. అయినా అది హత్యాయత్నమని పెద్ద కథలా మార్చారు.

### వెల్లంపల్లి మహా నటుడు

వెల్లంపల్లి శ్రీనివాస్ అర్ధరాత్రి ప్రెస్ మీట్ పెట్టి పెద్ద దెబ్బతగిలినట్లు డ్రామా ఆడారు. ప్రెస్ మీట్ పెట్టిన ప్పుడు కంటిమీద పెద్ద దెబ్బ ఏమీ కనపడలేదు. తెల్లారేసరికి డాక్టర్లు పెద్ద బ్యాండేజ్ వేశారు. జగన్ తో వెల్లంపల్లి శ్రీనివాస్ కుటుంబ సభ్యులు కూడా జాగ్రత్తగా ఉండాలి. మీరు హత్యాయత్నం అన్నా నేను మాత్రం ఇది చిన్న సంఘటన మాత్రమే అంటాను. డీజీపీగారు ఒక మౌన మునిలా వ్యవహరిస్తున్నారు. సీతారామాంజనేయులు సమాధానం చెప్పాలి. విజయ వాడ పోలీస్ కమిషనర్ రాణా తాతాను ప్రశ్నిస్తున్నాను. సంఘటన జరిగిన పది నిమిషాల్లో నారా రూప రాక్షసుడనే ప్లకార్డులు ఎక్కడ నుంచి వచ్చాయి? సంఘటన జరగ్గానే ట్వీట్‌ల మీద ట్వీట్లు, ప్రెస్ మీట్ ల మీద ప్రెస్ మీట్‌లు పెట్టారంటే ఇదంతా ప్రీ ప్లాన్డ్ అని తెలుస్తోంది. చంద్రబాబు, లోకేష్ లు వారి పనిలో వారు ఉండి ప్రచారాలు చేసుకుంటుంటే వారి మీద పడి ఏడవడమేంటి? రాష్ట్ర ప్రజలు అమాయకులని అనుకోకండి.

### ఆనాడు కోడికత్తి-నేడు రాయి డ్రామా

ఆనాడు కోడికత్తి తనకు తగలబోతోందని ముందే తెలుసు. రాయి పడబోతోందని ఈనాడు ముఖ్యమంత్రికి ముందే తెలుసు. లోకల్ పోలీసులు దర్యాప్తు జరిగితే న్యాయం జరగదు. ఒక అమాయకుడు బలౌతాడు. అయేషామీరా కేసులో సత్యంబాబు అనే అమాయకుడు బలయ్యాడు. కోడికత్తి కేసులో శీను అనే అమాయకుడు బలయ్యాడు. ఇప్పుడు మరో అమాయకుడు ఇలా బలి కావాల్సిందేనా? ఏ అమాయకుడిని కూడా బలిచేయొద్దని టీడీపీ తరపున కోరుకుంటున్నానని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య తెలిపారు.

# వైఎస్ షర్మిల, సునీత, భాస్కర్‌రెడ్డికి ప్రాణహాని



- నాడు కోడికత్తి డ్రామా విఫలం కావడంతో..బాబాయిని చంపేశారు...
- నేడు ఓటమి భయంతో జగన్‌రెడ్డి కొత్త డ్రామాకు తెరలేపాడు
- జగన్ రెడ్డిపై దాడి సినిమాకు స్క్రీన్ ప్లే , డైరెక్షన్ ఐ-ప్యాక్ టీమ్‌దే
- ఘటన జరిగిన వెంటనే వాలంటీర్లకు సమాచారం ఎలా వెళ్లింది?
- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం వెంకట రమణారెడ్డి

అమరావతి, చైతన్యరథం: ఓటమి భయంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కొత్త డ్రామాకు తెరలేపాడని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం వెంకట రమణారెడ్డి అన్నారు. ఆదివారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ " విజయవాడలో జరిగిన దాడి సినిమాకు స్క్రీన్ ప్లే, డైరెక్టర్ ఐ ప్యాక్ టీమ్ దే. ఈ సినిమాకు హీరో హాఫ్ టికెట్ జగన్ రెడ్డి, హీరోయిన్ భారతీరెడ్డి, క్రియేటివ్ డైరెక్షన్ సజ్జల భార్గవ్ రెడ్డి, విలన్ జౌతు శ్రీధర్ రెడ్డి . ఇక ప్రొడ్యూసర్ పొట్టిసారాయి విజయసాయి రెడ్డి. ఎందుకంటే జగన్ రెడ్డి దోచేసి లిక్కర్ సొమ్ము మొత్తం విజయసాయి రెడ్డి దగ్గరే ఉంది. ఆ డబ్బుతోనే ఈ సినిమా తీశారు. వెల్లంపల్లి శ్రీనివాస్, కేశినేని నాని, రహ్మతుల్లా, దేవినేని అవినాష్ ఈ సినిమాలో సైడ్ క్యారెక్టర్లు. అంతా పక్కాగా స్కెచ్ ప్రకారం ప్లాన్ చేశారు కానీ వైసీపీ నేత జౌతు శ్రీధర్ రెడ్డి వల్ల దొరికిపోయారు. రాష్ట్రంలో సంచలన సంఘటలు జరిగే అవకాశం ఉందని అవి ఎన్నికల మూడ్ నే మార్చేస్తాయని నాలుగు రోజుల క్రితం వైసీపీ నేత జౌతు శ్రీధర్ రెడ్డి ట్వీట్ చేశాడు. అతను ముందుగా చెప్పినట్టే కోడికత్తి 2, బెజవాడ రాయితో డ్రామా రక్తి కట్టించారు. హీరోయిన్ భారతక్క నడిపే అవినీతి సాక్షి మరో ముందడుగు వేసేసింది. సీఎం జగన్ రెడ్డిపై హత్యాయత్నం జరిగిందని సాక్షిలో బ్యానర్ వార్త రాశారు. చిన్న రాయితో హత్యాయత్నం చేసినట్టు , ఫోటో కూడా బాగా వేయించారు.

### డ్రామా వెనుక పోలీసుల పాత్ర కూడా ఉంది

ముందుగా వేసిన స్కెచ్ ప్రకారం రాత్రి 7 గంటలకు కరెంటు పోయింది. సాక్షాత్తు ముఖ్యమంత్రి సభ జరుగుతున్నా డ్రోన్లు ఎక్కడా లేవు. అదే లోకేష్ బాబు యువగళం యాత్రలో మాత్రం 20 డ్రోన్లు తిరుగుతుంటాయి. జగన్ రెడ్డి మీటింగ్ లో మాత్రం డ్రోన్ విజువల్స్ లేవు. ఈ డ్రామాలో పోలీసుల పాత్ర కూడా ఉంది. 3000 మంది పోలీసులు చుట్టూ కమ్మేసి కవర్ చేశారు. ఎన్నికల సమయంలో వైఎస్ కుటుంబానికి ఏదో ఒకటి జరుగుతుంది, భద్రత ఇవ్వండని డీజీపీ సహా పలువురు పోలీసు అధికారులకు మేము మొరబెట్టుకున్నారు. ఇతర దేశాల ఇంటెలిజెన్స్ కూడా జగన్ రెడ్డికి ప్రమాదం పొంచి ఉన్నట్టు తమకు సమాచారం ఇచ్చినట్టు పోలీసులు చెప్పారు. మరి ఇంత జరుగుతుంటే డీజీపీ ఏం పీకుతున్నారు? అంటే ఈ స్కెచ్ లో మీరూ భాగస్వాములయ్యారా?

### ఒక రాయి రెండు కళ్లు, ఒక కాలిపై గాయం చేసిందా?

రెండంతస్తుల భవనం నుంచి రాయి వేస్తే జగన్ రెడ్డికి తగిలి తర్వాత వెల్లంపల్లి శ్రీనివాస్ కన్నుకి తగిలి మళ్లీ జగన్ రెడ్డి కాలికి దెబ్బ తగిలింది. అంటే రెండు కళ్లు, ఒక కాలిపై రాయి తగిలింది.. ఒక రాయి మూడు స్థానాల దగ్గర దెబ్బతీసిందని ప్రజలు గుర్తుంచుకోవాలి. జగన్ రెడ్డి అండ్ కో ఇంత కష్టపడి స్కెచ్ వేస్తే ఒక్క ట్వీట్ తో వైసీపీ నేత శ్రీధర్ రెడ్డి నాశనం చేసేశాడు. నిన్న మా భారతక్క బంగారు ....బాయ్ అని టాటా చెప్పింది. వెంటనే మా జగనన్నకు దెబ్బతగిలింది. 2018లో కోడికత్తి డ్రామా ఫెయిల్ కావడంతో చిన్నాన్న వివేకానంద రెడ్డిని హత్య చేయించారు. జగన్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం కోసం వివేకాను బలి చేశారని సొంత చెల్లిలే చెప్పింది. విజయవాడలో జగన్ రెడ్డి తలకు గాయం మొత్తం డ్రామానే అని ప్రజలకు అర్థమైంది. నెక్స్ట్ వికెట్ ఎవరు ? వైఎస్ షర్మిల, సునీత, వైఎస్ భాస్కర్ రెడ్డికి ప్రాణహాని ఉంది. దానికీ చంద్రబాబే కారణమని అపవాదు తోసేయత్నాలు జరుగుతున్నాయి. కాబట్టి ఈ ముగ్గురూ మే 13 వరకూ దూరప్రాంతాలకు వెళ్లి తలదాచుకోవాలి. టీడీపీ నేత చెన్నుపాటి గాంధీ కంటిపై వైసీపీ గూండాలు దాడి చేశారు. రాడ్డుతో కన్ను పొడిచారు. దాన్ని హత్యాయత్నం అంటారు కానీ చిన్న రాయి తగిలితే హత్యాయత్నం కాదని భారతి రెడ్డి గుర్తించాలి. సాధారణంగా చిన్న రాయి తగిలితే బ్యాండేజ్ వేస్తారు. కానీ ఆస్పత్రిలో జగన్ రెడ్డి చుట్టూ ఉన్న డాక్టర్ల బృందాన్ని చూస్తే ఏమనిపిస్తోంది? ఏదో గుండె మార్పిడి చికిత్సకు వచ్చినట్టు అంతమంది ఉన్నారేంటి? సజ్జల భార్గవ్ రెడ్డి జీనియస్. క్రియేటివ్ డాక్టర్. బాగా రక్తికట్టించాడు డ్రామాను. వెల్లంపల్లి శ్రీనివాస్ మామూలుగా నటించలేదు.

### వాయు వేగంతో వాలంటీర్లకు సమాచారం

జగన్‌రెడ్డిపై రాయితో చేసిన హత్యయత్నం ఘటనలో చంద్రబాబు నాయుడు గారి ప్రమేయం ఉందంటారేమో. జగన్ రెడ్డిపై రాయితో దాడి జరిగినట్టు నిన్న రాత్రి 8.15 కి వాలంటీర్లకు సమాచారం ఎలా వెళ్లింది? జగన్ రెడ్డిపై హత్యాయత్నం జరిగిందని వాలంటీర్లు ఇంటింటికీ వెళ్లి ఎందుకు చెప్పారు? సమాచారం ఎలా చేరవేశారు? ఇదంతా పక్కా వ్యూహంతో చేసిన కుట్ర అని అర్థమవుతోంది. 8.10కి ఘటన జరిగితే 8.14 గంటలకు జగన్ పై హత్యాయత్నం అని సోషల్ మీడియాలో హడావుడి చేసేశారు. గ్రాఫిక్ ప్లేట్లు సహా ముందే రెడీ చేసుకోవడంతోనే అంత వేగంగా సోషల్ మీడియాలో వదిలారు. వైసీపీ గూండాలు ఎంతకైనా దిగజారతారు" అని ఆనం వెంకట రమణారెడ్డి అన్నారు.

చైతన్యరథం

# భద్రతా వైఫల్యమా..? సానుభూతి కోసం రచించిన స్క్రిప్టా..?

అమరావతి, చైతన్యరథం: సిఎం జగన్‌రెడ్డి నుదిటికి రాయి తగిలిన ఘటనపై ప్రజల్లో అనేక అనుమానాలు వెల్లువెత్తుతున్నాయి. సిఎం స్థాయిలో ఉన్న ఒక విఐపి బస్సు యాత్ర చేస్తున్నప్పుడూ పోలీస్ యంత్రాగమంతా ఎంతో అలర్ట్‌గా ఉంటారు. ముందస్తుగా ఎంతో పటిష్ట మైన భద్రా ఏర్పాట్లు చేస్తారు. నిఘా వర్గాలు, ప్రత్యేక భద్రతా సిబ్బంది ఆయన పర్యటిస్తున్న ప్రాంతనంతా జల్లెడ పడతారు. ఏ ఒక్క చిన్న ఘటన కూడా జరగ కుండా జాగ్రత్తలు తీసుకుంటారు.కానీ సిఎం జగన్‌రెడ్డి బస్సు పర్య టనలో ఎవరో విసిరిన రాయికి ఆయన ఎడమ కన్ను పై భాగాన చిన్న గాయమైంది. ఈ ఘటన కూడా చీకట్లో జరిగింది. సిఎం పర్యటన సాగుతుండ గా విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ఈఘటనపై ప్రజల్లో అనేక రకాల అనుమానాలు వ్యక్తమౌతున్నాయి. ఇది భద్రతా వైఫల్యమా లేక గత ఎన్నికలకు ముందు కోడికత్తి డ్రామా ఆడి సానుభూతి పొందినట్లు మరో సారి అదే రకమైన స్క్రిప్ట రచించారా అని అనుమానా లు ప్రజల్లో వచ్చాయి. అయితే ఘటన జరిగిన పరిస్థితు లను జాగ్రత్తగా పరిశీలించిన భద్రతా రంగ నిపుణులు, విశ్లేషకులు, ప్రజలు మాత్రం ఈ ఘటనలో ఈ రెండు కలగలసి ఉన్నాయని భావిస్తున్నారు. గత ఎన్నికలకు ముందు కోడికత్తి డ్రామాను సృష్టించినట్లు గానే ఈ ఎన్నికల్లో రాయి దాడి డ్రామాను క్రియేట్ చేసేందుకు భద్రతా వైఫల్యం కూడా జరిగినట్లు ప్రజలు భావిస్తు న్నారు. దానిలో భాగంగానే సిఎం లాంటి విఐపి పర్యటనలో కరెంట్ సరఫరా నిలిచిపోయిందనే అను మానాలు వ్యక్తం చేస్తున్నారు. పోలీసు ఉన్నతాధికారులు ఒక సిఎం పర్యటనకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు కూడా తీసుకోలేదనే భావనను వెలిబుచ్చుతున్నారు. విద్యుత్ సరఫరా లేనప్పుడు సిఎం బస్సు పర్యటనకు అనుమతి స్విడం, ఆయన బస్ టాప్‌లో నిల్చుంటే అభ్యంతరం చెప్పకపోవడం, ఆయనకు రక్షణగా స్టోన్ గార్డ్స్ పెట్టక పోవడం.. ఈ వన్నీ కూడా సానుభూతి పొందేందుకు రచించిన స్క్రిప్టులో భాగంగానే జరిగాయని భావిస్తున్నారు.

### సీఎంకు రాయి తగిలిన ఘటనలో మరికొన్ని అనుమానాలు

***ఘటన జరిగిన కొద్ది నిమిషాల్లోనే చంద్రబాబును దూషిస్తూ ఫ్లకార్డులతో వైసీపీ నేతలు రోడ్లపైకి చేరారు. అప్పటికప్పుడు ఫ్లకార్డులు ఎలా వచ్చాయి? ఇది ముందస్తు కుట్ర కాదా?***

సీఎం కాన్వాయ్‌లో డాక్టర్స్ టీం, అంబులెన్స్ ఉం టాయి. జగన్‌రెడ్డికి గాయమైన వెంటనే ప్రభుత్వ ఆస్ప త్రికి ఎందుకు వెళ్లలేదు? ఎందుకు గంటన్నర ఆలస్యం చేశారు? ఆపరేషన్ థియేటర్లోకి ఫోటో గ్రాఫర్ను ఎలా అనుమతించారు. ఆ ఫోటోలు సోషల్ మీడియాలో పెట్టడం సానుభూతి డ్రామాకోసం కాదా? అమాయకు లతో కూలి ఏడుపులు ఏడ్పించడం కోసం కాదా?

***జగన్‌రెడ్డికి చిన్నగాయమైతేనే సాక్షి పత్రికలో హత్యా యత్నంగా చిత్రీకరించడం సానుభూతి డ్రామా కాదా?***

నందిగామలో చంద్రబాబుపై వైసీపీ మూకలు దాడి చేస్తే సెక్యూరిటీ ఆఫీసర్ మధుకి గాయమై చాలా రక్తం పోయింది. ఎర్రగొండపాలెంలో చంద్రబాబు సెక్యూరిటీ గా ఉన్న ఎన్ఎస్‌జీ కమాండర్ సంతోష్‌కుమార్ తల పగులగొట్టారు. ఈ ఘటనలు జరిగినపుడు సాక్షికి అవి హత్యాయత్నంగా కనిపించకపోవడం ఏమిటి? వారే కుట్ర చేయడం,టీడీపీ పైకి నెట్టడం, సానుభూతి కోసం ప్రజల్ని మోసం చేయడం జగన్ కుట్రలో భాగమే కదా అనే ప్రజలు భావిస్తున్నారు.

***వైసీపీ కుట్ర రాజకీయాల్ని ప్రజలు అసహ్యించుకుంటున్నారు***



*దాడి జరిగిన నిమిషాల వ్యవధిలో ఫ్లకార్డులు ఎక్కడ నుండి వచ్చాయి? ఇది ముందస్తు కుట్ర కాదా?*

నాడు గొడ్డలివేటుతో వివేకానంద రెడ్డిని క్రూరంగా నరికి చంపి గుండెపోటు అంటూ సాక్షిలో ప్రచారం చేశారు. నారాసు రక్త చరిత్ర అంటూ సాక్షిలో అబద్దపు వార్తలు రాసి సానుభూతిని పొందారు. ఇప్పుడు హంత కుడుగా సీబీఐ నిర్ధారించిన అవినాశ్‌రెడ్డిని జగన్‌రెడ్డే కాపాడుతున్నాడు. ఎన్నికలకు ముందు సానుభూతి కోసం కోడికత్తి డ్రామాలాడించి దళిత యువకుడిని ఐదేళ్లు జైల్లో పెట్టారు. నేదు శవ రాజకీయం కోసం పింఛన్ల పంపిణీ ఆలస్యం చేయించి అవ్వా తాతల శవా లతో డ్రామాలాడారు. అలాగే ఇప్పుడు గులకరాయి దాడితో మరోసానుభూతి డ్రామాకు కుట్ర చేస్తున్నారు. జగన్ బస్ యాత్రకు జనం రావడం మానేశారు. దీం తో గులకరాయి డ్రామాకు ఒడిగట్టారు. జగన్ వచ్చాకే రాజకీయ కుట్రలు ఎక్కువయ్యాయి. జగన్‌రెడ్డిని భరిం చలేక తన తండ్రే అతన్ని బెంగళూరుకు పంపాడు. అది నిజమేనని విజయమ్మ, మాజీ సీఎం రోశయ్యతో చెప్పింది. అలాంటి జగన్‌రెడ్డి చేస్తున్న కుట్ర రాజకీయా లను చూసి రాష్ట్ర ప్రజలు అసహ్యించుకుంటున్నారు.

## వైకాపా అరాచక పాలనను అంతమొందించాలి: బాలకృష్ణ



సింగనమల: వైకాపా ఆరాచక పాలనను అంతం చేయడానికి ప్రజలంతా సిద్ధం కావాలని హిందూపురం ఎమ్మెల్యే, ప్రముఖ సినీనటుడు నందమూరి బాలకృష్ణ పిలుపునిచ్చారు. అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గం కల్లూరులో ఆదివారం 'స్వర్ణాంధ్ర సాధికార బస్సు యాత్ర' నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఐదేళ్లలో వైకాపా నాయకులు అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని మండిపడ్డారు. కూటమి అధికారంలోకి వస్తేనే రాష్ట్రాభివృద్ధి, ప్రజాసంక్షేమం సాధ్యమవుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## జగన్‌పై పడ్డ రాయి డ్రామాను ఎన్నికల సంఘం నిగ్గు తేల్చాలి

### మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు

అమరావతి, చైతన్యరథం: జగన్‌రెడ్డికి రాయి తగిలి చిన్న గాయమయితే హత్యా ప్రయత్నం చేశారంటూ వైసీపీ నేతలు నానా యాగి చేస్తున్నారని టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు పేర్కొన్నారు. చంద్రబాబు పైన అనేక సార్లు వైసీపీ మూకలు దాడు లకు పాల్పడ్డాయని, అప్పుడెప్పుడూ హత్యా యత్నం కేసులు పెట్టలేదని, కానీ జగన్‌రెడ్డికి చిన్న గాయం కాగానే హత్యాయత్నం కేసు పెట్టడడం విడ్డూరంగా ఉందన్నారు. ఆదివారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ జగన్ రెడ్డి పైన జరిగిన దాడి కోడికత్తి డ్రామాను తలపిస్తోందన్నారు. వైసీపీ నేతలు, సాక్షి మీడియా, బులుగు మీడియా ఒక్కొక్కరు ఒక్కో కట్టుకథ అల్లారని అన్నారు. పథకం ప్రకారం ఒక స్కూల్ రెండో అంతస్తులో దాక్కున్న అగంతకుడు అని సాక్షిలో ప్రచురించు కున్నారని, ఒకడే అని తేల్చేశారని, ఒకడైతే క్యాట్ బాల్ అన్నాడు, ఒకాయన సౌండ్ వచ్చింది, విన్నాను అన్నాడని, ఇలా రక రకాలుగా మాట్లాడుతన్నారని పేర్కొన్నారు. ఆయన ఇంకా మాట్లాడుతూ "5 సంవత్స రాల క్రితం ఎన్నికలకు ఆరు నెలల ముందు విశాఖపట్నం ఎయిర్ పోర్టులో



కోడికత్తి డ్రామా ఆడారు. ఈ సంఘటనలో కోడికత్తి శీనును 5 సంవత్సరాలపాటు జైల్లో మగ్గేలా చేశారు. అప్పుడు డ్రామాను రక్తికట్టంచి ఇక్కడ అంతా బాగుందని చేయి ఊపి ఈ రాష్ట్రంలో పోలీసుల మీద నమ్మకం లేదు, ఈ రాష్ట్ర పోలీసు యంత్రాంగాన్ని నేను నమ్మను అని హైదరాబాద్ కు పోయి ఒక ప్రైవేటు ఆసుపత్రిలో కుట్లు వేయించుకున్నాడు. ఆ కుట్లు వేసిన ఆయన రాష్ట్ర మెడికల్ కార్పొరేషన్‌కి చైర్మన్ అయ్యాడు. ఆ డాక్టర్‌కి వెయ్యి కోట్లు ప్రజల సొమ్ము ఖర్చు పెట్టే పెత్తనాన్ని ఈ ఐదేళ్లు జగన్ అప్పగిం చాడు. కోడికత్తి శీను ఐదేళ్లపాటు రాజ మండ్రి సెంట్రల్ జైల్‌లో అనేక బాధలు పడి మొన్ననే కోర్టు ద్వారా బయటకు వచ్చాడు. ఈ డ్రామా రక్తి కట్టలేదని ఆరోజు ఐ ప్యాక్ టీమ్ ఎన్నికలకు కరెక్టుగా నెల రోజులకు ముందు ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన తరువాత బాబాయిని హత్య చేశారు. సానుభూతి డ్రామాతో నారా సుర రక్త చరిత్ర అని మా చేతుల్లో గొడ్డలి పెట్టి మీ సాక్షి పత్రికలోనే బొమ్మలు వేసుకు న్నారు. 2019 ఎన్నికలకు ముందు ఒక్క ఛాన్స్ అంటు అధికారంలోకి వచ్చిన జగన్ రాష్ట్రాన్ని అతలాకుతలం చేశాడు. అభివృద్ధి కుంటుపడేలా చేశాడు. లక్షలాది రూపా యలు ప్రజా ధనాన్ని జీతంగా తీసుకునే సజ్జల రామకృష్ణా రెడ్డి కోల్డ్ బ్లడ్డర్ మర్డర్ అని మాట్లాడుతున్నాడు. కాగా శనివారం విజయవాడలో జగన్‌పై రాయి దాడి జరిగితే ఘటన జరిగిన నిమిషంలోనే ఎయిర్ గన్ అని ఒకడు, క్యాట్ బాల్ అని మరోకరు నానా యాగి చేశారు. ఓటమి భయంతోనే జగన్‌రెడ్డి డ్రామా రాజకీయాలు చేస్తున్నాడు. దీనిపై ఎన్నికల సంఘం స్పందించి సీబీఐతో విచారణ జరపించాలి" అని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు.

## జగన్‌కూ శ్రీలంక అధ్యక్షుడికి పట్టిన గతే

### పవన్ కళ్యాణ్



తెనాలి: అధికార గర్వం ఉన్న వారిని ప్రజలు వెంటపడి తరుముతారని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గుంటూరు జిల్లా తెనాలిలో నిర్వహించిన వారాహి యాత్రలో పవన్ ప్రసంగించారు. రైతుల పాస్‌పుస్తకాలు, సరిహద్దు రాళ్లపై కూడా జగన్ బొమ్మలు వేస్తున్నారని మండిపడ్డారు. "ఒక ఆశయం కోసం వచ్చిన నాకు ఓటమి బాధ ఎలా ఉంటుందో మీకు తెలుసు. రెండు చోట్లా ఓడిపోయినా తట్టుకుని ముందుకెళ్తున్నా. ప్రజలు మోసం చేశారని నేనేమీ వెనక్కి తగ్గలేదు. రాష్ట్రం కోసం, ప్రజల కోసం మళ్లీ జనం మధ్యకు వచ్చా. వకీల్ సాబ్‌లో చెప్పినట్లు నేను మీ కూలీని. అధికారం ఇస్తే సంతోషంగా పనిచేస్తా. ఒక కులాన్ని నమ్ముకుని రాజకీయాలు చేయట్లేదు. కూటమి ప్రభుత్వం రాగానే ఉద్యోగులకు 5వ తేదీలోపు జీతాలు ఇస్తాం. వ్యాపార వర్గాలకు అండగా ఉంటాం. ప్రతిభ ఉన్న వారిని ప్రోత్సహించే విధంగా పథకాలకు రూపకల్పన చేస్తాం. కేవలం కులగణనే కాదు... ప్రతిభను గణించి మహిళలను ప్రోత్సహిస్తాం. ప్రతి మహిళ ఏదో ఒక నైపుణ్యం పెంచుకోవాలి.

### కౌలు రైతులకు చేస్తున్న సాయం చిరంజీవిని కదిలించింది.

కౌలు రైతులకు జనసేన చేస్తున్న సాయం చూసి స్పందించిన అన్నయ్య చిరంజీవి రూ.కోట్లు విరాళం ఇచ్చారు. సాయం చేయాలని రామ్‌చరణ్‌కు కూడా చెప్పారు. కౌలు రైతుల కోసం నేను చేసిన ప్రయత్నం ఆయన్ను కది లించింది. ప్రజల కోసం బలంగా నిల బడ్డానని నన్ను ప్రశంసించారు. దోపిడీ దౌర్జన్యాలు ఇలాగే కొనసాగిస్తే శ్రీలంక అధ్యక్షుడికి పట్టే గతే జగన్‌కూ పదు తుంది. తాడేపల్లి ప్యాలెస్‌లోకి కూడా జనం చొచ్చుకెళ్లే రోజు దగ్గర్లోనే ఉంది. జగన్‌కు అధికార గర్వం తలకెక్కింది. అందరినీ తన బానిసలుగా భావిస్తు న్నారు" అని పవన్ దుయ్యబట్టారు.

### పవన్‌పై రాయితో దాడి

ఎన్నికల ప్రచారంలో భాగంగా జనసేన అధినేత పవన్‌కల్యాణ్ చేపట్టిన "వారాహి యాత్రలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. గుంటూరు జిల్లా తెనాలిలో ఆదివారం సాయంత్రం యాత్ర కొనసాగుతుండగా...గుర్తు తెలి యని వ్యక్తి పవన్‌పై రాయివిసిరాడు. అయితే,రాయిఆయనకు తగలకుండా.. సమీపంలో పడింది. వెంటనే అప్రమత్త మైన జనసేన కార్యకర్తలు నిందితుడిని పట్టుకొని పోలీసులకు అప్పగించారు.

# తెలుగు దేశం పార్టీ పదవులకు నేతల నియామకం

టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు ఆదేశాల ప్రకారం పార్టీ పదవులకు వివిధ నేతలను నియమించామని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు తెలిపారు. ఈమేరకు ఆదివారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఆ వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

| సంఖ్య | నియోజకవర్గం | పేరు | హోదా |
|---|---|---|---|
| 1 | అనంతపురం అర్బన్ | వైకుంఠం ప్రభాకర్ చౌదరి | జాతీయ ప్రధాన కార్యదర్శి |
| 2 | అనకాపల్లి | దాడి వీరభద్ర రావు | ఎన్నికలు సంఘం మరియు పత్రికా సమావేశాలు సమన్వయ కర్త (కేంద్ర కార్యాలయం) |
| 3 | చోడవరం | బత్తుల తాతయ్య బాబు | అనకాపల్లి పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు |
| 4 | పెదకూరపాడు | కొమ్మాలపాటి శ్రీధర్ | నరసరావుపేట పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు |
| 5 | హిందూపురం | వడ్డె అంజినప్ప | హిందూపురం పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు |
| 6 | మంత్రాలయం | పాలకుర్తి తిక్కారెడ్డి | కర్నూల్ పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు |
| 7 | ఆదోని | కె. మీనాక్షి నాయుడు | రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు |
| 8 | ఉదయగిరి | కంభం విజయరామిరెడ్డి | రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు |
| 9 | కావలి | మాలేపాటి సుబ్బానాయుడు | రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు |
| 10 | సత్తెనపల్లి | కోడెల శివరామకృష్ణ | రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి |
| 11 | ఎస్. కోట | గొంప కృష్ణ | రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి |
| 12 | చిత్తూరు | వెంకిటేల సురేంద్ర కుమార్ | రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి |
| 13 | రైల్వే కోడూరు | కస్తూరి విశ్వనాథ నాయుడు | రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి |
| 14 | మైలవరం | బొమ్మసాని సుబ్బారావు | రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి |
| 15 | విజయవాడ వెస్ట్ | ఎం. ఎస్. బేగ్ | రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి |
| 16 | కాకినాడ సిటీ | సుంకర పావని | రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి |
| 17 | విజయవాడ ఈస్ట్ | బొప్పన భవ కుమార్ | రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి |
| 18 | తిరువూరు | శావల దేవదత్ | రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి |
| 19 | నరసరావుపేట | నల్లపాటి రామచంద్ర ప్రసాద్ | రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి |
| 20 | కదిరి | పి.వి. పవన్ కుమార్ రెడ్డి | రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి |
| 21 | అనకాపల్లి | బుద్ధా నాగ జగదీశ్ | రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి |
| 22 | అనకాపల్లి | దాడి రత్నాకర్ | రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి |
| 23 | గుంటూరు వెస్ట్ | తాడిశెట్టి మురళీమోహన్ | రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి |
| 24 | ఆలూరు | వైకుంఠం శివ ప్రసాద్ | రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి |
| 25 | అనంతపూర్ అర్బన్ | కురుబ బుల్లే శివబాల | రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి |
| 26 | పత్తికొండ | తుగ్గలి నాగేంద్ర | రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి |
| 27 | కడప | సూదా దుర్గా ప్రసాద్ | రాష్ట్ర పార్టీ కార్యదర్శి |
| 28 | కడప | పాన్నోలు రాంప్రసాద్ రెడ్డి | రాష్ట్ర పార్టీ కార్యదర్శి |
| 29 | ఆదోని | ఉమ్మి సలీం | రాష్ట్ర పార్టీ కార్యదర్శి |
| 30 | బనగానపల్లె | కాటసాని చంద్రశేఖర్ రెడ్డి | రాష్ట్ర పార్టీ కార్యదర్శి |
| 31 | బనగానపల్లె | చల్లా విజయ భాస్కర్ రెడ్డి | రాష్ట్ర పార్టీ కార్యదర్శి |
| 32 | కనిగిరి | కోటపాటి జనార్ధన్ | రాష్ట్ర పార్టీ కార్యదర్శి |
| 33 | ఉదయగిరి | మన్నేటి వెంకట్ రెడ్డి | రాష్ట్ర పార్టీ కార్యదర్శి |
| 34 | ఆలూరు | కప్పట్రాళ్ల బొజ్జమ్మ | రాష్ట్ర పార్టీ కార్యదర్శి |
| 35 | ఆదోని | ఉసి శ్రీకాంత్ రెడ్డి | రాష్ట్ర పార్టీ కార్యదర్శి |
| 36 | కదిరి | గాజుల శివరాం ప్రతాప్ | రాష్ట్ర పార్టీ కార్యదర్శి |
| 37 | పి గన్నవరం | బోళ్ల వెంకట కృష్ణ ప్రసాద్ | రాష్ట్ర పార్టీ కార్యదర్శి |
| 38 | మాచర్ల | కళ్ళం రామాంజ రెడ్డి | రాష్ట్ర పార్టీ కార్యదర్శి |
| 39 | మాచర్ల | పంగులూరు అంజయ్య | రాష్ట్ర పార్టీ కార్యదర్శి |
| 40 | కర్నూలు | వేముల సుమన్ చౌదరి | రాష్ట్ర పార్టీ కార్యదర్శి |
| 41 | ఎమ్మిగనూరు | కొంకతి లక్ష్మీనారాయణ | రాష్ట్ర పార్టీ కార్యదర్శి |
| 42 | నర్సీపట్నం | బోలెం ముత్యాలపాప | రాష్ట్ర పార్టీ కార్యదర్శి |
| 43 | ఎస్. కోట | ఇందుకూరి సుబ్బలక్ష్మి | రాష్ట్ర పార్టీ కార్యదర్శి |
| 44 | ఎస్. కోట | రాయవరపు చంద్రశేఖరరావు | రాష్ట్ర పార్టీ కార్యదర్శి |
| 45 | రాజంపేట | ఇడమడకల కుమార్ | రాష్ట్ర పార్టీ కార్యదర్శి |
| 46 | కళ్యాణదుర్గం | దాసరి నరసింహ మూర్తి | రాష్ట్ర పార్టీ కార్యదర్శి |
| 47 | కోడుమూరు | ఆకెపోగు ప్రభాకర్ | కర్నూల్ పార్లమెంట్ పార్టీ ప్రధాన కార్యదర్శి |
| 48 | ఆదోని | గుడిసె ఆది కృష్ణమ్మ | రాష్ట్ర తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి |
| 49 | ఎమ్మిగనూరు | మాచాని సోమనాథ్ | రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి |

# టీడీపీ ఎన్నికల సమన్వయకర్తల, పరిశీలకుల నియామకం

టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు ఆదేశాల ప్రకారం పార్టీ ఎన్నికల సమన్వయకర్తలు, పరిశీకలను నియమించినట్లు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు తెలిపారు. ఆ వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

| సంఖ్య | నియోజకవర్గం | పేరు | హోదా |
|---|---|---|---|
| 1 | అనంతపురం అర్బన్ | వైకుంఠం ప్రభాకర్ చౌదరి | జోన్ 5 ఎన్నికలు సమన్వయకర్త |
| 2 | ఆదోని | బీటీ నాయుడు | కర్నూల్ పార్లమెంట్ ఎన్నికలు సమన్వయకర్త |
| 3 | పాణ్యం | ఏరాసు ప్రతాప్ రెడ్డి | నంద్యాల పార్లమెంట్ ఎన్నికలు సమన్వయకర్త |
| 4 | పెనుకొండ | నిమ్మల క్రిష్టప్ప | అనంతపురం పార్లమెంట్ ఎన్నికలు సమన్వయకర్త |
| 5 | మడకశిర<br>రాయదుర్గం | గుండుమల తిప్పేస్వామి<br>పూల నాగరాజు | హిందూపురం పార్లమెంట్ ఎన్నికలు సమన్వయకర్తలు |
| 6 | కర్నూలు | సోమిశెట్టి వెంకటేశ్వర్లు | ఆలూరు మరియు పత్తికొండ నియోజకవర్గాలు ఎన్నికల పరిశీలకులు |
| 7 | ఎమ్మిగనూరు | డా. సంజీవ కుమార్ | కోడుమూరు మరియు ఎమ్మిగనూరు నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు |
| 8 | పాణ్యం | కె.వి. సుబ్బారెడ్డి | ఆళ్లగడ్డ నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు |
| 9 | విశాఖపట్నం సౌత్ | శీతంరాజు సుధాకర్ | విశాఖపట్నం నార్త్ నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు |
| 10 | కందుకూరు | దివి శివరాం | దెందులూరు నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు |
| 11 | శ్రీకాళహస్తి | ఎస్.సి.వి. నాయుడు | ఆత్మకూరు నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు |
| 12 | సూళ్లూరుపేట | వేనాటి సతీష్ రెడ్డి | ఉదయగిరి నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు |
| 13 | చిలకలూరిపేట | మల్లెల రాజేష్ నాయుడు | గుంటూరు వెస్ట్ నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు |
| 14 | కళ్యాణదుర్గం | దాసరి నరసింహ మూర్తి | పుట్టపర్తి నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు |
| 15 | సంతనూతలపాడు | ముప్పవరపు వీరయ్య చౌదరి | చీరాల నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు |

# టీడీపీ జాతీయ కార్యాలయంలో అంబేద్కర్‌కు నివాళి



రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జన్మదినం సందర్భంగా ఆయనకు టీడీపీ జాతీయ కార్యాలయంలో పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు ఆధ్వర్యంలో టీడీపీ నేతలు నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, మాజీ మంత్రివర్యులు దేవినేని ఉమామహేశ్వర రావు, శాసనమండలి సభ్యులు పరుచూరి అశోక్ బాబు, మాజీ శాసనసభ్యులు తెనాలి శ్రావణ్‌కుమార్, పార్టీ నాయకులు పిల్లి మాణిక్యరావు, మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, షేక్ రఫీ,మన్నవ సుబ్బారావు, కోడూరు అఖిల్, బుచ్చి రాంప్రసాద్, ఏవి రమణ, శంకర్ నాయుడు, మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్రబాబు తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# దళితుల్ని నట్టేట ముంచిన జగన్‌రెడ్డి

## అంబేద్కర్ స్ఫూర్తికి విరుద్ధంగా ఐదేళ్ల పాలన ♦ విరుచుకుపడ్డ ఎన్డీయే కూటమి నేతలు



అమరావతి, చైతన్యరథం: రాజ్యాంగ ఫలాలు అందరికీ అందాలనే, అందరికీ సమాన అవకాశాలు దక్కాలని అంబేద్కర్ ఆశిస్తే, రాష్ట్రంలో జగన్‌రెడ్డి ప్రభుత్వం మాత్రం అందుకు భిన్నంగా దళితులను నట్టేట ముంచిందని ఎన్డీయే కూటమి నేతలు విమర్శించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా జరుపుకుంటున్న ప్రజా విజ్ఞాన దినోత్సవం నేపథ్యంలో రాష్ట్రంలో దళితుల పట్ల జగన్‌రెడ్డి ప్రభుత్వం చేసిన అన్యాయాలను టీడీపీ అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు, బీజేపీ నేత ఆర్‌డి విల్సన్, జనసేన పెదపూడి విజయ్‌కుమార్ వెల్లడించారు. ఆదివారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పిల్లి మాణిక్యరావు మాట్లాడుతూ "ప్రతి పౌరుడికి రాజ్యాంగ ఫలాలు అందాలనేదే అంబేద్కర్ ఆశయం. ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా బతకాలని అంబేద్కర్ కాంక్షించారు. ప్రతి ఒక్కరు రాజకీయ భాగస్వామ్యులవ్వాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోరుకున్నారు. స్వాతంత్రం వచ్చాక రాష్ట్రంలో ఎంతో మంది పాలకులు ఎంతో కొంత దళితులకు మేలు చేశారు. అన్యాయం జరగకుండా చూశారు. అణచివేతకు గురవుతున్నవారిని పైకి తీసుకొచ్చారు. ఆర్థికంగా వెనుకబడినవారిని ఆర్థికంగా ముందుకు తెచ్చారు. రిజర్వేషన్లు అమలు కాని చోట్ల వాటిని సక్రమంగా అమలు చేసి దళితులను ముందుకు తెచ్చారు. కాని జగన్మోహన్ రెడ్డి వచ్చాక ఇతర పాలకులకు భిన్నంగా వ్యవహరించాడు. ఎన్నికలకు ముందు దళితులకు మేలు చేస్తానని చెప్పి వారిని నిండా ముంచాడు. దళితులతో నాకు బంధుత్వం ఉందని 2019లో నమ్మబలికాడు. వారి ఓట్లను కొల్లగొట్టాడు. దళితుల ఓట్లతో గద్దెనెక్కి వారిని అణచివేతకు గురిచేశాడు. చంద్రబాబు పెట్టిన పథకాలన్నింటిని జగన్ తీసేశాడు. దళితులు వెనుకబడి వుంటారు కావున వారికి ప్రత్యేక అవకాశాలు కల్పించాలని రాజ్యాంగం చెబుతోంది. ఈ రాజ్యాంగంలో ఉన్న అవకాశాలను తీసి పడేశారు. దాదాపు 27 పథకాలు గత తెలుగుదేశం ప్రభుత్వం అమలు చేస్తే జగన్ ఆ 27 పథకాలను తీసేశాడు. భూమి కొనుగోలు పథకం కింద టీడీపీ హయాంలో దాదాపు ప్రతి ఒక్కరికి లబ్ది చేకూరిస్తే భూమి కొనుగోలు పథకాన్ని తీసేశారు. ఎన్ఎస్ఎఫ్ డీసీ పథకం కింద దళితులకు కార్లు, ఇన్నోవాలు, ట్రాక్టర్‌లు ఇచ్చి టీడీపీ ప్రభుత్వం వారి జీవనాన్ని మెరుగుపరచింది. టీడీపీ స్టడీ సర్కిళ్లను పెట్టి విద్యను అభివృద్ధి చేసింది. వైసీపీ ప్రభుత్వం వచ్చి వాటిని ఎత్తేసింది. బాగా చదువుకొని విదేశాలకు వెళ్లాలనుకునేవారి ఆశలను అడియాశలు చేశారు. జగన్ మీ బిడ్డ మీ బిడ్డ అంటాడే కాని క్యాన్సర్ గడ్డ అని గుర్తించాలి. అవినాష్ రెడ్డిని నీ బిడ్డగా భావించి కాపాడుకుంటున్నావు. దళితులు మీ బిడ్డలెలా అవుతారు. దమ్ముంటే ఈ పథకాలు తీసేయలేదని చెప్పగలరా?" అని మాణిక్యలరావు ప్రశ్నించారు. బీజేపీ నేత ఆర్‌డి విల్సన్ మాట్లాడుతూ " నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా బీసీలు అని చెప్పుకునే జగన్మోహన్‌రెడ్డి అని చెప్పి వారి ఓట్లు పొంది గద్దెనెక్కారు. నమ్మినవారిని నట్టేట ముంచాడు. నమ్మినవారిని నట్టేట ముంచడమే జగన్ నైజం అది తల్లైనా కావచ్చు, చెల్లైనా కావచ్చు. బంధాలు, అనుబంధాలు ఏవీ చూడరు. దళితులు పూర్తిగా నమ్మి మోసపోయారు. ఢిల్లీ నుంచి వచ్చే నిధులు డైవర్ట్ చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్. ఏ ముఖ్యమంత్రి ఇలా చేయలేదు. ఎన్ఎస్ఎఫ్ డీసీల ద్వారా భూమి కొనుగోలు పథకాన్ని నీరుగార్చారు" అని ధ్వజమెత్తారు.

జనసేన నేత పెదపూడి విజయ్‌కుమార్ మాట్లాడుతూ "అంబేద్కర్‌పై ప్రేమ, గౌరవం ఉన్నట్లు వైసీపీ నాయకులు నటిస్తున్నారు. అంబేద్కర్ పై అత్యంత ప్రేమ ఉన్నట్లు సాక్షి మీడియాలో వేసుకుంటారు. బాబాసాహెబ్ అంబేద్కర్ పై వైసీపీ నాయకులకు కొంచెం కూడా గౌరవం లేదు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు పరిచారు. జగన్ దళితుల జీవితాలతో చెలగాటమాడాడు. గత ప్రభుత్వాలు అందించిన సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేశారు. ఎస్సీ కార్పొరేషన్ నిధులను దారి మళ్లించారు. రాజధానిని మూడు ముక్కలు చేశారు. కార్పొరేషన్ కార్యాలయాల్లో కూర్చోవడానికి కుర్చీలు లేవు, నిధులు లేవు. మరి ఎందుకీ కార్పొరేషన్లు? ఎవరిని ఉద్ధరించడానికి? మాదిగలపై సపరేటుగా ప్రేమ ఉన్నట్లు నటించారు. పవన్ కల్యాణ్ రెల్లి కులస్థుల గురించి మాట్లాడగానే ఎక్కడ రెల్లి కులస్థులు పవన్ వైపు వెళ్లిపోతారో అని జగన్ రెల్లి కార్పొరేషన్ ప్రకటించి వారికి పైసా నిధులివ్వలేదు. వారి అభివృద్ధి కోసం ఏం నిధులిచ్చారో చెప్పాలి" అని విజయ్ కుమార్ డిమాండ్ చేశారు.

## ఎన్ఐఏ అదుపులో బెంగళూర్ బ్లాస్ట్ నిందితులు




బెంగళూర్: బెంగళూరులోని రామేశ్వరం కెఫే బాంబు పేలుడు కేసులో ఇద్దరు కీలక నిందితులను జాతీయ విచారణ సంస్థ ఇటీవల అరెస్టు చేసిన విషయం తెలిసిందే. అయితే, మార్చి 1న చోటుచేసుకున్న ఆ ఘటన అనంతరం పారిపోయిన నిందితులు... నెలన్నర రోజులుగా వివిధ రాష్ట్రాల్లో తప్పించుకు తిరిగారు. ఈ క్రమంలో 35 సిమ్‌లు, ఫేక్ ఆధార్, డ్రైవింగ్ లైసెన్సులతో దర్యాప్తు సంస్థలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారు. అయినప్పటికీ చివరకు ఓ సెల్‌ఫోన్‌ను రిపేర్‌కు ఇచ్చి పోలీసులకు దొరికిపోవడం గమనార్హం. కోల్‌కతాలో అరెస్టైన ముసావిర్ హుస్సేన్ షాజిబ్, అబ్దుల్ మథీన్ అహ్మద్ తాహాలను ఎన్ఐఏ కీలక నిందితులుగా అనుమానిస్తోంది. దాడి తర్వాత ఈ ఇద్దరు నిందితులు అనేక రాష్ట్రాలు తిరుగుతూ చివరకు పశ్చిమ బెంగాల్ చేరుకున్నారు. ఈ క్రమంలో అనేక హోటళ్లలో తలదాచుకున్నారు. సెల్‌ఫోన్లను తరచూ మార్చిన నిందితులు దాదాపు 85 సిమ్ కార్డులు వాడారు. కోల్‌కతాలోని ఎస్ప్లనేడ్ ప్రాంతంలో కొన్నిరోజులు బసచేశారు. ఈ క్రమంలో ఓ నిందితుడి సెల్‌ఫోన్‌లో సమస్య తలెత్తింది. దాంతో అక్కడి చాంద్‌నీ చౌక్ మార్కెట్లోని ఓ దుకాణంలో రిపేర్‌కు ఇచ్చారు. ఫోన్‌లో మాత్రం సిమ్‌కార్డులు లేవు. మైక్రోఫోన్‌లో ఏదైనా సమస్య ఉందా? అని తెలుసుకుందామనుకున్న దుకాణం యజమాని... అతడి దగ్గరున్న ఓ సిమ్ కార్డును అందులో పెట్టి చూశాడు. అదే నిందితులను పట్టించేందుకు మార్గం చూపింది. ఆ సాయంత్రం నిందితుడు వచ్చి ఫోన్ అడిగినప్పటికీ.. ఇంకా రిపేర్ కాలేదని, మరునటి రోజు రావాలని చెప్పడంతో వెనుదిరిగి పోయాడు. అప్పటికే నిందుతుల ఫోన్‌ను ట్రాక్ చేస్తున్న పోలీసులు... ఆ మొబైల్‌లో వేసిన సిమ్‌కార్డు సిగ్నల్స్‌తో అప్రమత్తమయ్యారు. ఫోన్ ఐఎంఈఐ నంబరు ఆధారంగా ఫోన్ అచూకీ కనుగొన్నారు. మొబైల్ షాప్‌నకు చేరుకున్న దర్యాప్తు అధికారులు... యజమాని స్టేట్‌మెంట్ రికార్డు చేసుకున్నారు. అందులో ఒకరు పెట్టుకున్న క్యాప్ కూడా వారి ఆచూకీ గుర్తించేందుకు దోహదపడినట్లు తెలిసింది. చివరకు కోల్‌కతా శివారులోని దిఘా ప్రాంతంలోని ఓ హోటల్‌లో ఉన్న ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. ప్రస్తుతం ఎన్ఐఏ కస్టడీలో ఉన్నారు



### వాలంటీర్లతో వైకాపా అభ్యర్థి సమావేశం...

## పార్వతీపురంలో ఉద్రిక్తత

పార్వతీపురం: పార్వతీపురంలో వైకాపా అభ్యర్థి జోగారావు తన నివాసంలో వాలంటీర్లతో రహస్య సమావేశం నిర్వహించారు. విషయం తెలిసి తెదేపా అభ్యర్థి విజయ్‌చంద్ర... జోగారావు ఇంటికి వెళ్లారు. తెదేపా శ్రేణుల రాకను గమనించిన వాలంటీర్లు అక్కడి నుంచి పరారయ్యారు. విజయ్‌చంద్ర, ఆయన అనుచరులను వైకాపా శ్రేణులు అడ్డుకోవడంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. వాలంటీర్లు పారిపోతుండగా తెదేపా కార్యకర్తలు వీడియో తీయడంతో వారి ఫోన్లను వైకాపా నాయకులు లాక్కున్నారు. విజయ్‌చంద్ర కారును అడ్డుకోవడంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణం ఏర్పడింది. సమాచారం తెలుసుకుని ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు ఇరువర్గాలను సముదాయించారు. వైకాపా నాయకులు లాక్కున్న ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.

## వీఐపీ భద్రతలో వరుస వైఫల్యాలపై ఈసీ ఆరా

అమరావతి: సీఎం జగన్‌పై రాయి దాడి ఘటనపై కేంద్ర ఎన్నికల సంఘం ఆరా తీసింది. ఘటనకు సంబంధించి వివరాలు కోరినట్లు సమాచారం. వీఐపీల భద్రతలో వరుస వైఫల్యాలపై కేంద్రం ఎన్నికల సంఘం దృష్టి సారించినట్లు తెలుస్తోంది. చిలకలూరిపేటలో ప్రధాని సభ, సీఎం రోడ్ షోలో భద్రతా వైఫల్యంపై ప్రశ్నలు సంధించినట్లు తెలుస్తోంది. రాజకీయ హింసాత్మక ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఈసీ సూచించింది. ప్రధాని సభలో భద్రతా వైఫల్యంపై ఇప్పటికే ఐజీ, ఎస్పీపై బదిలీ వేటు పడిన విషయం తెలిసిందే. జగన్ రోడ్ షోలో భద్రతా వైఫల్యంపై అధికారులపై చర్యలు తీసుకునే అవకాశమున్నట్టు తెలుస్తోంది. రాయి దాడి ఘటనపై విజయవాడ సీపీ... ఈసీకి నివేదిక సమర్పించారు. దర్యాప్తనకు 20 మంది సిబ్బందితో ఆరు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశామని, టాస్క్‌ఫోర్స్ ఆధ్వర్యంలో దర్యాప్తు జరుగుతోందని పేర్కొన్నారు. ఘటనా స్థలంలో సీసీ ఫుటేజీ పరిశీలించిన పోలీసులు... సెల్ టవర్ డేటాను కూడా సేకరిస్తున్నారు.



పుణ్యభూమి నా దేశం నమో నమామి

## సంపాదకీయం

### డ్రామా ధమాల్!

[illegible]

## మాటకు మాట

బతుకులు మార్చిన వాడే నిజమైన నాయకుడు: మంగళగిరి బస్సు యాత్రలో జగన్





[illegible]



# ఊకదంపుడు ఉపన్యాసాలు తప్ప..

# ఉద్ధరించిందేమిటి!?

[illegible]

-నీరుకొండ ప్రసాద్

[illegible]

# అర మీసం తీయించుకోవడానికి సిద్ధంగా ఉండు.. ప్రకాష్ రెడ్డి

**- ఓటమి భయంతో జగన్ రాళ్ల దాడి డ్రామాకు తెర లేపారు**
**- బీసీలను చంపినప్పుడు ఎక్కడికి వెళ్లారు... వైసీపీ నాయకులంతా**
**- కనగానపల్లి జయహో బీసీ సభలో పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్**
**- 300 మంది వైసీపీ కీలక నాయకులు టీడీపీలోకి చేరిక**



రాప్తాడు చైతన్యరథం: రాప్తాడులో ఓడిపోతే.. అర మీసం తీయించుకుంటానని సవాల్ చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి దానికి సిద్ధంగా ఉండాలని మాజీ మంత్రి పరిటాల సునీత, ధర్మవరం నియోజవర్గ ఇన్‌ఛార్జి శ్రీరామ్ సూచించారు. కనగానపల్లి మండల కేంద్రంలో జయహో బీసీ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన పరిటాల సునీత, శ్రీరామ్‌కు స్థానిక బీసీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. భారీ ఊరేగింపు నిర్వహించారు. దీంతో కనగానపల్లిలో ఒక సందడి వాతావరణం నెలకొంది. సభ ప్రారంభంకు ముందు అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సభను ప్రారంభించారు. కనగానపల్లి పంచాయతీ వైకాపా సర్పంచ్ బోయ రామకృష్ణ తన శ్రేయోభిలాషులు, అనుచరులు 150 కుటుంబాల నుంచి 300 మందితో కలసి తెలుగుదేశం పార్టీలోకి చేరారు. పరిటాల సునీత, శ్రీరామ్ వీరికి కండువాలు వేసి సాదరంగా ఆహ్వానం పలికారు. ఈసందర్భంగా సునీత మాట్లాడుతూ నిన్నటి వరకు గెలుస్తానని ప్రగల్భాలు పలికిన ప్రకాష్ రెడ్డి ఇప్పుడు తన సొంత పార్టీ నాయకుల్ని కాపాడుకోలేకపోతున్నారు. అన్ని మండలాల్లో చేరికలు చూసి ఎమ్మెల్యే సోదరులకు వణుకు పుట్టిందన్నారు. బీసీలపై దాడులు చేసి.. ఇప్పుడు ఓట్ల కోసం మళ్లీ బీసీల జపం చేస్తున్నారని సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీలోకి చేరిన నాయకులంతా టీడీపీ విజయానికి కృషి చేయాలన్నారు. గెలుపు ఎప్పుడో ఖరారైందని.. కానీ మీరిచ్చే భారీ మెజార్టీ చూసి ప్రకాష్ రెడ్డి మోహం కూడా చూపించలేని పరిస్థితి ఉండాలన్నారు. మరోవైపు శ్రీరామ్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఓడితే అర మీసం తీయించుకుంటానన్న మాటలు గుర్తున్నాయా ప్రకాష్ రెడ్డి అని ప్రశ్నించారు. ఇక నీ కథ ముగిసిందని.. అరగుండు, అర మీసంతో నియోజకవర్గం విడిచి వెళ్లడానికి సిద్ధంగా ఉండు అంటూ సూచించారు. తెల్ల చొక్క వెనుక బొక్కల బనియన్ వేసుకున్నానని కల్లబొల్లి మాటలు చెప్పి.. ఎన్నికల్లో గెలిచావని ఆ తర్వాత సామాన్య ప్రజలతో పాటు మీ పార్టీ నాయకులు, కార్యకర్తల్ని సైతం ఇబ్బందులకు గురి చేశావన్నారు. నీ ఓటమి కోసం ప్రజలతో పాటు మీ పార్టీ నాయకులు కూడా ఎదురు చూస్తున్నారని శ్రీరామ్ అన్నారు. బీసీలను అడుగడుగునా మోసం చేసిన ఈ ప్రభుత్వానికి వారే బుద్ధి చెబుతారన్నారు.

**అప్పుడు కోడికత్తి.. ఇప్పుడు రాయి డ్రామాలు**

2019 ఎన్నికల ముందు కోడికత్తితో దాడి చేశారని సానుభూతి డ్రామాలు ఆడిన సీఎం జగన్ ఈసారి...రాళ్ల దాడి పేరుతో ఇంకో డ్రామాకు తెరలేపారని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. జగన్ రెడ్డి చేపట్టిన ఎన్నికల ప్రచారంలో తీవ్ర ప్రజా వ్యతిరేకత వ్యక్తం కావడంతో విజయవాడలో ఈ డ్రామాకు తెరలేపారన్నారు. నాలుగు రోజుల్లో సంచలనమైన సంఘటన జరుగుతుందని.. ఎన్నికల మూడ్ ను మార్చేస్తుందంటూ వైసీపీ నేత అవుతు శ్రీధర్ రెడ్డి చెప్పిన నాలగవ రోజే ఈ గులకరాయి సంఘటన జరగడం ఏంటని ప్రశ్నించారు. రాత్రి 7గంటల నుంచి కరెంటు తీసేయడం.. 8.10కి దాడి ఘటన అంటూ ప్రచారం చేయటం.. ఇవన్నీ అనుమానాలకు దారి తీస్తున్నాయన్నారు. ఒక వేళ నిజంగా దాడి జరిగితే.. వైసిపి కార్యకర్తలు, పోలీసులు అక్కడే ఉన్నారు కదా.. నిందితుడిని ఎందుకు పట్టుకోలేక పోయారన్నారు. ఇదంతా చూస్తుంటే ఈ దాడి చేయిం చుకున్నది మీరేనని స్పష్టంగా అర్థమవుతోందన్నారు. క్యాట్ బాల్తో దాడి జరిగితే సరిగ్గా ఎలా కనుబొమ్మపై తగులు తుందని.. ఇవన్నీ నమ్మడానికి ప్రజలు అమాయకులు కాదన్నారు. మీ డ్రామాలను ప్రజలు నమ్మే రోజులు పోయాయని.. మీకు గుణపాఠం చెప్పడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారని సునీత అన్నారు.

## అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తా: ప్రశాంతి రెడ్డి



కోవూరు చైతన్యరథం: అభివృద్ధి లక్ష్యంగా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తానని, నియోజకవర్గంలోని పల్లెలను పట్టణాలగా తీర్చిదిద్దుతానని, కోవూరు నియోజకవర్గాన్ని వివాద రహిత అవినీతి రహిత నియోజకవర్గంగా చేసి ప్రజలకు అందిస్తానని కోవూరు నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి వేమి రెడ్డి ప్రశాంత్ రెడ్డి చెప్పారు. ఆమె ఆదివారం నాదు విడవలూరు మండలం గాదేలదిన్నె గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేను వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రజలకు సేవ చేసే అందుకే ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చామన్నారు. తాము ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామన్నారు. ఇతరులు చెప్పే మాటలు విని అపోహలకు పోవద్దన్నారు. చెప్పుడు మాటలు వినకుండా తనను కోవూరు ఎమ్మెల్యేగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని నెల్లూరు ఎంపీగా రాబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా టిడిపి జాతీయ ప్రతినిధి పోలంరెడ్డి దినేష్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో అభివృద్ధి శూన్యం అన్నారు. కోవూరు నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి అంతా టిడిపి పాలనలోనే జరిగింది అని ఆయన తెలిపారు. మే 13న జరిగే ఎన్నికల్లో అన్ని ఆలోచించి సైకిల్ గుర్తుపై ఓటు వేసి ప్రశాంతి రెడ్డిని కోవూరు ఎమ్మెల్యేగా ప్రభాకర్ రెడ్డిని నెల్లూరు పార్లమెంటు సభ్యులుగా గెలిపించాలని ఆయన కోరారు.

### ముఖ్యగమనిక

తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది పేర్కొన్న ఫోన్‌నెంబర్‌కు వాట్సయాప్. లేదా ఈ-మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసిన ఫోన్ నెంబర్ +91 9618727040, ఈ మెయిల్ ఐడి cmews.tdp@gmail.com

## అంబేద్కర్‌కు ఘనంగా నివాళర్పించిన మాగుంట

కనిగిరి చైతన్యరథం: కనిగిరి నియోజకవర్గం కనిగిరి పట్టణంలో ఆదివారం అమరావతి గ్రౌండ్స్ లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి ఒంగోలు టిడిపి, జనసేన, బిజెపి పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి, కనిగిరి టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. భారత రాజ్యాంగ నిర్మాత, అణగారిన వర్గాల హక్కుల కోసం, ఆధునిక భారతదేశం కోసం, అలుపెరుగని పోరాటం చేసిన ఆర్థికవేత్త, రాజకీయవేత్త, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయం అని మాగుంట శ్రీనివాసులు




రెడ్డి, డాక్టర్ ఉగ్ర నరసింహ రెడ్డి కొనియాడారు. భారతదేశ రాజ్యాంగాన్ని ప్రపంచ దేశాలు సైతం హర్షించే విధంగా రాజ్యాంగాన్ని నియమించారని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను, ఆశయాలను సమాజంలో ఆదర్శంగా తీసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని మాగుంట శ్రీనివాసులు రెడ్డి, డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి పేర్కొన్నారు.

## ఓటమి భయంతోనే గులకరాయి డ్రామా: నరసింహ యాదవ్

**మంత్రులకు చేతనైతే దాడి చేసిన వాడిని పట్టుకోకుండా చంద్రబాబుపై ఏడుపెందుకో ?**



తిరుపతి చైతన్యరథం: ఓటమి భయంతోనే గులకరాయి డ్రామా అని తిరుపతి పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు నరసింహ యాదవ్ అన్నారు. తిరుపతి ప్రెస్ క్లబ్‌లో నరసింహ యాదవ్ మాట్లాడుతూ..సీఎంకే రక్షణ కల్పించలేని సీఎస్, డీజీపీ, ఇంటెలిజెన్స్ చీఫ్‌ను ఈసీ తక్షణ మే విధుల నుంచి తప్పించాలి అని అన్నారు. జగన్మో హన్ రెడ్డిపై దాడిని ఖండిస్తున్నాం..కానీ డ్రామా లను మేం ఖండించలేం రాత్రి నుంచి ఇప్పటి వరకు ప్రతిక్షణం మంత్రులు, వైసీపీ నేతలు ఇది చంద్రబాబు నాయుడు కుట్ర, ప్రతిపక్షాల కుట్ర అనడం విడ్డూరంగా ఉంది చేతనైతే దాడి చేసిన వాడిని పట్టుకుని చర్యలు తీసుకోండి తిరుపతిలో చంద్రబాబుపై దాడి చేస్తే ఇంతవరకు ఆ కేసు ఏమైందో చెప్పే నాధుడు లేడు మీరే దాడి చేసు కుని మీరే ధర్నాలు చేస్తారా సిగ్గుండాలి తిరు పతి లో భూమన కరుణాకర్ రెడ్డి అనుచరులు చంద్ర బాబు పవన్ కళ్యాణ్ ఫ్లెక్సీలు పెట్టుకొని చెప్పుల తో కొట్టడం సిగ్గుమాలిన చర్య మీ డ్రామాలు ఆపకపోతే మేము కూడా తగిన రీతిలో సమాధా నం చెబుతాం జగన్మోహన్ రెడ్డి మొదటి నుంచి ఫేక్ ప్రచారాలతో బతికేస్తున్నాడు అభి వృద్ధి చేయడం చేతకా ఏమి చేసామో చెప్పుకోలేకనే ఈ డ్రామాలన్నీ వైసీపీ నేతలు ఆడుతున్నారు. వైసీపీ అంటేనే ఫేక్ ప్రచారాలు, దొంగ ఓట్లు, హత్యలు మీరు ఎన్ని నాటకాలు ఆడిన ఈసారి మిమ్మల్ని ప్రజలు ఓడిస్తారని ఆయన అన్నారు.

తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవినాయుడు మాట్లాడుతూ.. అసలు జగన్మో హన్ రెడ్డికి ఏమైంది మేం కూడా సూటిగా ప్రశ్ని స్తున్నాం నిజంగా గాయమైందా గీసుకుందా కోసుకుందా మరి ఆ రాయి ఎక్కడ బుల్లెట్ ఎక్కడ గన్నెక్కడ కాల్చిన వ్యక్తి ఎక్కడ మేము కూడా అడుగుతున్నాం ఈ ప్రభుత్వాన్ని సీఎంపై దాడి జరుగుతుంటే మీ డీజీపీ ఏం చేస్తున్నారు. మీ ఇంటెలిజెన్స్ చీఫ్ ఏం చేస్తున్నారు. చీఫ్ సెక్ర టరీ ఏం చేస్తున్నారు. వారిపై చర్యలు తీసుకోండి మేం మొదటి నుంచి చెబుతూనే ఉన్నాం. ఆ అధి కారులు చేతకానివాళ్లని, మీ కాళ్ల కింద నలిగి పోతున్నారని ఎన్నికల కమిషన్ దృష్టికి కూడా తీసుకెళ్లాం ఒక మీటింగ్‌లో ముఖ్యమంత్రిని కాపాడలేని అధికారులు రాష్ట్ర ప్రజలను ఏం కాపాడుతారు చంద్రబాబు నాయుడు కుట్ర అని హోంమంత్రి కూడా మాట్లాడటం విడ్డూరంగా ఉంది అని అన్నారు. ఈ సందర్భంగా తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి కంకణాల రజనీకాంత్ నాయుడు, తిరుపతి పార్లమెంట్ తెలుగ యువత పార్లమెంట్ అధ్యక్షులు కృష్ణ యాదవ్ మాట్లాడుతూ.. సిఎంపై జరిగిన దాడికి టిడిపికి సంబంధం లేదు సీఎంపై దాడి జరుగు తుందని నాలుగు రోజుల ముందే వైసిపి సోషల్ మీడియాలో ఎలా వచ్చింది దాడికి ముందు విద్యుత్ సరఫరా ఎందుకు ఆగిపోయింది సిఎం సెక్యూరిటీ ఏం చేస్తున్నారు అసలు నిజంగా రాయితోనే దాడి జరిగిందా...? సీఎంపై జరిగిన దాడిపై సిబిఐ విచారణ జరిపించాలి సిఎంను కా పాడలేని డిజిపి ఒక్క నిమిషం కూడా కొనసాగే అర్హత లేదు డిజిపిని, ఇంటెలిజెన్స్ చీఫ్ ను వెంటనే తొలగించాలి చంద్రబాబుపై దాడి చేస్తేనే ఇంతవరకు చర్యలు తీసుకోలేదు అని వారు ప్రశ్నించారు. ఈ విలేకరుల సమావేశంలో తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి తోట వాసు, నియోజవర్గ తెలుగు యువత అధ్యక్షులు కరణం సందీప్, శ్రీనివాస్ యాదవ్, రంజిత్ నాయుడు, శ్రీరామ్ బాబి, నాగరాజా, గణేష్, గోపి, దిలీప్ రాయల్ తదితరులు పాల్గొన్నారు.

# వాడవాడలా ఘనంగా అంబేద్కర్ జయంతోత్సవాలు

## అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వేగుళ్ళ



మండపేటలో.. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలు నెరవేర్చే కూటమి అధికారంలోకి రావడం ఖాయమని శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వర రావు పేర్కొన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను టీడీపీ శ్రేణులు ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం మండపేట పట్టణంలో పలుచోట్ల నిర్వహించిన అంబేద్కర్ జయంతి కార్యక్రమాలకు శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ చుండ్రు వర ప్రకాష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కరాచి సెంటర్ నందు ఉన్న అంబేద్కర్ విగ్రహానికి, 7, 8 వార్డుల టీడీపీ ఇన్ చార్జ్ లు చాపల వీరబాబు, పెందుర్తి ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో రెండు చోట్ల ఉన్న అంబే ద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అందరికీ స్వీట్లు పంచారు. మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దూలి జయరాజు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంపై మండిపడ్డారు. రాష్ట్రంలో దళితులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. తొలుత 11వ వార్డు న్యూ కాలనీలోను, పదో వార్డు హరిజనపేటల్లో ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు ఎమ్మెల్యే వేగుళ్ళ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.



## దామచర్ల ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

ఒంగోలులో.. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఒంగోలు నగరంలో ఆయన కార్యాలయం నందు అంబేద్కర్ చిత్రపటానికి, ఒంగోలు నగరంలోని హెచ్‌సీఎం వద్ద అంబేద్కర్ విగ్రహానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి దామచర్ల జనార్దన్, పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డి, జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జనార్దన్ మాట్లాడుతూ...
ప్రపంచ మేధావి రాజ్యాంగ రచయిత భారతదేశంలో దళిత వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేసిన అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులర్పిస్తూ ఆయన ఆశయాలను కొనసాగిస్తామని ఆయన స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లి రాబోయే రోజుల్లో అందరం కలిసి సమ సమాజ నిర్మాణం కోసం పోరాడతామని జనార్దన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, దళిత నాయకులు పాల్గొన్నారు.



## భారతదేశ పురోగమనానికి కృషి చేసిన గొప్ప సంస్కరణవాది అంబేద్కర్ : వసంత కృష్ణప్రసాద్

మైలవరంలో.. భారతదేశ పురోగమనానికి కృషి చేసిన గొప్ప సంస్కరణవాది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని మైలవరం తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్133వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఇబ్రహీంపట్నం మండలంతో పాటు కొండపల్లి మున్సిపాలిటీలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జనసేన పార్టీ మైలవరం నియోజకవర్గ ఇన్చార్జి అక్కల రామ్మోహన్రావు (గాంధీ), చెరుకుమల్లి సురేష్, బీజేపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14న జన్మించారు. అణగారిన వర్గాలకు ఆశా జీవి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. సాంఘిక సమానత్వం కోసం అహర్నిశలు శ్రమించిన నిత్య కృషీవలుడాయన. రిపబ్లిక్ ఆఫ్ ఇండియాకు మూల పురుషుడాయన. డా.బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగ శిల్పిగా, ప్రజాస్వామ్య పరిరక్షకునిగా, సంఘసంస్కర్తగా, మహామేధావిగా విఖ్యాతుడైన డాక్టర్ భీమ్రావ్ అంబేద్కర్ బాల్యంలోనే బాధలకు, అవమానాలకు గురయ్యారు. బీదరికాన్ని ఎదుర్కొంటూ స్వయంకృషితో, స్వీయప్రతిభతో ఉన్నత స్థానానికి ఎదిగారు. అస్పృశ్యతా నివారణ కోసం, నిమ్న జాతుల హక్కుల కోసం పోరాటం సాగించిన ఆయన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత భారత రాజ్యాంగాన్ని రచించారు. నిరంతర కృషితో సాగిన ఆయన జీవితం ఉద్యమాలకు ఊపిరి పోసింది. ముఖ్యంగా సాంఘిక సంస్కరణలకు, సమ సమాజ స్థాపనకు ఆయన ఊపిరిపోశారు. మేధావిగా, సంఘసంస్కర్తగా, న్యాయశాస్త్రవేత్తగా, కీర్తిగాంచిన డాక్టర్ భీమ్ రావ్ అంబేద్కర్ అట్టడుగు, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ చేసిన సేవలు, త్యాగాలు అమూల్యమైనవి. అంబేద్కర్ ఆశయాల సాధన కోసం నిరంతరం ఆయన్ని సేవించడమే మనం ఆయనకు ఇచ్చే ఘన నివాళి. జోహార్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అంటూ నినాదాలు చేశారు.

## అంబేద్కర్‌కు ఘన నివాళి : యార్లగడ్డ



గన్నవరంలో.. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా.. గన్నవరం మండలం చిన్న ఆవుటపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి గన్నవరం నియోజకవర్గ టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షులు చల్లా దేవిడ్ రాజు, మాజీ సర్పంచి సరిహద్దు ప్రభాకర్ రావు, కార్యదర్శి పరేమి అజయ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు జాస్తి వెంకటేశ్వరరావు, కార్యదర్శి బోడపాటి రవి కుమార్, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు మేడేపల్లి రమ, యువ నాయకులు కాటమల వెంకట్, గ్రామ పార్టీ సభ్యులు అబ్బూరి రమేష్, సరిహద్దు వెంకయ్య, బూత్ ఏజెంట్ సుధం శ్రీను, సరిహద్దు వెంకటేశ్వర రావు, తమలం సాయి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



## అన్నివర్గాల వారికి సమాన అవకాశాలు రావాలని రాజ్యాంగాన్ని రచించిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ : షేక్ అబ్దుల్ అజీజ్

నెల్లూరులో.. అన్నివర్గాల వారికి సమాన అవకాశాలు రావాలని రాజ్యాంగాన్ని రచించిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని షేక్. అబ్దుల్ అజీజ్, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత భారత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని నెల్లూరు నగరంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నెల్లూరు నగర నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు అరవ కిషోర్ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు.

కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, మాజీ శాసన సభ్యులు కంభం విజయరామి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాణాసంచా కాల్చి ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించి కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ....130 సంవత్సరాలు గడిచినా ఒక సామాన్య వ్యక్తి అయిన బాబా సాహెబ్ అంబేద్కర్ ఇన్ని కొట్లాది మంది హృదయాల్లో ఉన్నాడంటే అందుకు కారణం ఆయనలో ఉన్న నిశ్వర్ధమేనని అన్నారు.

ప్రజలందరూ బాగుపడాలి, ప్రతి వర్గానికి అవకాశాలు రావాలి, చదువులో, ఉద్యోగాల్లో, వ్యాపారాల్లో అందరికీ సమాన అవకాశాలు రావాలని రాజ్యాంగాన్ని రచించిన గొప్ప వ్యక్తి బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. చదువుతో నైపుణ్యంతో అందరం బాబాసాహెబ్ అంబేద్కర్ లా తయారు అవ్వచ్చు అని అనేక దేశాల్లో డాక్టరేట్లు చేసి ఉన్నత చదువులు చదివిన వ్యక్తిన బాబాసాహెబ్ అంబేద్కర్ అని అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ తెచ్చిన రాజ్యాంగాన్ని మార్చే కుట్రలు జరుగుతున్నాయని, అందరూ మేలుకోవాలని కలిసి పోరాడాలని పిలుపునిచ్చారు.



## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు: బండారు సంజీవ్

కొత్తపేటలో..డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని పురష్కరించుకుని కొత్తపేట నియోజకవర్గంలో ఘనంగా నివాళుల కార్యక్రమాలు జరిగాయి. కొత్తపేట,రావులపాలెం, ఆత్రేయపరం మండలాలలో జరిగిన జయంతి వేడుకలలో నియోజకవర్గ తెలుగుదేశం,జనసేన,భాజపా కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు సత్యానందరావు తనయుడు సంజీవ్ పాల్గొన్నారు. అంబేద్కర్ విగ్రహాలకు కూటమి నాయకులు,కార్యకర్తలతో కలసి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.



## భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి వేడుకలు

మాడుగులో.. భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ భారతదేశ బడుగు బలహీన వర్గాల అశా జ్యోతి అన్నారు. అణగారిన వర్గాల అరాధ్య దేవుడు అంబేద్కర్ అని అన్నారు. కె.కోటపాడు మండలం చౌడువాడ గ్రామంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహనీయుని విగ్రహానికి టిడిపి-జనసేన-బిజెపి మాడుగుల అసెంబ్లీ నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి పైలా ప్రసాదరావు,అనకాపల్లి బీజేపీ అభ్యర్థి సి.ఎం.రమేష్ సోదరులు సి.ఎం.సురేష్ నాయుడు పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా సురేష్ నాయుడు ప్రసాదరావు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ భారతదేశ బడుగు బలహీన వర్గాల అశా జ్యోతి అన్నారు. అణగారిన వర్గాల ఆరాధ్య దేవుడు అంబేద్కర్ అని అన్నారు. ప్రసాదరావు మాట్లాడుతూ.. అంబేద్కర్ ఆశయాల సాధనకు అందరం కృషి చేసి ఆదర్శంగా నిలవాలని ప్రసాదరావు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా దళిత నాయకులు డి.బోస్, నాయకులు పారుపల్లి సోమేశ్,అనకాపల్లి అనిత, బి.ప్రేమ్ కుమార్,కె.శివ గణేష్, ఎ.విజయ్ కుమార్, సర్పంచ్ దాడి ఎరుకునాయుడు, ఉప సర్పంచ్ నారంశెట్టి రమణ, టిడిపి మండల అధ్యక్షుడు రొంగలి మహేష్,మాజీ అధ్యక్షుడు సబ్బవరపు రామునాయుడు, మండల జనసేన అధ్యక్షుడు బాలిబోయిన సంతోష్, క్లస్టర్ ఇంచార్జి కన్నూరు సూర్యనారాయణ, మొల్లి గోవింద,గ్రామ టీడీపీ అధ్యక్షుడు చల్లపల్లి శ్రీను, జనసేన నాయకులు కుంచా అంజి, కుంచా మణికంఠ,కొమార ఈశ్వరరావు, మేడిచర్ల ఎంపిటిసి మాజీ సభ్యుడు పూడి నారాయణమూర్తి, టిడిపి నాయకులు పూడి శ్రీను, , బండారు నరసింహనాయుడు,వెలగల పైడం నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ ఆశయ సాధనకు తెలుగుదేశం కృషి..!

- ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ తమ్ముడు కాకర్ల సునీల్..!

వింజమూరులో.. ప్రజలందరూ సమాన హక్కులతో సంతోషముగా జీవించాలన్న అంబేద్కర్ ఆశయ సాధనకు తెలుగుదేశం కృషి చేస్తుందని ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ తమ్ముడు కాకర్ల సునీల్ పేర్కొన్నారు. అణగారిన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్133 వ జయంతిని పురస్కరించుకుని, ఆదివారం ఉదయం వింజమూరు మండల కేంద్రంలోని తెలుగుదేశం ప్రధాన పార్టీ కార్యాలయం నందు జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు ఓబులాపురం ప్రసన్న కుమార్ సమక్షంలో కాకర్ల సునీల్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.
ఈ సందర్భంగా కాకర్ల సునీల్ మాట్లాడుతూ భారతావని మదిలో చిరస్థాయిగా నిలిచిపోయే గొప్ప మహనీయుడు, రాజనీతిజ్ఞుడు అంబేద్కర్ అని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రపంచదేశాల్లో భారతదేశ ఖ్యాతిని ఇనుమడింపజేసేలా గొప్ప రాజ్యాంగాన్ని మనకు అందించిన గొప్ప మేధావి అంబేద్కర్ అని కొనియాడారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశ ప్రజలందరూ అన్ని హక్కులతో స్వేచ్ఛగా జీవించడానికి ప్రధాన కారణం అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగమేనని ఆయన స్పష్టం చేశారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా మతాలు, కులాలు, జాతి, లింగ వివక్ష లేకుండా మొట్టమొదటిసారిగా మన దేశంలోనే 1950లో ప్రతి ఒక్కరికి రాజ్యాంగం ద్వారా ఓటు హక్కు కల్పించిన గొప్ప దార్శనీకుడు అంబేద్కర్ అని అన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి నిర్వహించుకోవడం మనందరికి ఎంతో గర్వకారణం అని ఈ సందర్భంగా కాకర్ల పేర్కొన్నారు.

# అమరావతి అభివృద్ధి కావాలంటే సైకిల్‌కే ఓటు

**– 4వ డివిజన్ కాలనీ వాసులతో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్**



**విజయవాడ తూర్పు (చైతన్యరథం):** అమరావతిని అభివృద్ధి చేసుకుని అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలంటే వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకి ఓటు వేసి చంద్రబాబునాయుడిని ముఖ్యమంత్రిని చేసుకుందామని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. రాష్ట్రం గంజాయి వనంగా మారాలంటే మీ ఇష్టం వచ్చిన పార్టీకి ఓటు వేయవచ్చునని అన్నారు.

తూర్పు నియోజకవర్గ పరిధిలోని 4వ డివిజన్ కాలనీవాసులతో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ ఆదివారం ఉదయం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యేగా తనకు, ఎంపీగా పోటీ చేస్తున్న కేశినేని శివనాథ్ (చిన్ని)కి సైకిల్ గుర్తుపై ఓట్లు వే సి గెలిపించాల్సిందిగా ఆయన కోరారు. చంద్రబాబునాయుడు హాయంలో చేసిన అభివృద్ధి, సంక్షేమంతో పాటుగా వైఎస్సార్సీపీ పాలనలో రాష్ట్రానికి జరిగిన నష్టం, ప్రజలకు చేసిన మోసాల గురించి ఆయన వివరించారు.

ఈ సందర్భంగా గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ.. 2019వ సంవత్సరంలో వైఎస్.వివేకానంద రెడ్డిని గొడ్డలితో నరికి చంపారని, కాని వైఎస్. జగన్మోహన్‌రెడ్డికి చెందిన టీవీలో మొదటిగా గుండెపోటుతో చనిపోయారని, తర్వాత రక్తం కక్కుకుని చనిపోయారని ప్రసారం చేశారన్నారు. వివేకానందరెడ్డి కుమార్తె సునీత సంఘటన ప్రాంతానికి వచ్చి పరిశీలించిన తర్వాత గొడ్డలితో నరికి చంపారని బహిర్గతం చేశారని అప్పుడే గొడ్డలితో నరికి చంపారన్నారు. అప్పటి వరకు వైఎస్. వివేకానందరెడ్డి మరణంపై జగన్‌రెడ్డి టి. వి. ఎందుకు తప్పుగా ప్రసారం చేసిందో తెలియడం లేదన్నారు. కోడి కత్తితో దాడి చేయించుకుని డ్రామాలు ఆడటం వల్లనే సానుభూతి పొంది 151 అసెంబ్లీ సీట్లు పొందారన్నారు. నిన్న సింగినగర్లో జగన్‌పై గులకరాయితో దాడి చేశారని చెప్పుకుంటున్నారన్నారు. ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి పర్యటన చేస్తున్నప్పుడు విద్యుత్ ఎలా కట్ అవుతుందన్నారు. రౌడీయిజాన్ని అణిచివేసిన వ్యక్తి నారా చంద్రబాబునాయుడు అన్నారు. రౌడీలను అణిచివేయడం వల్లనే హైదరాబాద్ అభివృద్ధి చెందిందన్నారు. ఎన్టీఆర్, చంద్రబాబునాయుడులు ప్రజల అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేశారే కాని కుళ్ళు రాజకీయాలను వారు చేయలేదన్నారు. చంద్రబాబునాయుడు పాలనలోనే ఎయిమ్స్‌ను కేంద్ర సహకారంతో మన రాష్ట్రంలో ఏర్పాటు చేశామని, ఐదు సంవత్సరాల్లో జగన్మోహన్‌రెడ్డి అలాంటి ఒక్క ప్రాజెక్టును కూడా కేంద్రం నుంచి ఎందుకు ఏర్పాటు చేయించలేకపోయారన్నారు. అమరావతి అభివృద్ధిని చేసుకోవాలంటే సైకిల్కు ఓటు వేయాలని, గంజాయి వనంలో ఉండాలంటే మరో పార్టీకి ఓటు వేసుకోవచ్చునని అన్నారు.

గులకరాయితో ప్రమాదమా... గతంలో నారా చంద్రబాబునాయుడు యాత్ర చేస్తున్న సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు చంద్రబాబు నాయుడిపై రాళ్ళ దాడికి పాల్పడిన సమయంలో గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని మాట్లాడుతూ గులకరాయితో చంద్రబాబునాయుడే దాడి చేయించుకున్నారని చెప్పారన్నారు. గులకరాయితో కొడితే చంద్రబాబునాయుడు పావురమా, పిట్ట గులకరాయి తగిలి చనిపోవడానికి అని కొడాలి నాని హాస్యస్పదంగా మాట్లాడారని గుర్తుచేశారు. మరి ఇప్పుడు జగన్మోహన్‌రెడ్డిపై ఆకతాయి చిన్న రాయి విసిరితే వైఎస్సార్సీపీ శ్రేణులు ఎందుకు ఇంత రాద్ధాంతం చేస్తున్నాయని ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడిపై రాళ్ళతో దాడి జరిగినప్పుడు ఇలాంటి చిన్న పాటి సంఘటనలు యాధృశ్చికంగా జరుగుతుంటాయని అప్పటి డీజీపీ వ్యాఖ్యానించారన్నారు. జగన్మోహన్‌రెడ్డిపై వైజాగ్ ఎయిర్పోర్టులో కోడి కత్తి కేసులో ముద్దాయి ఐదు సంవత్సరాల జైలులోనే కాలం గడిపారన్నారు. జగన్మోహన్‌రెడ్డి కోర్టుకు వెళ్ళి సాక్ష్యం చెపితే కోడికత్తి శ్రీను ఎప్పుడు బయటకు వచ్చేవాడన్నారు. జగన్మోహన్‌రెడ్డి కోర్టుకు హాజరు కాకుండా ఐదు సంవత్సరాలు కాలం వెళ్ళదీశాడన్నారు. శనివారం జగన్మోహన్‌రెడ్డి బస్సు యాత్ర సందర్భంగా కూడా పలుమార్లు విద్యుత్ సరఫరాను నిలిపివేయడంపై కూడా కొన్ని అనుమానాలు తలెత్తున్నాయని చెప్పారు.

బొప్పన భవకుమార్ మాట్లాడుతూ.. ఒక సారి ఎంపీగా, రెండు సార్లు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యేగా రెండు వేల కోట్లకు పైగా అభివృద్ధి పనులను గద్దె రామ్మోహన్ చేశారని, కాని ఏ రోజు ఇదంతా నేనే చేశానని గద్దె రామ్మోహన్ చెప్పుకోలేదన్నారు. ఇప్పుడు వైఎస్సార్సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత చిన్న 10, 20 లక్షల రూపాయలతో చిన్ని రోడ్డు వేసి తానే ఈ రోడ్డు వేశానని నాకే ఓట్లు వేయాలని అవినాష్ అడుగుతున్నారని, అలాంటి వారిని నమ్మవద్దని అన్నారు. కార్పోరేటర్ జాస్తి సాంబశివరావు మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి గద్దె రామ్మోహన్‌ను మూడో సారి ఎమ్మెల్యేగా, కేశినేని శివనాథ్ చిన్నిని ఎంపీగా అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిందిగా ఆయన కోరారు.

బీజేపీ తూర్పు నియోజకవర్గ ఇన్చార్జి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. అవినీతి, అరాచక వైఎస్సార్సీపీ ప్రభుత్వాన్ని అధికారం నుంచి దింపాలన్నారు. 33 వేల మంది మహిళలు అదృశ్యమన్నారని, యువత తీవ్రమైన నిరాశలో ఉన్నారన్నారు.సమావేశానికి అధ్యక్షత వహించిన కాలనీ అధ్యక్షుడు పాతూరి సాంబశివరావు మాట్లాడుతూ.. వచ్చే నెలలో జరిగే ఎన్నికలు మన రాష్ట్రానికి జీవన్మరణ సమస్య అని అన్నారు. అందువల్ల ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ఆ రోజు వారి ఓటు హక్కును వినియోగించుకుంటే చక్కటి ఫలితాలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు గొల్లపూడి నాగేశ్వరరావు, ముమ్మనేని ప్రసాద్, అడపా నాగేంద్ర, జాస్తి సతీష్, భాస్కర్ పలువురు కాలనీ పెద్దలు, తెలుగుదేశం, జనసే, బి.జె.పి శ్రేణులు పాల్గొన్నారు.

## గిరిజనుడి పంతం.. వైసీపీ ప్రభుత్వం అంతం

**- వచ్చే ఎన్నికల్లో చంద్రబాబుతోనే గిరిజనులు**

**- టీడీపీ గుంటూరు జిల్లా యస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మేడా రామకృష్ణ**



**గుంటూరు (చైతన్యరథం):** ప్రతి గిరిజనుడి పంతం వైసీపీ ప్రభుత్వ అంతమేనని టీడీపీ గుంటూరు జిల్లా యస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మేడా రామకృష్ణ అన్నారు. జిల్లా మెడికొండూరు మండలం పాలడుగు గ్రామంలో ఆదివారం నాడు గిరిజనుల ఆత్మీయ సమావేశం జరిగినది. ఈ సందర్భంగా టీడీపీ గిరిజన నేత మేడా రామకృష్ణ మాట్లాడుతూ 2019 ఎన్నికల ముందు మాయ మాటలు చెప్పి అబద్ధాల హామీలు ఇచ్చి ఓట్లు వేయుంచుకొని గెలిచి గిరిజనుల పై మొండి వైఖరి చూపరని మేడా రామకృష్ణ మండిపడ్డారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి ఇప్పటివరకు గిరిజనులకు ఎలాంటి సంక్షేమ పథకాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నరని మేడా రామకృష్ణ అన్నారు. అసెంబ్లీలో శాసన మండలిలో గిరిజన ప్రజా ప్రతినిధులు వచ్చి అబ్బద్దాలతో మాట్లాడుతున్నారు. ఈ నాలుగేళ్ళలో గిరిజన సంక్షేమానికి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదు కానీ అదే సంక్షేమానికి 21,000 వేల కోట్లు వాడమని అబద్ధం చెప్తూ గిరిజనులను నమ్మించి మోసం చేస్తున్నారన్నారు.

## జగన్మోహన్ రెడ్డి డ్రామాలను రాష్ట్ర ప్రజలు నమ్మరు

**- రాజోలు టీడీపీ నాయకులు**



**రాజోలు (చైతన్యరథం) :** జగన్మోహన్ రెడ్డి డ్రామాలను రాష్ట్ర ప్రజలు నమ్మరని రాజోలు టిడిపి నాయకులు అన్నారు. లక్కవరం గ్రామం లో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు ముదునూరి చినబాబు రాజు ఇంటి వద్ద జరిగిన సమావేశంలోటీడీపీ నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో జగన్మోహన్ రెడ్డికి ఒకొక్క డ్రామా అలవాటుగా మారిపోయిందని అన్నారు. 2019 ముందు వివేకానందరెడ్డి ని వైస్సార్సీపీ నాయకులు హతమార్చి ఆ హత్య కేసును టిడిపి ప్రభుత్వం పై నెట్టే ప్రయత్నం చేసారని, కోడి కత్తి తో తన అభిమాని శ్రీను చేత గాటు పెట్టించుకుని అ కేసును కూడ టీడీపీ పై నెట్టే ప్రయత్నం చేసారని ఇటువంటి దుర్మార్గాలకు వడికట్టి వైస్సార్సీపీ ప్రభుత్వం అధికారం చేపట్టడం జరిగిందని అదేవిధంగా కొత్తగా రాళ్ళ దాడి చేసినట్టుగా చంద్రబాబు పై అపదించడం సమంజసం కాదని అన్నారు. జగన్మోహన్ రెడ్డి చేసే ఇటువంటి దుర్మార్గాలు ప్రజలకు బాగా తెలుసని అన్నారు. రేపు రాబోయే ఎన్నికల్లో జగన్ రెడ్డి చిత్తు చిత్తు గా ఓడిపోవడం ఖాయం అన్నారు. ఇది ముందుగా అనుకుని ప్లాన్ ప్రకారం చేసిన పని అని టీడీపీ నాయకులు అన్నారు. నుదిటి పై గాయం అయిన వెంటనే చంద్రబాబుకు వ్యతిరేకంగా ప్లకార్డులు ఎలా వచ్చాయో చెప్పాలని జగన్ రెడ్డి ని ప్రశ్నించారు. ఇటువంటి చౌక బారు పనులు జగన్ రెడ్డి మానుకోవాలని రాజోలు టీడీపీ నాయకులు అన్నారు. వైస్సార్సీపీ నాయకుల దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో అడబాల యుగంధర్, ముప్పర్తి నాని, ముదునూరి చినబాబు రాజు, రుద్రరాజు బంగార్రాజు, అనిశెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కోడికత్తి, గొడ్డలి డ్రామాలకు సీక్వెల్‌గా విజయవాడలో జగన్ పై రాళ్ళ దాడి ఘటన

**- విలేఖరుల సమావేశంలో మాజీ మంత్రి నెట్టెం రఘురామ్**

**జగ్గయ్యపేట (చైతన్యరథం):** విజయవాడ సింగ్‌నగర్‌లో జగన్‌మోహన్‌రెడ్డిపై జరిగిన రాళ్ల దాడి సంఘటన ఎన్నో అనుమానాలకు తావిస్తుందని, కోడికత్తి, గొడ్డలి డ్రామాలకు సీక్వెల్‌గా ఈ దాడి ఘటన ఉందని మాజీ మంత్రి నెట్టెం రఘురామ్ విలేకరుల సమావేశంలో దుయ్యబట్టారు. ఆయన మాట్లాడుతూ..కోడికత్తి, గొడ్డలి డ్రామాలకు సీక్వెల్‌గా విజయవాడలో జగన్ పై రాళ్ళ దాడి ఘటన ఉందని, గుర్తుతెలియని వ్యక్తులు రాళ్లు విసురుతూ వుంటే ఆయన యొక్క భద్రత వలయం ఏమైంది, సీఎం పర్యటన ప్రాంతానికి కరెంటు ఇవ్వని దుస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందా అని ప్రశ్నించారు. చీకట్లో జగన్ రోడ్‌షోకు పోలీసులు ఎలా అనుమతిచ్చారు, దీనికి బాధ్యత వహిస్తూ డీజీపీ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. గతంలో ఎన్నికల ముందు కోడికత్తి డ్రామా ఆడారు, ఖచ్చితంగా ఎన్నికల ముందు ఈ డ్రామా, పులివెందుల్లో గొడ్డలి డ్రామా ఆడి నారాసుర రక్తచరిత్ర అన్నారు, అలాగే కోడికత్తి శ్రీను డ్రామా ఆడారు నేడు ఈ రెండు కూడా సానుభూతి కోసం చేశారనేది ఇప్పటికీ బట్టబయలైందన్నారు, అలాగే విజయవాడ ఘటన కూడా నమ్మడానికి వీల్లేకుండా ఉందని ఆయన విమర్శించారు.

ఎన్ని నాటకాలు ఆడినా కూడా ఇప్పటికే ప్రజలను మిమ్మల్ని ఇంటికి పంపించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో నువ్వు వచ్చి సింగ్‌నగర్‌లో ఇలాంటి డ్రామా ఆడావు, అసలు రాష్ట్ర నడిబొడ్డున ఉన్న విజయవాడకు నీ 5 ఏళ్ల పరిపాలనలో ఏంచేశావు జగన్ అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ కో కన్వీనర్ ముల్లంగి రామకృష్ణారెడ్డి ,నూజివీడు నియోజకవర్గ రాష్ట్ర పరిశీలకుడు గింజుపల్లి రమేష్, ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధులు శాఖమూరు వెంకటేశ్వర్లు, షేక్ అన్వర్, ఎన్టీఆర్ జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు మొగిలి శ్రీనివాసరావు, నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు కౌన్సిలర్ కన్నెబోయిన రామలక్ష్మి , నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నలజాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## మార్కాపురం 16వ వార్డులో ఎన్నికల ప్రచారం

**- తెలుగుదేశం పార్టీకి బ్రహ్మరథం పడుతున్న ప్రజలు**



**మార్కాపురం (చైతన్యరథం):** పట్టణంలోని 16 వ వార్డులో " ఇంటింటికి మన కందుల " ఎన్నికల ప్రచారం మార్కాపురం నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి కందుల నారాయణ రెడ్డి సతీమణి కందుల వసంత లక్ష్మి, మాగుంట రాఘవ రెడ్డి సతీమణి మాగుంట చందనా రెడ్డి, నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జి కందుల రామిరెడ్డి అధ్వర్యంలో జరిగింది.

ఈ సందర్భంగా వారు ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కందుల నారాయణ రెడ్డిని మరియు ఒంగోలు పార్లమెంట్ కూటమి ఉమ్మడి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు.

ఈ సందర్భంగా 16 వ వార్డులో ప్రజలు అడుగడుగున బ్రహ్మరథం పట్టారు.

ఈ కార్యక్రమంలో జిల్లా జనసేన ప్రధాన కార్యదర్శి సయ్యద్ సాధిక్,పట్టణ తెలుగుదేశం నాయకులు, జనసేన నాయకులు, బిజెపి నాయకులు, తెలుగు మహిళలు, 16 వ వార్డు నాయకులు మహిళలు పాల్గొన్నారు.

# గత ఐదేళ్లుగా టిడ్కో ఇల్లు ఇవ్వకపోవడం దారుణం

- నేను అధికారంలోకి ఫస్ట్ పేదవాడి సొంతింటి కల నెరువేస్తా
- అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కంప్లీట్ చేస్తా
- అన్న క్యాంటీన్లు ఓపెన్ చేస్తాం
- 3 డివిజన్‌లో ఎన్నికల ప్రచారం
- జగన్ ప్రభుత్వంపై విరుచకపడ్డ మాజీ మంత్రి, టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు




**నెల్లూరు (చైతన్యరథం):** గత ఐదేళ్లుగా వైసీపీ ప్రభుత్వం టిక్కో ఇల్లు ఇవ్వకపోవడం దారుణమని ప్రచారంలో ఏ గడప తొక్కినా సార్ మాకు ఇల్లు ఇవ్వలేదు మీరైనా వచ్చి ఇల్లు ఇవ్వండని చెబుతుండడం నిజంగా చాలా బాధాకరమని మాజీ మంత్రి, నెల్లూరు సిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ మండిపడ్డారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా...ఆయన నెల్లూరు నగరం 3వ డివిజన్ వేణుగోపాల్ నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ముందుగా డివిజన్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డివిజన్ లోని ప్రతీ ఇంటికెళ్లి...వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ టీడీపీ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధిని ప్రజలకి తెలియజేశారు. ఈ క్రమంలో స్థానికులు పలువురు ఇళ్లు ఇవ్వలేదనే సమస్యను నారాయణ దృష్టికి తీసుకువచ్చారు. 2024లో మన ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ఫస్ట్ నేను రాగానే నిరుపేదలకు ఇళ్లు ఇచ్చి...ప్రతీ పేదవాడి సొంతింటి కలను నెరవేరుస్తానని హామీ ఇచ్చారు. రానున్న ఎన్నికల్లో ప్రజలందరూ సైకిల్ గుర్తుపై రెండు ఓట్లు వేసి...ఎంపీగా వేమిరెడ్డిని, ఎమ్మెల్యేగా నన్ను అఖండ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు.

అనంతరం డాక్టర్ పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడుతూ.. టీడీపీ ప్రభుత్వ హయాంలో నిరుపేదల కోసం రూ. 2,260 కోట్లతో అత్యాధునిక షేర్‌వాల్ టెక్నాలజీతో నెల్లూరు నగరంలో 42వేల టిడ్కో గృహాలను నిర్మించామని గుర్తు చేశారు. దాదాపు అన్నీ పూర్తయిపోయి... పేదలకి తాళాలు ఇచ్చే సమయంలో ఎన్నికల కోడ్ రావడంతో వాటిని ఇవ్వలేకపోయామన్నారు. ఆ తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల అయినా నిరుపేదలకి ఇల్లు ఇవ్వకపోవడం దారుణమన్నారు. టీడీపీ వాళు నిర్మించారు.మనం ఇప్పుడు ఇస్తే వాళ్లకి ఎక్కడ పేరు వస్తుందోనని ఆలోచన చేయడం కరెక్ట్ కాదన్నారు. రాజకీయమంటే ఇది కాదని వైసీపీ నాయకులకి ఆయన హితవు పలికారు. ప్రజా సమస్యలు తీర్చడం ప్రభుత్వం బాధ్యత అని తెలిపారు. సుపరిపాలన అంటే ఒక డెవలప్ మెంట్ చేయాలని మరో పక్క సంక్షేమం అందించాలని సూచించారు. 2024లో మన ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ఫస్ట్ నేను రాగానే నిరుపేదలకు ఇళ్లు ఇచ్చి ప్రతీ పేదవాడి సొంతింటి కలను నెరవేరుస్తానని హామీ ఇచ్చారు. అదే విధంగా ప్రజలు మరో సమస్యను తెలియజేశారన్నారు. సాయంత్రం అయితే దోమలతో నరకం చూస్తున్నామని మీరైనా వచ్చి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పూర్తి చేసి మాకు ఈ దోమల సమస్య నుంచి విముక్తి కల్పించాలని కోరుతున్నారన్నారు. దోమలు లేని నెల్లూరు నగరంగా మార్చేందు కోసం...2014 టీడీపీ ప్రభుత్వంలో రూ. 550 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టమ్ తీసుకువచ్చానని గుర్తు చేశారు. దాదాపు ఆ ప్రాజెక్ట్ 90 శాతం పూర్తయిపోయిందని...ఇక కేవలం ఇళ్లలో నుంచి అండర్ గ్రౌండ్ లోకి పైపులు లాగడమేనన్నారు. దానిని ఈ ప్రభుత్వం పక్కన పెట్టేయడం సిగ్గుచేటన్నారు. అలాగే నగర ప్రజలందరికి స్వచ్ఛమైన తాగునీరు అందించాలన్న ఉద్దేశంతో రూ. 550 కోట్లతో సంగం బ్యారేజీ నుంచి డ్రింకింగ్ మినరల్ వాటర్ ప్లాంట్ తీసుకువచ్చామని...అది 80 నుంచి 90 శాతం పూర్తయిపోయిందని దానిని ఈ ప్రభుత్వం పట్టించుకో లేదన్నారు. బారా షహీద్ దర్గా, ఎన్టీఆర్ నెక్లెస్ రోడ్డు పనులు ఫేజ్ వన్ పూర్తయ్యాయని టీడీపీ రాగానే వాటిని కూడా పూర్తి చేసి...నెల్లూరు నగర ప్రజలకే జిల్లా వాసులందరికి అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా మన ప్రభుత్వం రాగానే నిరుపేదలు కడుపునిండా అన్నం తినే...అన్న క్యాంటీన్లను మళ్లీ ఓపెన్ చేస్తామని చెప్పారు. ఈ ప్రభుత్వానికి ఎవరిని ఇబ్బందులకి గురి చేస్తామా ఎవరి మీద అక్రమ కేసులు పెడుదామా ఎవరైనా మాట్లాడితే వారి ఆస్తుల్ని ధ్వంసం చేస్తామా...ఇలాంటి ఆలోచనలు తప్ప..మరో ఆలోచన లేదని విమర్శించారు. మా ప్రభుత్వంలో బారా షహీద్ దర్గాని ఎంతో అభివృద్ధి చేశామని గుర్తు చేశారు. మేము ఫేజ్ 1 చేశామని ఇంకా ఫేజ్2, ఫేజ్ 3 చేయాల్సి ఉందని దానిని కూడా వదిలేశారన్నారు. కానీ వైసీపీ నాయకులు మాత్రం ప్రజా సమస్యలపై కంటే...పార్టీ సమస్యలపైనే ఎక్కువగా దృష్టి పెట్టారన్నారు. వైసీపీ నాయకులు దెబ్బకి రియల్ ఎస్టేట్ వ్యాపారాలందరూ ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోయారన్నారు. దీంతో ప్రభుత్వానికి ఆదాయం పడిపోయిందన్నారు. ఎప్పుడైతే ప్రభుత్వానికి ఆదాయం రాదో డెవలప్ మెంట్, సంక్షేమం రెండూ ఆగిపోతాయన్నారు. అది చేయలేక ప్రజల మీద భారం మోపి...ట్యాక్స్ లు వేశారని విమర్శించారు. ప్రజలందరూ మీ అమూల్యమైన ఓటుని సైకిల్ గుర్తుపై వేసి నన్ను ఎమ్మెల్యేగా, వేమిరెడ్డి ప్రభాకరరెడ్డిని ఎంపీగా భారీ మెజారిటీతో గెలిపించాలని నారాయణ ప్రజల్ని కోరారు. మేమిద్దరం అధికారంలో ఉంటే కేంద్రం నుంచి, రాష్ట్రం నుంచి పెద్ద మొత్తంలో నిధులు తీసుకువచ్చి భారతదేశంలోనే నెల్లూరుని నెం. 1 మోడల్ సిటీగా చేసి చూపిస్తామని హామీ ఇచ్చారు.

## నాడు కోడి కత్తి డ్రామా గొడ్డలి వేటు కుట్ర చేసిన జగన్ రెడ్డి నేడు గులకరాయి సానుభూతి డ్రామా



- పత్రికా విలేకర్ల సమావేశంలో వనమాడి కొండబాబు

**కాకినాడ (చైతన్యరథం):** అధికారం కోసం ఎంతటికైనా దిగజారి, సానుభూతి డ్రామాలు కుట్ర రాజకీయాలు చేయడం జగన్ రెడ్డికి పరిపాటి అయిందని, నాడు కోడి కత్తి డ్రామా, గొడ్డలి వేటు కుట్రలు చేసిన జగన్ రెడ్డి నేడు గులకరాయి దాడి డ్రామా క్రియేట్ చేశాడని కాకినాడ సిటీ అసెంబ్లీ నియోజకవర్గ తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి అభ్యర్థి వనమాడి కొండబాబు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశంలో తీవ్రంగా విమర్శించారు.

ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ.. అధికారం కోసం జగన్ రెడ్డి నాడు కోడి కత్తి డ్రామాతో దళిత యువకుడు శ్రీనుని జైలు పాలు చేసి ఆ కుటుంబాన్ని రోడ్డును పడేసాడని, సానుభూతి డ్రామా కోసం సొంత బాబాయి వై.యస్. వివేకానంద రెడ్డిని చంపించి గొడ్డల వేటు డ్రామా క్రియేట్ చేసి, వాలంటీర్ల పేరుతో శవ రాజకీయాల చేసి అవ్వా తాతల ప్రాణాలు బలి తీసిన జగన్ రెడ్డి డ్రామా అండ్ కో కంపెనీ తాడేపల్లి ప్యాలెస్‌లో పైశాచిక ఆనందం పొందుతుందని, కోడి కత్తి దాడి, బాబాయి గొడ్డలి వేటు డ్రామాలను అనాడు తెలుగుదేశం పార్టీ పై రుద్దడానికి ప్రయత్నాలు చేసాడని, వైయస్ వివేకానంద రెడ్డిని జగన్ రెడ్డే హత్య చేయించాడని సొంత చెల్లెలే కోర్టు మెట్లు ఎక్కుతూ పోరాటం చేస్తున్నారని, మరలా నేడు అదే విధంగా డ్రామాలు చేసి అధికారంలోకి రావడానికి జగన్ రెడ్డి కుట్ర రాజకీయాలు చేస్తున్నాడని, గత ఐదేళ్ల కాలంగా రాష్ట్రంలో సాగిస్తున్న అరాచక పాలనతో ప్రజలలో అదరణ కోల్పోవడంతో నేడు మరల గులకరాయి దాడి డ్రామా క్రియేట్ చేశాడని, జగన్ రెడ్డి ఎన్ని సానుభూతి డ్రామాలు సృష్టించుకున్నా ప్రజలు నమ్మరని, సీఎం స్థాయి వ్యక్తి పర్యటనలు చేస్తున్నప్పుడు కరెంటు ఎందుకు పదే పదే తీయబడిందో, గులకరాయి దాడి ఎందుకు జరిగిందో, జగన్ రెడ్డి పై గులకరాయి దాడి జరుగుతుంటే భద్రతా సిబ్బంది, పోలీసు యంత్రాంగం ఏమి చేసిందో చేయాలో అంతా తాడేపల్లి ప్యాలెస్ డ్రామా అండ్ కో కంపెనీ సృష్టించిన సానుభూతి కట్టు కథ డ్రామా అని, గతంలో జగన్ రెడ్డి ఆడిన సానుభూతి డ్రామాలను నమ్మి ఓట్లు వేసి జగన్ రెడ్డి చేతిలో మోసపోయిన ఆంధ్ర రాష్ట్ర ప్రజలు నేడు వైసిపి కుట్ర రాజకీయాలను సానుభూతి డ్రామాలను తిప్పి కొట్టి, వైసీపీ పార్టీని ఆంధ్ర రాష్ట్రం నుండి తరిమి కొట్టడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, గ్రంధి నారాయణరావు, కటకంశెట్టి బాబి, గదుల సాయిబాబా, కొల్లాబత్తుల అప్పారావు, తుమ్మల రమేష్, ఆమన్ జైన్, పలివెల రవి, రహీమ్, బంగారు సత్యనారాయణ, బుంగ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## యద్దనపూడిలో సైకిల్ ఎక్కిన వైసీపీ నేతలు

- ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో తెలుగుదేశంలో చేరిన వైసీపీ సీనియర్లు



**పర్చూరు (చైతన్యరథం):** యద్దనపూడి మండలంలోని వైసీపీ ప్రజా ప్రతినిధులు సీనియర్ నేతలు సైకిల్ ఎక్కారు. తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సమక్షంలో వైసిపి నేతల భారీ ఎత్తున తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.వారికి ఎమ్మెల్యే ఏలూరి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఎమ్మెల్యే ఏలూరికి రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రజలంతా ముక్తకంఠంతో మద్దతు తెలుపుతున్నారు. దీంతో వైసిపి నేతలు అంతా ఏలూరి వెంట నడిచేందుకు కదిలి వస్తున్నారు. ఇప్పటికే చిన్నగంజం మండల వ్యాప్తంగా అనేక గ్రామాల నుంచి వేలాది మంది కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు. తాజాగా యద్దనపూడి మండలానికి చెందిన వైసిపి నేతలు పెద్ద ఎత్తున టిడిపిలో చేరడంతో రెండు మండలాలలో ఎమ్మెల్యే ఏలూరికి అఖండ మెజారిటీ ఖాయమైంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ యద్దనపూడి మండలం సమగ్ర అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే యద్దనపూడి మండలంలో అన్ని గ్రామాలకు సురక్షిత మంచినీరు అందించేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. యద్దనపుడి మండలాన్ని సస్యశ్యామలం చేసేందుకు కృషి చేస్తానన్నారు. డ్రైన్లు, కాలువలను ఆధునికరించేందుకు పటిష్ట ప్రణాళికతో అభివృద్ధి చేస్తామన్నారు. సమన్వయంతో ఐక్యంగా నాయకులందరూ భారీ మెజారిటీ కోసం పనిచేయాలన్నారు. తెలుగుదేశం జనసేన బిజెపి నేతలు సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు పనిచేస్తానని పేర్కొన్నారు.

## జగన్‌పై జరిగిన దాడికి డీజీపీ బాధ్యత వహించాలి

- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషు

**గుంటూరు (చైతన్యరథం):** ముఖ్యమంత్రి జగన్‌రెడ్డిపై విజయవాడలో జరిగిన దాడికి పూర్తి బాధ్యత డీజీపీ వహించాలని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషు అన్నారు. వేగవరం గ్రామంలో మండల అధ్యక్షుడు సాయిల సత్యనారాయణ ఆధ్వర్యంలో బీసీసెల్ అధ్యక్షుడు బుసా సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన జయహోబీసీ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆపార్టీ అధికార ప్రతినిధి దాసరి శేషు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి అంత భారీ భద్రత నడుమ చిన్న గులకరాయితో దాడి జరిగిందని అది హత్యాయత్నామని ముఖ్యమంత్రి సొంత మీడియాలో చెప్తున్న నేపథ్యంలో దీనికి రాష్ట్ర డీజీపీ బాధ్యత వహించాలని దీనిపై సిబిఐ ఎంక్వయిరీ వేయాలని డిమాండ్ చేశారు. గతంలో ఇదే విధంగా చంద్రబాబు లోకేష్ లపై దాడి జరిగితే మంత్రులే వంకర వ్యాఖ్యలు చేస్తూ కేవలం బెయిలబుల్ కేసులు పెట్టారు అదే ఇక్కడ నాన్ బెయిలబుల్ కేసులా? కోడికత్తి డ్రామా అయిపోయింది ఇప్పుడు గులకరాయితో డ్రామా మొదలుపెట్టారు కానీ ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు.

సాయిల సత్యనారాయణ మాట్లాడుతూ.. బిసిల కోసం ప్రత్యేక మ్యానిఫెస్టో ప్రకటించిన పార్టీ టిడిపి అని 50 సంవత్సరాలకే 4000 పెన్షన్ ఇవ్వనున్నారు అని కార్పొరేషన్లు అన్ని పునరుద్ధరణ చేస్తామని హామీ ఇచ్చారు.



## తిరువూరు అభివృద్ధికి
# కొలికిపూడి సేవలు అవసరం

**– సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు**



**తిరువూరు (చైతన్యరథం):** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం సర్వతో ముఖాభివృద్ధి గా అభివృద్ధి చెందాలంటే ఎన్.డి.ఏ కూటమి టిడిపి అభ్యర్థి కొలికపూడి శ్రీనివాసరావు సేవలు అవసరం అని రాష్ట్ర టిడిపి నేత,సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు అన్నారు.

తిరువూరు నియోజకవర్గం ఎన్డీఏ కూటమి టీడీపీ అభ్యర్థి కొలికపూడి శ్రీనివాసరావు రాబోయే శాసనసభ ఎన్నికలలో ఘనవిజయం సాధించాలని కోరుకుంటూ కృష్ణా జిల్లా హనుమాన్ జంక్షన్‌లోని ప్రఖ్యాత అభయాంజనేయ స్వామి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విస్సన్నపేటలో ఎన్నికల ప్రచార కార్యక్రమానికి విచ్చేసిన కొలికపూడి శ్రీనివాసరావు ను మండల టీడీపీ కార్యాలయంలో రాష్ట్ర టీడీపీ నేత, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు నేతృత్వంలో సమాఖ్య రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ మాజీ చైర్మన్ యనమద్ది పుల్లయ్య చౌదరి, విస్సన్నపేట డిస్ట్రిబ్యూటరీ కమిటీ మాజీ చైర్మన్ జంగా చెంచు రెడ్డి, రాష్ట్ర నీరు చెట్టు కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు కవులూరు రాజా చంద్రమౌళి తదితరులు కలిసి స్వామివారి చిత్రపటాన్ని,శేష వస్త్రాన్ని అందజేసి దృశ్యాలువతో ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ... అమరావతి పరిరక్షణ సమితి అధ్యక్షులుగా రాష్ట్ర ప్రభుత్వం మూడు రాజధానులు బిల్లు పెట్టినప్పుడు కొలికపూడి శ్రీనివాసరావు అమరావతి రైతులను, మహిళలను కలుపుకొని రాష్ట్ర ప్రభుత్వంపై రాజీలేని పోరాటం చేసి ప్రజల పక్షం నిలిచారని రాబోయే శాసనసభ ఎన్నికలలో కొలికపూడి శ్రీనివాసరావుని గెలిపించుకోవలసిన చారిత్రాత్మక అవసరం తిరువూరు నియోజకవర్గ ప్రజలపై ఉందని అన్నారు. రాబోయే టీడీపీ, బీజేపీ,జనసేన ఉమ్మడి ప్రభుత్వంలో నాగార్జునసాగర్ ఎడుము కాలువ 2, 3 జోన్ లకు గోదావరి జలాలను తీసుకువచ్చే చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని,విస్సన్నపేట మండల మెట్ట ప్రాంతానికి ఎంతో ఉపయోగపడే పిట్టల వాని గూడెం ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసుకోవాలంటే తిరువూరు నియోజకవర్గంలో కొలికిపూడి శ్రీనివాసరావు గెలుపు చాలా అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఆర్.ఐ టిడిపి సెల్ ప్రతినిధి వల్లభనేని గిరి, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మట్టా వేణుగోపాల రావు,టిడిపి నాయకులు నేక్కలపు శ్రీనివాసరావు(దాబా శ్రీను),అకుల రాధా కృష్ణ,మర్రిబోయిన వెంకటేశ్వర రావు, వేంపాటి వేమన,ఆకుల సత్య నారాయణ,ముత్తం శెట్టి వంశీ,పల్లగాని మాధవరావు,తెలుగు యువత నాయకులు మురుగుల ప్రసాద్,ఆలపాటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ రెడ్డి డ్రామాలు వేసిన తెదేపాదే విజయం!

**– టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు యం. థారు నాయక్**



**గుంటూరు (చైతన్యరథం):** జగన్ రెడ్డి మీద రాయి తో దాడి ఎవరు చేసినా తప్పు తప్పే దానిని మేము ఈ దాడినీ ఖండిస్తున్నాం. జగన్ రెడ్డి గత ఎన్నికలలో కోడి కత్తి డ్రామా,బాబాయి హత్య వంటి నాటకాలలో భాగమే అని ప్రజలు విశ్వసిస్తున్నారు.జగన్ జరగని దాడిని జరిగినట్లు ప్రచారం చేసుకొని సానుభూతి కోసం పాకులాడుతున్నరు.ఈలాంటి కుట్రలు ఎన్ని చేసినా ప్రజలు నమ్మటానికి సిద్ధంగా లేరు. దాడి జరిగిన నాలుగు నిమిషాల్లోనే క్యాట్ బాల్ ఉపయోగించారు అని వైఎస్ఆర్సీపీ అనుకూల మీడియా కు ఎలా తెలిసింది అని నేను అడుగుతున్న.తాడేపల్లి ప్యాలెస్ డైరెక్షన్ డీజీపీ,ఇంటిలిజెన్సీ ఐజి అడిన నాటకంలో భాగంగానే ఈ దాడి జరిగివుంటది. సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి మీద దాడి జరిగింది ఇంకా సామాన్య జనం భద్రత ఈ జగన్ ప్రభుత్వంలో ఎలా ఉందో అందరికి అర్థం అవుతుంది. జగన్ రెడ్డి నువ్వు ఎన్ని నాటకాలు వేసిన నీ పతన మొదలు అయింది.గత ప్రభుత్వంలో పేదలకు పట్టేడు అన్నం పెట్టడం కోసం అన్న క్యాంటీన్ లు మొదలు పెడితే ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్న కాంటీన్లను తీసివేయటం జరిగింది.ప్రజవేదిక కూల్చదంతో మొదలు అయిన నీ పతనం.టీడీపీ ప్రభుత్వంలో బీసీ, ఎస్సి , ఎస్టీ,ముస్లిం మైనార్టీ ల పెద్దపీట వేసి సంక్షేమన్ని అందిస్తే ఈ జగన్ రెడ్డి నా ఎస్సి, ఎస్టీ,బీసీ,మైనారిటీ లని చెప్పి సంక్షేమ పథకాలు రద్దు చేసిన నమ్మక ద్రోహి జగన్ రెడ్డి..అయ్యా జగన్ రెడ్డి నీ కుటుంబ సభ్యులు మరియు బంధువులే నిన్ను నమ్మక నిన్ను వదిలి వెళ్ళిపోయారు.ఇంకా ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఇంకా ఎలా విశ్వసిస్తారు అని నమ్ముతున్నావు. పోలవరం వంటి ప్రాజెక్టుల నిర్మాణం గాలికి వదిలివేసిన జగన్ ప్రభుత్వం. అన్ని ప్రాంతాల సమాన అభివృద్ధి అని చెప్పి మూడు రాజధానుల అంశాన్ని తెర మీద తీసుకొచ్చి ప్రాంతాల మరియు కులాల మధ్య చిచ్చు పెట్టిన సైకో ఆనందం పొందుతున్న జగన్ రెడ్డి. నిరుద్యోగ యువతకు ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ మరియు మెగా డీఎస్సీ అని మాయ మాటలు చెప్పినా జగన్ రెడ్డి ఇప్పటి వరకు వాటి ఉసేలేదు.జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే పూర్తి మద్యపాన నిషేధం చేస్తా అని చెప్పి ఇప్పుడు సొంత బ్రాండ్ కల్తీ మద్యం అమ్మి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న జగన్ రెడ్డి.ఎస్సి , ఎస్టీ బీసీ,మైనారిటీ కార్పొరేషన్ నిధులను దారి మళ్ళించుకొని వారి సంక్షేమాన్ని గాలికి వదిలేసి వారి మీద భౌతిక దాడులు మరియు రాజకీయ హత్యలు చేసి వారి మీద ప్రతీకార చర్య తీసుకుంటున్నారు.జగన్ రెడ్డి నువ్వు ఎన్ని డ్రామాలు వేసిన ఎన్ని కుతంత్రాలు పన్నినా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు రాన్నున ఎన్నికల్లో సైకిల్ గుర్తు మీద ఓట్ వేసి చం ద్రబాబు నాయుడు గారిని ముఖ్యమంత్రిగా చేసుకొని అన్ని వర్గాల ప్రజల అభివృద్ధినీ కోరుకుంటున్నారు.

# రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, ప్రజలు సంతోషంగా జీవించాలన్న బాబు అధికారంలోకి రావాలి

**- 5వ డివిజన్‌లో ఆదిరెడ్డి ఇంటింటి ప్రచారం**



**రాజమహేంద్రవరం (చైతన్యరథం):** రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, ప్రజలు సంతోషంగా జీవించాలన్నా త్వరలో జరగనున్న ఎన్నికల్లో కూటమి విజయం సాధించి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే సాధ్యమని నియోజకవర్గ టీడీపీ - జనసేన - బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. స్థానిక 5వ డివిజన్ మఠం వీధిలో స్థానిక టీడీపీ నాయకులు బర్ల గిరిజ, , వెల్లంకి జయరామ్, మంత్రమూర్తి రాంబాబు ,రాణి ,ధర్మ, ఆనంద్, తాడేపల్లి ఫణీంద్ర, సాయి దీపక్, ప్రశాంత్ బాబు తదితరుల ఆధ్వర్యంలో రాజమండ్రి పార్లమెంట్ అభ్యర్థిని దగ్గుబాటి పురంధేశ్వరి తనయుడు దగ్గుబాటి హితేష్ చెంచురామ్, బీజేపీ రాష్ట్ర నాయకులు క్షత్రియ బాలసుబ్రహ్మణ్యం సింఘ్ తదితరులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. జగన్ నిరంకుశ పాలనతో విసిగిపోయిన ప్రజలు వైకాపాను ఇంటికి పంపించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, ప్రజలు సంతోషంగా జీవించాలన్నా త్వరలో జరగనున్న ఎన్నికల్లో కూటమి విజయం సాధించి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే సాధ్యమన్నారు.

త్వరలో జరగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి ఎమ్మెల్యేగా తనను, కమలం గుర్తు పై ఓట్లు వేసి రాజమండ్రి ఎంపీగా దగ్గుబాటి పురంధేశ్వరి ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## ఎన్ని నాటకాలాడినా ఇంటికి పంపడం ఖాయం



**- సమన్వయ సమావేశంలో తంగిరాల సౌమ్య**

**నందిగామ (చైతన్యరథం):** ఎన్ని నాటకాలు ఆడినా ఇప్పటికే ప్రజలు వైసీపీని ఇంటికి పంపేందుకు సిద్ధంగా ఉన్నారని తంగి రాల సౌమ్య అన్నారు. కాకానీ నగర్ పార్టీ కార్యాలయంలో పట్టణ పార్టీ ఎన్డీయే కూటమి నేతల సమన్వయ సమావేశంలో ముఖ్య అతిథిగా కూటమి ఉమ్మడి అభ్యర్థి తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. 2019 ఎన్నికలకు ముందు విశాఖ ఎయిర్ పోర్టులో జరిగిన కోడికత్తి డ్రామాకు, విజయవాడ సింగ్‌నగర్‌లో సీఎంపై జరిగిన గులకరాయి దాడికి పెద్ద తేడా ఏమీ లేదన్నారు. ఇదంతా చంద్రబాబు చేయించారని నీలిమీడియాలో ప్రచారం చేయడం ముందస్తు ప్రణాళికలో భాగం కాదా అని ప్రశ్నించారు. ఎన్ని నాటకాలు ఆడినా ఇప్పటికే ప్రజలు వైసీపీని ఇంటికి పంపేందుకు సిద్ధంగా ఉన్నారని ఆమె అన్నారు. కాలం చెల్లిన ఇటువంటి డ్రామాలు నమ్మడానికి ప్రజలు సిద్ధంగా లేరు. రెండు నెలల్లో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి ప్రభుత్వం వచ్చేది ఖాయమని ప్రజలకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో జగన్ పని అయిపోయినట్టే .. నందిగామలో మొండతోక వసూల్ బ్రదర్స్ పని కూడా అయిపోయిందని, టీడీపీ శ్రేణుల్లో చేరికల ఉత్సాహం కనిపిస్తోంది. మరోవైపు వైసీపీ రోజురోజుకు డీలాపడుతోందని తెలిపారు. ప్రధానంగా నియోజకవర్గంలో నిరంతర ప్రక్రియలా రోజూ వైసీపీని వీడి టీడీపీలో చేరుతున్నవారి సంఖ్య పెరుగుతోంది. ఇంటింటికీ వెళ్లి సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలు అందించి అవగాహన కలిగించాలన్నారు. ఎన్డీయే కూటమి విజయం కోసం ప్రతి ఒక్క కార్యకర్త ఓ సైనికుడిలా పనిచేయాలని, కష్టపడే ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు ఇచ్చే బాధ్యత నేను, తెలుగుదేశం పార్టీ తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు. ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రాభివృద్ధికి టీడీపీ అధినేత చంద్రబాబు సేవలు అవసరం.. రానున్న ఎన్నికల్లో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమికి మద్దతివ్వాలని నియోజకవర్గంలోని ప్రజలకు పిలుపునిచ్చారు.

## మోడేకుర్రు గ్రామంలో ప్రజాగళం ఎన్నికల ప్రచారం



**- పాల్గొన్న బండారు తనయుడు సంజీవ్**

**కొత్తపేట (చైతన్యరథం) :** మండలం మోడేకుర్రు గోలకోటి వారిపాలెం గ్రామంలో ప్రజాగళం ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న బండారు సత్యానందరావు తనయుడు యువ నాయకులు, బండారు సంజీవ్ పాల్గొన్నారు. సూపర్ సిక్స్ పథకాలతో ప్రతి కుటుంబానికి భవిష్యత్ గ్యారంటీ వివరించారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో సంజీవ్ ఆధ్వర్యంలో ప్రతిపక్షాలు తెలుగుదేశం పార్టీ మీద సంక్షేమ పథకాల కార్యక్రమాలు పైన చేస్తున్న ఆరోపణలను తిప్పికొడుతూ బాబు సూపర్ సిక్స్ - పథకాల వివరాలను ప్రజలకు వివరించడం జరిగింది.ప్రజలందరికి బాబు సూపర్ సిక్స్ క్యాలెండర్ ఇచ్చి, అక్కడ ప్రజలకు, రైతులకు చంద్రన్న ప్రభుత్వం వస్తే మరింత సంక్షేమాన్ని అందుతాయని.అన్ని బడుగుబలహీన వర్గాల వారందరికీ మేలు జరుగుతుందని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సంజీవ్‌తో పాటు గ్రామ,మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



తెలుగుదేశపార్టీ సెంట్రల్ నియోజకవర్గ ప్రజాచైతన్య యాత్ర కార్యక్రమంలో భాగంగా శ్రీనగర్ కాలనీ 1వ లైన్ వంగవీటి రంగా విగ్రహం దగ్గర నుండి,ఫుడ్ జంక్షన్ పార్క్ వెనకాల వరకు కూటమి అభ్యర్థి బొండా ఉమామహేశ్వరరావు ,యువ నాయకులు బొండా సిద్ధార్థ, రవితేజ అధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్ర భారీగా నిర్వహించారు.

# ముంబయిపై చెన్నై ఘన విజయం!

## - రోహిత్ శతకం వృథా..



ఐపీఎల్ 2024 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ మరో విజయాన్ని నమోదు చేసింది. ముంబై ఇండియన్స్‌తో వాంఖడే మైదానం వేదికగా ఆదివారం జరిగిన మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన చెన్నై సూపర్ కింగ్స్ 20 పరుగుల తేడాతో గెలుపొందింది. మతీష పతీరణ(4/28) సంచలన బౌలింగ్‌తో చెన్నై విజయంలో కీలక పాత్ర పోషించాడు.

ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన చెన్నై సూపర్ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లకు 206 పరుగులు చేసింది. రుతురాజ్ గైక్వాడ్(40 బంతుల్లో 5 ఫోర్లు, 5 సిక్సులతో 69), శివమ్ దూబే(38 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్స్‌లతో 66 నాటౌట్) హాఫ్ సెంచరీలతో సత్తా చాటగా.. చివరి ఓవర్‌లో మహేంద్ర సింగ్ ధోనీ(4 బంతుల్లో 3 సిక్స్‌లతో 20 నాటౌట్) మెరుపులు మెరిపించాడు.

ముంబై ఇండియన్స్ బౌలర్లలో హార్దిక్ పాండ్యా రెండు వికెట్లు తీయగా.. గెరాల్డ్ కోయిట్జీ, శ్రేయస్ గోపాల్ తలో వికెట్ తీసారు. అనంతరం లక్ష్యఛేధనకు దిగిన ముంబై ఇండియన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 186 పరుగులే చేసి ఓటమిపాలైంది. రోహిత్ శర్మ(63 బంతుల్లో 11 ఫోర్లు, 5 సిక్స్‌లతో 105 నాటౌట్) శతక్కొట్టగా.. తిలక్ వర్మ(20 బంతుల్లో 5 ఫోర్లతో 31) పర్వాలేదనిపించాడు.

చెన్నై బౌలర్లలో మతీష పతీరణ(4/28) నాలుగు వికెట్లతో ముంబై పతనాన్ని శాసించాడు. తుషార్ దేశ్‌పాండే, ముస్తాఫిజుర్ రెహ్మాన్ తలో వికెట్ తీసారు.

***అదిరిపోయే ఆరంభం..***

207 పరుగుల భారీ లక్ష్యఛేధనకు దిగిన ముంబై ఇండియన్స్‌కు ఓపెనర్లు ఇషాన్ కిషన్, రోహిత్ శర్మ అదిరిపోయే ఆరంభాన్ని అందించారు. భారీ షాట్లతో విరుచుకుపడ్డారు. దాంతో ముంబై ఇండియన్స్ పవర్ ప్లేలోనే వికెట్ నష్టపోకుండా 63 పరుగులు చేసింది. ముఖ్యంగా రోహిత్ శర్మ ఆకాశమే హద్దుగా చెలరేగాడు.

***రోహిత్ విధ్వంసం..***

ఈ పరిస్థితుల్లో మతీష పతీరణ ఒకే ఓవర్‌లో ఇషాన్ కిషన్(23), సూర్యకుమార్ యాదవ్(0)లను పెవిలియన్ చేర్చాడు. బౌండరీ లైన్ వద్ద ముస్తాఫిజుర్ పట్టిన స్టన్నింగ్ క్యాచ్‌కు సూర్య ఔటయ్యాడు. క్రీజులోకి వచ్చిన తిలక్ వర్మతో కలిసి రోహిత్ చెలరేగాడు. ఈ క్రమంలో అతను 33 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. జడేజా బౌలింగ్‌లో రోహిత్ ఇచ్చిన క్యాచ్‌ను బౌండరీ లైన్‌పై తుషార్ దేశ్ పాండే నేలపాలు చేశాడు.

నిప్పులు చెరిగిన పతీరణ..

61 పరుగుల వద్ద లభించిన ఈ లైఫ్‌తో రోహిత్ చెలరేగాడు. మరోవైపు తిలక్ వర్మ సైతం మెరుపులు మెరిపించాడు. ప్రమాదకరంగా మారిన ఈ జోడీని పతీరణ విడదీసాడు. తిలక్ వర్మను క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. దాంతో 4వ వికెట్‌కు నమోదైన 60 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. క్రీజులోకి వచ్చిన టీమ్ డేవిడ్ భారీ సిక్సర్లతో దూకుడు కనబర్చాడు. కానీ అదే జోరులో క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. అ తర్వాత చెన్నై బౌలర్లు కట్టు దిట్టంగా బౌలింగ్ చేయడంతో ముంబయికు ఓటమి పాలైంది.

# లక్నోపై కోల్‌కతా భారీ విజయం



కోల్‌కతా నైట్ రైడర్స్ ఆల్‌రౌండ్ షోతో అదరగొట్టింది. ఈడెన్ గార్డెన్స్ వేదికగా లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కేకేఆర్ ఎనిమిది వికెట్ల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన లక్నో నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్లకు 161 పరుగులు చేసింది. నికోలస్ పూరన్ (45: 32 బంతుల్లో, 2x4, 4x6), కేఎల్ రాహుల్ (39: 27 బంతుల్లో, 3x4, 2x6) రాణించారు. మిచెల్ స్టార్క్ (3/28) మూడు వికెట్లతో మెరిశాడు.

అనంతరం ఛేదనలో కోల్‌కతా నైట్ రైడర్స్ 15.4 ఓవర్లలో రెండు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. ఓపెనర్ ఫిలిప్ సాల్ట్ (89: 47 బంతుల్లో, 14x4, 3x6) అర్ధశతకంతో సత్తాచాటాడు. శ్రేయస్ అయ్యర్ (38: 38 బంతుల్లో, 6x4) నిలకడగా ఆడాడు.
కాగా, ఐపీఎల్ చరిత్రలో లక్నోపై కేకేఆర్‌కు ఇదే తొలి విజయం. అంతకుముందు ఆడిన మూడు మ్యాచ్‌ల్లో లక్నో చేతిలో కేకేఆర్ ఓడింది.

అయితే ఛేదనలో కేకేఆర్‌కు శుభారంభం దక్కలేదు. 42పరుగులకే రెండు వికెట్లు కోల్పోయింది. సునీల్ నరైన్ (6: 6 బంతుల్లో)ను, రఘువంశీ (7:6 బంతుల్లో)ను మోహ్సిన్ ఖాన్ తన వరుస ఓవర్లలో ఔట్ చేశాడు. ఈ దశలో క్రీజులోకి వచ్చిన శ్రేయస్ అయ్యర్‌తో కలిసి ఫిలిప్ సాల్ట్ ఇన్నింగ్స్ చక్కదిద్దాడు. ఆదిలో శ్రేయస్ ఆచితూచి ఆడినా ఫిలిప్ దూకుడుగా పరుగులు సాధించాడు. దీంతో కోల్‌కతా పవర్‌ప్లేలో 58 పరుగులు చేసింది.

అరంగేట్ర బౌలర్ షామర్ జోసెఫ్ తొలి ఓవర్‌లో ఏకంగా 22 పరుగులు సమర్పించుకున్నాడు. కుదురుకున్న తర్వాత శ్రేయస్ కూడా గేర్ మార్చడంతో స్కోరుబోర్డు పరుగులు పెట్టింది. మరోవైపు సాల్ట్ కూడా బౌండరీలు, సిక్సర్లతో హోరెత్తించాడు. 26 బంతుల్లో అర్ధశతకం సాధించాడు. రవి బిష్ణోయ్ బౌలింగ్‌లో ఫిలిప్ సాల్ట్ బౌండరీ బాది జట్టును విజయతీరాలకు చేర్చాడు.

టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు దిగిన లక్నో సూపర్ జెయింట్స్‌కు శుభారంభం దక్కలేదు. ఇన్నింగ్స్‌ను రెండు వరుస బౌండరీలతో ఆరంభించిన డికాక్ (10: 8 బంతుల్లో, 2x4)ను రెండో ఓవర్‌లో ఔటయ్యాడు. వైభవ్ అరోరా బౌలింగ్‌లో నరైన్ చేతికి చిక్కాడు. విఫలమవుతున్న దేవదత్ పడిక్కల్ స్థానంలో జట్టులోకి వచ్చిన దీపక్ హుడా (8,10 బంతుల్లో, 1x4) కూడా ఎక్కువసేపు క్రీజులో నిలవలేకపోయాడు. స్టార్క్ బౌలింగ్‌లో రమణ్‌దీప్ స్టన్నింగ్ క్యాచ్ ఫలితంగా వెనుదిరిగాడు.

వికెట్లు పడుతున్నా మరో ఎండ్‌లో కెప్టెన్ కేఎల్ రాహుల్ (39: 27 బంతుల్లో, 3x4, 2x6) దూకుడుగా ఆడటంతో లక్నో పవర్‌ప్లేలో 49 పరుగులు చేసింది. ఆయుష్ బదోనితో కలిసి రాహుల్ ఇన్నింగ్స్ చక్కదిద్దడానికి ప్రయత్నించాడు. మూడో వికెట్‌కు 39 పరుగులు జోడించాడు. కానీ వీరిద్దరు నిలకడగా బ్యాటింగ్ చేయడంతో లక్నో రన్‌రేట్ క్రమంగా తగ్గింది. అయితే కుదురుకున్న రాహుల్‌ను రసెల్ బోల్తాకొట్టించాడు. అ తర్వాత వరుసగా లక్నో వికెట్లు కోల్పోయి తక్కువ స్కోరుకి పరిమితమైంది.

# 'లవ్ గురు' టీం ప్రేక్షకులకు ప్రత్యేక ఆఫర్!



విజయ్ ఆంటోనీ హీరోగా నటించిన లేటెస్ట్ మూవీ.. "లవ్ గురు". మంచి కలెక్షన్స్ అందుకుంటోంది ఈ మూవీ. ఈ సినిమాని మరింత విజయవంతం చేసేందుకు టీం ఒక కొత్త ఆఫర్‌ని ప్రకటించింది. "లవ్ గురు" సినిమా చూసే ప్రేక్షకుల్లో విజేతలను ఫ్యామిలీతో సమ్మర్ హాలీడే టూర్ తీసుకెళ్తామని ప్రకటించారు మేకర్స్. ఈ సినిమాలో హీరో మలేసియాలో పనిచేస్తాడు. అందుకే ఫస్ట్ ప్రైజ్ విన్నర్ కు మలేషియాని తీసుకెళ్తామంటున్నారు. ఇక సెకండ్ ప్రైజ్ విజేతకు కాశ్మీర్, థర్డ్ ప్రైజ్ విన్నర్‌కు ఊటీ హాలీడే ట్రిప్ ని ప్రకటించింది "లవ్ గురు" టీమ్.

ఇవాళ్టి నుంచి ఈ ఆఫర్ అందుబాటులోకి రానుంది. "లవ్ గురు" సినిమా చూసిన ప్రేక్షకులు పేరు, ఫోన్ నెంబర్, టికెట్ వివరాలు రాసి థియేటర్స్ దగ్గర ఏర్పాటు చేసిన బాక్సుల్లో వేయాలి. ఆన్ లైన్ టికెట్ కొన్న ప్రేక్షకులు 9963466334 నెంబర్ కు మీ టికెట్ ఫోటోను వాట్సాప్ చేయాలి. ఈ సమ్మర్ హాలీడేస్ వెకేషన్ ను పూర్తి ఉచితంగా ఎంజాయ్ చేసే అవకాశం "లవ్ గురు" సినిమా టీమ్ కల్పిస్తోంది. "లవ్ గురు"లో విజయ్ ఆంటోని, మృణాళిని రవి జంటగా నటించగా..విజయ్ ఆంటోనీ ఫిలిం కార్పొరేషన్ బ్యానర్ పై మీరా విజయ్ ఆంటోనీ సమర్పణలో విజయ్ ఆంటోనీ నిర్మించారు. వినాయక్ వైద్యనాథన్ దర్శకత్వం వహించారు.

# డిఫెరెంట్ గెటప్‌లతో సూర్య కంగువ పోస్టర్



కోలీవుడ్ స్టార్ హీరో సూర్య ప్రధాన పాత్రలో, డైరెక్టర్ సిరుత్తై శివ దర్శకత్వం లో తెరకెక్కుతున్న చిత్రం కంగువ. దిశా పటాని హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రం పై ప్రేక్షకుల్లో, అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రం నుండి రిలీజైన ప్రచార చిత్రాలకి ఇప్పటికే ప్రేక్షకుల నుండి, అభిమానుల నుండి మంచి రెస్పాన్స్ వచ్చింది. నేడు మరొక ఇంట్రెస్టింగ్ పోస్టర్ ను విడుదల చేసారు మేకర్స్.

సూర్య యోధుడుగా కనిపించిన పాత్రతో పాటుగా, స్టైలిష్‌గా చేతిలో గన్ పట్టుకొని ఉన్న మరో ఇంట్రెస్టింగ్ రోల్ గెటప్‌ను రివీల్ చేశారు. ఈ ఇంట్రెస్టింగ్ పోస్టర్ ఫ్యాన్స్‌ను విశేషం గా ఆకట్టుకుంటుంది. యూవీ క్రియేషన్స్ వంశీ, ప్రమోద్‌ల సహకారంతో స్టూడియో గ్రీన్ బ్యానర్ పై కేఈ జ్ఞానవేల్ రాజా భారీ ఎత్తున నిర్మిస్తున్న ఈ చిత్రానికి రాక్ స్టార్ దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం 2024 లోనే రిలీజ్ కానున్నట్లు తెలిపారు మేకర్స్.

# సల్మాన్ ఖాన్ ఇంటి వద్ద కాల్పులు..



బాలీవుడ్ సినిమా దగ్గర ఉన్నటువంటి స్టార్ హీరోస్ లో బాలీవుడ్ కండల వీరుడు సల్మాన్ ఖాన్ కూడా ఒకరు. మరి సల్మాన్ ఖాన్ ఇప్పుడు పలు భారీ చిత్రాలు చేస్తుండగా వీటిలో రీసెంట్ గానే దర్శకుడు మురుగదాస్‌తో "సికందర్" అనే సినిమాని తను అనౌన్స్ చేసాడు. అయితే ఈ ఈద్ ని కూడా సల్మాన్ ఖాన్ ఎంతో ఆనందంగా జరుపుకోగా ఓ షాకింగ్ ఇన్సిడెంట్ తన ఇంటి దగ్గర జరిగినట్టుగా బాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి.

ఈ ఉదయం 4 గంటల 55 నిమిషాల సమయంలో అలా సల్మాన్ ఖాన్ ఇంటి దగ్గర గన్ కాల్పులు జరిగినట్టుగా వార్తలు బయటకి వచ్చాయి. ఇది వరకే సల్మాన్ ఖాన్ పై అనేక మార్లు దాడికి యత్నించిన ప్రయత్నాలు జరిగినట్టుగా తెలిసిందే. మరి ఇది కూడా ఆ కోవకే చెందినదే కావచ్చు అని కొందరు అనుకుంటున్నారు. అయితే ప్రస్తుతం ఈ ఘటన విషయంలో ముంబై పోలీసులు ఇన్వెస్టిగేషన్ చేస్తున్నట్టుగా తెలుస్తుంది. ప్రస్తుతానికి సల్మాన్ అభిమానులు కాస్త ఖంగారులో ఉన్నారు.



# సెన్సార్ పూర్తి చేసుకున్న సత్యం రాజేష్ లేటెస్ట్ మూవీ!

సత్యం రాజేష్ కమెడియన్‌గా అందరికీ సుపరిచితమే అయినా మంచి నటుడు కూడా. క్షణం, శ్రీదేవి సోడా సెంటరా వంటి సినిమాలు అయన అద్భుతమైన నటుడని నిరూపించాయి. ఇప్పుడు, అతని చిత్రం, టెనెంట్, ప్రధాన కథానాయకుడిగా, ఏప్రిల్ 19, 2024న సినిమాల్లో విడుదల చేయడానికి సిద్ధంగా ఉంది. తాజా సమాచారం ఏమిటంటే, ఈ చిత్రం సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుంది.

సీబీఎఫ్‌సీ ఈ చిత్రానికి ఏ సర్టిఫికేట్‌ను అందించింది. ఇదే విషయాన్ని మేకర్స్ సోషల్ మీడియాలో సరికొత్త పోస్టర్ ద్వారా వెల్లడించారు. వై యుగంధర్ దర్శకత్వం వహించిన ఈ థ్రిల్లర్ డ్రామా ను మహాతేజ క్రియేషన్స్ పతాకంపై మొగుళ్ల చంద్రశేఖర్ రెడ్డి నిర్మించారు. ఈ సినిమాలో మేఘా చౌదరి కథానాయిక గా నటిస్తుంది. ఈ చిత్రానికి సాహిత్య సాగర్ సంగీత దర్శకుడు గా వ్యవహరిస్తున్నారు.

# పేదలకు మరో 3 కోట్ల ఇళ్ల నిర్మాణం

- ఇంటింటికీ పైప్‌లైన్ ద్వారా గ్యాస్ సరఫరా
- 70 ఏళ్లు దాటిన వారికి రూ.ఐదు లక్షల వరకు ఉచిత వైద్యం
- మూడు కోట్ల మంది మహిళలను లక్షాధికారులను చేయడం
- 14 అంశాలతో బీజేపీ మేనిఫెస్టో విడుదల

ఢిల్లీ: లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేసింది. 'సంకల్ప పత్ర' పేరుతో ఢిల్లీలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రధాని నరేంద్ర మోదీ, బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్ కలిసి ఆదివారం మేనిఫెస్టోను ప్రకటించారు. మోదీ గ్యారెంటీ, 2047 నాటికి వికసిత భారత్ థీమ్‌తో 14 అంశాలతో ఎన్నికల మేనిఫెస్టోను బీజేపీ రూపొందించింది. అభివృద్ధి, దేశ శ్రేయస్సు, యువత, మహిళలు, పేదలు, రైతులే ప్రధాన అజెండాగా సంకల్పపత్ర రూపకల్పన చేశారు. రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలోని 27 మంది సభ్యుల కమిటీ ఈ మేనిఫెస్టోను రూపొందించింది. ఇందుకోసం 4లక్షల మంది పంపిన 15 లక్షల సలహాలు, సూచనలను పరిశీలించి కీలకాంశాలను పొందుపరిచింది.

మేనిఫెస్టో విడుదల కార్యక్రమం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడారు. 'బంగాల్, అసోం, ఒడిశా, కేరళ, తమిళనాడులో ఈరోజు పండుగలు జరుపుకుంటున్నారు. నవరాత్రుల్లో భాగంగా ఇవాళ కాత్యాయనీ దేవి పూజ చేసుకుంటాం. ఇవాళ బాబాసాహెబ్ అంబేడ్కర్ జయంతి కూడా. సంకల్ప్ పత్ర తయారుచేసిన రాజ్‌నాథ్ బృందానికి అభినందనలు. సంకల్ప్ పత్ర తయారీకి సూచనలు ఇచ్చిన లక్షలమందికి అభినందనలు. నాలుగు స్తంభాలతో సంకల్ప్ పత్రకు పునాదులు వేశాం. యువశక్తి, నారీశక్తి, గరీబ్, కిసాన్‌ను దృష్టిలో ఉంచుకునే సంకల్ప్ పత్ర తయారీ చేశాం. దేశ యువత ఆకాంక్షలను మా సంకల్ప్ పత్ర ప్రతిబింబిస్తోంది. ఈ పదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తెచ్చాం. మోదీ పేదల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నాం' అని మోదీ చెప్పారు. అనంతరం, విశ్వబంధు, సురక్షిత భారత్, సమృద్ధ భారత్, ఈజ్ ఆఫ్ లివింగ్, గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్, ప్రపంచ స్థాయి మౌలిక వసతులు, సాంస్కృతిక వికాసం, సుపరిపాలన, స్వస్థ భారత్, అత్యుత్తమ శిక్షణ, క్రీడావికాసం, సంతులిత అభివృద్ధి, సాంకేతిక వికాసం, సుస్థిర భారత్ వంటి మేనిఫెస్టోలో పొందుపర్చిన 14 అంశాలను వివరించారు.




### మేనిఫెస్టోలోని కీలక హామీలు

- 70 ఏళ్లు పైబడిన వృద్ధులకు ఆయుష్మాన్ భారత్‌లో భాగంగా రూ.5 లక్షల వరకు ఉచిత వైద్యం
- పేదలకు మరో 3 కోట్ల ఇళ్లు కట్టించడం
- పైపు ద్వారా ఇంటింటికీ గ్యాస్ అందజేత
- వచ్చే ఐదేళ్లలో 3 కోట్ల మంది మహిళలను లక్షాధికారులు చేసే దిశగా కృషి
- దివ్యాంగుల ప్రత్యేక అవసరాలకు అనుగుణంగా ఇళ్ల నిర్మాణం
- ట్రాన్స్‌జెండర్లకు సైతం ఆయుష్మాన్ భారత్
- మూడు కోట్ల మంది మహిళలను లక్షాధికారులకు మార్చే ప్రణాళిక
- ముద్ర రుణాల పరిమితి పెంపు
- ముద్ర రుణాల పరిమితి రూ.20 లక్షలకు పెంపు
- డెయిరీ సహకార సంఘాల సంఖ్య పెద్ద సంఖ్యలో పెంపు
- కూరగాయల సాగు, వాటి నిల్వ కోసం కొత్త క్లస్టర్లు
- మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం
- మత్స్య ఉత్పత్తి, ప్రాసెసింగ్ కోసం ప్రత్యేక క్లస్టర్లు
- ప్రకృతి వ్యవసాయానికి ప్రాధాన్యం
- సముద్ర నాచు,ముత్యాల సాగు దిశగా మత్స్యకారులను ప్రోత్సహించడం
- నానో యూరియా వినియోగం మరింత పెంచడం
- జమిలి ఎన్నికలపై హామీ
- చిన్నరైతుల లబ్ధి కోసం శ్రీఅన్న సాగు ప్రోత్సాహం
- స్వయం సహాయక సంఘాలకు మరింత మద్దతు
- ప్రపంచవ్యాప్తంగా తిరువళ్లువర్ సాంస్కృతిక కేంద్రాల ఏర్పాటు
- తమిళ భాష ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేయడానికి కృషి
- యూనిఫాం సివిల్ కోడ్ అమలు చేయడం
- జమిలి ఎన్నికల నిర్వహణ
- అంతరిక్షంలో భారతీయ స్పేస్ స్టేషన్ నిర్మించడం
- ప్రపంచంలో మూడో ఆర్థిక వ్యవస్థగా భారత్?ను నిర్మించడం
- ఐరాస భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం దిశగా ప్రయత్నం
- ఉపాధి అవకాశాలను మెరుగుపర్చే కొత్త శాటిలైట్ పట్టణాల ఏర్పాటు
- విమానయాన రంగానికి ఊతం
- వందేభారత్ విస్తరణ
- దేశ ఉత్తర, దక్షిణ, తూర్పు ప్రాంతాల్లోనూ బుల్లెట్ రైలు
- రక్షణ, వంటనూనె, ఇంధన రంగాల్లో స్వయం సమృద్ధి
- గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి, వినియోగానికి ప్రోత్సాహం
- గ్రీన్ ఎనర్జీ, ఫార్మా, సెమీ కండక్టర్, ఎలక్ట్రానిక్స్, ఇన్నోవేషన్, లీగల్ ఇన్సూరెన్స్, వాహన రంగాల్లో ప్రపంచ స్థాయి హబ్‌ల ఏర్పాటు
- అంతరిక్ష రంగంలో భారత సామర్థ్యాన్ని పెంచేందుకు కచ్చితమైన ప్రణాళిక
- విదేశాల్లోని భారతీయుల భద్రతకు హామీ

### 140 కోట్ల ప్రజలకు లాభం

14 అంశాలతో మేనిఫెస్టోను తయారు చేశామని రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు. 'మోదీ సూచనల మేరకే వికసిత్ భారత్ కోసం సంకల్ప్ పత్ర రూపొందించాం. అన్ని వర్గాలకు లబ్ధి చేకూర్చే ఉద్దేశంతో సంకల్ప్ పత్ర తయారుచేశాం. బీజేపీ మాటలు, పనులు, ఆకాంక్షలన్నీ దేశహితం కోసమే. 140 కోట్ల ప్రజలకు లాభం చేకూర్తే సరికొత్త ప్రణాళిక తయారుచేశాం' అని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు.

### పేదల జీవితాల్లో మార్పు కోసమే

వచ్చే ఐదేళ్లు దేశానికి ఎలా సేవ చేస్తామో తమ మేనిఫెస్టో చెబుతుందని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా అన్నారు. 'ప్రధాని మోదీ నేతృత్వంలో పదేళ్లుగా దేశం అభివృద్ధిలో పరుగులు తీస్తోంది. అయోధ్యలో రామాలయ స్వప్నాన్ని సాకారం చేశాం. ట్రిపుల్ తలాక్, ఆర్టికల్ 370ని రద్దు చేశాం. 80 కోట్ల మందికి ఉచితంగా రేషన్ ఇస్తున్నాం. పేదల జీవితాల్లో మార్పు రావాలనేదే మా లక్ష్యం. దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలనేదే మా నినాదం' అని జేపీ నడ్డా అన్నారు.



## కెనడాలో భారత విద్యార్థిపై కాల్పులు.. కారులో మృతి

కెనడాలో చిరాగ్ అంటిల్ (24) అనే భారతీయ విద్యార్థి హత్యకు గురయ్యాడు. అతడు కారులో ఉండగా దుండగులు కాల్పులు జరిపినట్లు సమాచారం. విద్యార్థి మృతి విషయాన్ని సౌత్ వాంకోవర్ పోలీసులు వెల్లడించారు.

"కాల్పుల శబ్దం వినిపించినట్లు ఏప్రిల్ 12వ తేదీ రాత్రి 11గంటల సమయంలో ఈస్ట్ 55 అవెన్యూ నుంచి స్థానిక పోలీసులకు సమాచారం వచ్చింది. అక్కడికి వెళ్లి చూడగా.. కారులో చిరాగ్ విగత జీవిగా పడి ఉన్నాడు.. ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోంది. ఇప్పటివరకు ఎవర్నీ అరెస్టు చేయలేదు' అని వాంకోవర్ పోలీసులు ప్రకటించారు. ఈ ఘటనకు సంబంధించి ఏదైనా సమాచారం ఉంటే తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. చిరాగ్ హరియాణాకు చెందిన వ్యక్తి. మృతదేహాన్ని భారత్‌కు తీసుకువచ్చేందుకు క్రౌడ్‌ఫండింగ్ చేస్తున్నట్లు అతడి సోదరుడు రోహిత్ అంటిల్ స్థానిక మీడియాకు వెల్లడించారు. మరోవైపు ఈ ఘటనపై కాంగ్రెస్ యువజన విభాగం అధ్యక్షుడు వరుణ్ చౌదరీ ఆందోళన వ్యక్తం చేశారు. దర్యాప్తును క్షుణ్నంగా పర్యవేక్షించాలని విదేశీ వ్యవహారాల శాఖకు విజ్ఞప్తి చేశారు.

## ఇజ్రాయెల్‌పై ఇరాన్ భీకర దాడి..

**ఖండించిన ఐరాస సెక్రటరీ జనరల్ - ఇజ్రాయెల్‌కు అమెరికా మద్దతు**

సిరియాలో ఉన్న తమ కాన్సులేట్ భవనం ఘటన తర్వాత ప్రతీకారంతో రగిలిపోతున్న ఇరాన్ చెప్పినట్లే ఇజ్రాయెల్‌పై దాడి చేసింది. ఆపరేషన్ ట్రూ ప్రామిస్ పేరుతో వంద కన్నా ఎక్కువ డ్రోన్లు, మిస్సైళ్లను ఇజ్రాయెల్‌పై ప్రయోగించింది. ఆ క్షిపణులు, డ్రోన్లు ఇరాక్ గగనతలం మీద నుంచి ఇజ్రాయెల్‌వైపు దూసుకెళ్లాయి. వాటిని మధ్యప్రాచ్యంలోని అమెరికా సైనిక దళాలు మధ్యలోనే కూల్చివేయగా మరికొన్నింటిని సిరియా, జోర్డాన్ గగనతలం మీదుగా ఇజ్రాయెల్ నేలమట్టం చేసినట్లు సమాచారం. ఇక ఇజ్రాయెల్ ఎయిరోస్పేస్‌పై విరుచుకుపడ్డ కొన్నిటిని ఆ దేశ గగనతల రక్షణ వ్యవస్థ అడ్డుకుంది. ఆ క్రమంలో జెరూసలెం నగరంలోని అలారంలు మార్మోగాయి. కొన్నిలక్ష్యాల్ని ఇజ్రాయెల్ యాంటీ మిస్సైల్ వ్యవస్థ నిరోధించిన సమయంలో భారీ శబ్దాలు వినిపించాయి. ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో జోర్డాన్, లెబనాన్, ఇరాక్ గగనతలాలను మూసివేశాయి. పరిస్థితులపై అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ జాతీయ భద్రతా బృందంతో వైట్‌హౌజ్‌లో సమావేశమై సమీక్ష నిర్వహించారు.



### ఆర్టికల్ ప్రకారమే దాడి

ఇరాన్ దాడిని ఐరోపా సమాఖ్య, బ్రిటన్, ఫ్రాన్స్, మెక్సికో, చెకియా, డెన్మార్క్ నెదర్లాండ్స్ ఖండించాయి. ఇరాన్ దాడులు మరింత తీవ్రమయ్యే అవకాశాలు కనిపించడంలేదు. ఈ విషయం ఇప్పటితో ముగిసిపోయినట్లు భావిస్తున్నట్లు ఇరాన్ ప్రకటించింది. ఐరాస చార్టర్‌లోని ఆర్టికల్ 51 ప్రకారమే తాము దాడి చేసినట్లు తెలిపింది. మళ్లీ ఇజ్రాయెల్, అమెరికాలు తమపై దాడులు చేస్తే మాత్రం ఈసారి పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించింది. ఈ దాడుల నేపథ్యంలో ఇరాన్ ప్రజలు సంబరాలు చేసుకున్నారు. ఇరాన్ జాతీయ జెండాలు పట్టుకుని రహదారులపై ర్యాలీలు నిర్వహించారు.

### ఇజ్రాయెల్ భద్రతకు కట్టుబడి ఉన్నాం

ఇజ్రాయెల్‌కు తాము పూర్తిగా అండగా ఉంటామని అమెరికా శ్వేతసౌధం ప్రకటించింది. అన్నిరకాలుగా టెల్ అవీవ్‌కు సాయం చేస్తామని ఆ దేశ భద్రత కు తాము హామీ అని బైడెన్ తెలిపారు. 'ఇజ్రాయెల్‌పై ఇరాన్ దాడులకు సం బంధించిన అప్‌డేట్ కోసం ఇప్పుడే నేను నా జాతీయ భద్రతా బృందాన్ని కలి శాను. ఇరాన్, దాని మిత్రపక్షాల నుంచి బెదిరింపులకు వ్యతిరేకంగా ఇజ్రాయెల్ భద్రతకు మేముకట్టుబడి ఉన్నాం'అని తాజాగా బైడెన్ ఎక్స్‌లో పేర్కొన్నారు.

### ఐరాసకు ఇజ్రాయెల్

మరోవైపు ఇరాన్ డ్రోన్ల దాడి కారణంగా దేశం గగనతలాన్ని మూసివేసిన్నట్లు ఇజ్రాయెల్ ఏవియేషన్ అధికారులు తెలిపారు. ఇరాన్? దాడిపై చర్యలు తీసుకోవలంటూ ఇజ్రాయెల్ రాయబారి గిలాడ్ ఎర్డాన్ ఐక్యరాజ్యసమితికి అత్యవసర లేఖను పంపిన్నట్లు చెప్పారు. ఈ విషయాన్ని ట్వీట్ ద్వారా వెల్లడించారు. 'ఐరాస సెక్యూరిటీ కౌన్సిల్‌ను అత్యవసరంగా సమావేశపరచాలని నేను భద్రతా మండలి అధ్యక్షుడికి ఒక లేఖను పంపాను. ఇజ్రాయెల్‌పై ఇరాన్ చేస్తున్న దాడి ఖండించాలని డిమాండ్ చేశాను. శాంతి భద్రతలకు భంగం కలగకుండా ఇరాన్?కు వ్యతిరేకంగా అన్ని చర్యలు తీసుకోవాలని నేను ఆశిస్తున్నాను' అని లేఖలో పేర్కొన్నారు. ఇరాన్ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను అంటూ ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్ ట్వీట్ చేశారు. తక్షణమే ఈ దాడిని విరమించుకోవాలని పిలుపునిస్తున్నాని, ప్రపంచం మరొక యుద్ధాన్ని భరించలేదు అని పేర్కొన్నారు.

## హిందువుల మనోభావాలు దెబ్బతీస్తున్నారన్న అమిత్‌షా

- డీఎంకే నేతలపై కేంద్రమంత్రి ఆగ్రహం
- కన్నియాకుమారిలో అట్టహాసంగా రోడ్ షో



చెన్నై: డీఎంకే నేతలు సనాతన ధర్మాన్ని అవమానించి, హిందువుల మనోభావాలను దెబ్బతీస్తున్నారని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఆగ్రహం వ్యక్తం చేశారు. కన్నియాకుమారి, తక్కలైలో బీజేపీ అభ్యర్థి పొన్ రాధాకృష్ణన్‌కు మద్దతుగా శనివారం ఉదయం అమిత్‌షా రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా అమిత్‌షా మాటాడుతూ... తనకు కన్నియాకుమారి జిల్లాతో ఎనలేని ఆత్మీయానుబంధం ఉందన్నారు. ఈ లోక్‌సభ ఎన్నికల్లో పొన్ రాధాకృష్ణన్‌ను, ఉపఎన్నిక జరగనున్న విలవంగోడు అసెంబ్లీ నియోజకవర్గంలో నందినిని గెలిపించాలని పిలుపునిచ్చారు. వారిని గెలిపిస్తే మళ్లీ విజయోత్సవ సభలో కూడా తాను పాల్గొంటా నన్నారు. దేశవ్యాప్తంగా అన్ని పార్లమెంటు నియోజక వర్గాల్లో ఎన్‌డీఏ కూటమి గెలుపు కోసం పార్టీ నాయకులు, మిత్రపక్షాల నేతలు సైనికుల్లా రేయింబవళ్లు పని చేస్తున్నారని తెలిపారు. తమిళ భాష, సంస్కృతి, తమిళనాడుకు ఘనత చేకూర్చేలా ప్రధాని నరేంద్రమోదీ విదేశాల సభల్లోనూ ప్రస్తావిస్తుండడంతో పాటు సెంగోల్‌ను పార్లమెంటులో ప్రతిష్ఠించారని గుర్తు చేశారు. తాను తమిళ భాషను అమితంగా ప్రేమిస్తానని, అయితే మాట్లాడలేక పోవడం బాధగా ఉందన్నారు. అయితే మరో మూడునాలుగు నెలల్లో తమిళం నేర్చుకుని, ఇక్కడే ప్రజల మధ్య తమిళంలో మాట్లాడతానన్నారు. అన్నాడీఎంకే, డీఎంకేలు అధికారంలో ఉన్నప్పుడు విపరీతంగా దోచుకున్నాయని, ఈ దోపిడీని నిలదీసిన కారణంగానే ఆ రెండు పార్టీలు బీజేపీపై విమర్శలు కురిపిస్తున్నాయన్నారు. డీఎంకే నేతలు సనాతన ధర్మాన్ని, అయోధ్య రామమందిరం గురించి కించపరిచేలా మాట్లాడుతున్నారని, అందుకే ప్రజలు డీఎంకేకు గుణపాఠం చెబుతారని తాను విశ్వసిస్తున్నట్లు తెలిపారు.


నిజం గెలవాలి
నిజం గెలవాలి యాత్ర విశేషాలు
సమయం : 6 నెలలు
కలిసిన కుటుంబాలు : 203
పార్లమెంటు స్థానాలు : 25
నియోజకవర్గాలు : 95
ప్రయాణించిన దూరం : 9,079 కి.మీ